ప్రసవ నొప్పులు

 మనము తలలు వంచుకుందాము.

2 ప్రియమైన దేవా, మా మధ్య, ఇప్పటికే నీ సన్నిధి గొప్పగా కుమ్మరించబడినందుకు, ఈ దినమున మేమెంతో కృతజ్ఞులమైయున్నాము. మరియు ఈ మధ్యాహ్నము అది, అత్యధికముగా, సమృద్ధిగా కుమ్మరించబడుతుందని, మేము ఎదురుచూస్తున్నాము. ఈ చక్కని క్రైస్తవ స్త్రీ ఇప్పుడే పాడిన ఈ అద్భుతమైన పాట కొరకు మేము నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము; మరియు నీ ఆత్మ దిగివచ్చుటనుబట్టి, మరియు దాని అనువాదమునుబట్టి నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. ప్రభువా, అది అట్లే జరగాలని, మేము ప్రార్థిస్తున్నాము. మరియు, దేవా, మాలో ప్రతి ఒక్కరినీ, నీవు ఆశీర్వదిస్తావని నేను ప్రార్థిస్తున్నాను, మరియు ఇది జరగడాన్ని మేము చూసినప్పుడు మా హృదయములు సంతోషముతో నింపబడును గాక.

3 ప్రియమైన దేవా, ఈ మధ్యాహ్నము, నిన్ను కలుసుకోడానికి సిద్ధపడనివారు ఎవరైనా ఇక్కడ ఉంటే, వారు ఆ తుది నిర్ణయమును తీసుకొని మరియు, క్రొత్తజన్మ ద్వారా నీలోకి ప్రవేశించే ఘడియ ఇదే అవ్వాలని మేము ప్రార్థిస్తున్నాము. దానిని అనుగ్రహించుము.

4 ప్రభువా, చాలా కాలంగా ఈ మార్గంలో నడుస్తున్న, మా అందరినీ ఆశీర్వదించుము. నీ వాక్యము ద్వారా నీవు మాకు క్రొత్త సంగతులను బోధిస్తావని మేము ప్రార్థిస్తున్నాము. ప్రభువా, నీ ఆత్మద్వారా మాకు శ్రేష్ఠమైన అవగాహనను అనుగ్రహించుము. ఆయన వచ్చి మరియు వాక్యమును అనువదించును గాక. మాకున్న ఒకేఒక్క అనువాదకుడు ఆత్మయేయైయున్నాడు. ఈ రోజు, ఆయన దానిని మాకు అనుగ్రహిస్తాడని మేము ప్రార్థిస్తున్నాము. యేసు నామములో మేము దీనిని అడుగుచున్నాము. ఆమేన్.

5 [ఒక సహోదరి ప్రవచించడం మొదలుపెట్టింది. టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.] అది చాలును. ఎటువంటి ఒక సమయము! పరలోకము తప్ప ఉండటానికి మరొక శ్రేష్ఠమైన స్థలము నాకు తెలియదు, ఏలయనగా మనమిప్పుడే ఆ అభిషేకమును అనుభూతి చెందుతున్నాము, చూడండి, క్రీస్తుయేసులో పరలోకపు స్థలములలో కలిసి కూర్చొనియున్నాము, పరలోక స్థలములలో కూడుకొనియున్నాము.

6 సహోదరి ఫ్లారెన్స్ ను దేవుడు దీవించును గాక! మరి ఆమె శోకము, మరియు విషాద ఛాయలతో కూడిన సమయముగుండా వెళ్తున్నది; ఈమధ్యనే ఆమె తండ్రి మరణించాడు. మరియు "దేవుడు, ఆ బిడ్డను దీవించాలని," నేను—నేను ప్రార్థిస్తున్నాను.

7 మరియు సహోదరుడు డీమస్, రెండు భుజాలపై భారాన్ని మోస్తున్నాడు; ఈ సమావేశములు మరియు మొదలగువాటియొక్క బాధ్యతలన్నిటినీ అతడు

మోస్తున్నాడు. అతనికి కూడా, మన ప్రార్థనలు అవసరమైయున్నవి. దేవుడు సహోదరుడు షకారియన్ ను దీవించును గాక!

8 సహోదరుడా కార్ల్ విలియమ్స్, ఈ చక్కని సహోదరులందరి మధ్య, ఈ సమావేశములో నేను నీతోపాటు ఉన్నందుకు నిశ్చయంగా సంతోషిస్తున్నాను. మరియు కొందరిని కలిసే భాగ్యం నాకు దొరికినది. మరియు నాకు తెలిసినంతవరకు, కూటములో ఇది నా ముగింపు భాగమైయున్నది, కాబట్టి, ఇంకేంటి, ఈ చక్కని సహోదరులలో కొందరితో నేను కరచాలనము చేయగలుగుతానని, మరియు——మరియు వారిని కలవగలుగుతానని నేను ఆశిస్తున్నాను, ఏలయనగా నేను ఒక——ఒక శ్రేష్ఠమైన దేశములో, వారితో కలిసి నిత్యత్వాన్ని గడుపుతానని ఆశిస్తున్నాను.

9 కేవలం ఒక——ఒక చిన్న విషయము, నన్ను అపార్థం చేసుకోరని నేను ఆశిస్తున్నాను. మరియు ఇది యాదృచ్ఛికంగా జరిగిందని, నేను అనుకోవడం లేదు, ఎందుకంటే ఇది దైవసంకల్పమని నేను——నేను అనుకుంటున్నాను, అదేమిటంటే ఇక్కడ ఒక స్నేహితుని ద్వారా, డ్యానీ హెర్రీ, అనే నా స్నేహితుని ద్వారా, నాకు ఒక బహుమతి ఇవ్వబడినది. అతడే ఆ యువకుడు...ఒక దినమున, కాలిఫోర్నియాలోని క్రిస్టియన్ బిజినెస్ మెన్ సమావేశంలో, నేను ఒక——ఒక కూటమును కలిగియున్నాను. ఈ కాలముయొక్క పరిస్థితికి వ్యతిరేకంగా నేను చాలా కఠినముగా మాట్లాడుతున్నాను.

10 మరియు నా హృదయంలో ఎలాంటి చెడు ఉద్దేశ్యం లేదని, ప్రతియొక్కరు దానిని అర్థం చేసుకుంటారని నేను——నేను అనుకుంటున్నాను. అది అది కాదు. కాదు. నేను అలా ఉద్దేశించి మాట్లాడలేదని మీరు ఖచ్చితంగా అర్థం చేసుకుంటారు. అయితే ఏమి చెప్పాలని నాకు ప్రేరేపణ వస్తుందో దానిని నేను చెప్పాల్సిందే.

11 మరియు దాని తర్వాత, ఆ చిన్నవాడు, ఒక బ్యాప్టిస్టు సహోదరుడు...మరి అతడు ఒక సినీ నటుడికి బంధువు అని నేను అనుకుంటున్నాను. మరి అతడు నన్ను కౌగలించుకోడానికి ముందుకు వచ్చి, ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, ప్రభువు నిన్ను దీవించును గాక. నేను చిన్న ప్రార్థన చేయాలనుకుంటున్నాను." మరియు అతడు ఫ్రెంచ్ భాషలో మాట్లాడటం మొదలుపెట్టాడు. మరియు ఆ అబ్బాయికి ఫ్రెంచ్ భాషలో ఒక్క మాట కూడా తెలియదు.

12 మరియు ఒకరు నిలబడ్డారు, కొంచెము పెద్ద శరీర ఆకారముగల ఒక మహిళయైయున్నది. అది...ఆమె లూసియానా నుండి వచ్చిందని నేను నమ్ముతున్నాను. "అది ఫ్రెంచ్ భాష," అని ఆమె చెప్పినది.

పిదప అక్కడ ఒక వ్యక్తి ఉన్నాడు, "అది ఫ్రెంచ్ భాష," అని అతడన్నాడు.

13 మరియు అది ఏమిటన్నది వారు వ్రాశారు. ఇక్కడ నా దగ్గర అసలు కాపీ ఉన్నది. మరియు పిదప, జరిగినదేమిటంటే, ఒక యవ్వనస్తుడు వెనుక నుండి నడుచుకుంటూ, ముందుకు వచ్చి, వారు వ్రాసినదానిని చూడాలనుకున్నాడు. మరియు అతడు ఐక్యరాజ్యసమితిలో ఫ్రెంచ్ భాషకు అనువాదకుడైయున్నాడు. "అది ఖచ్చితంగా ఫ్రెంచ్ భాషయైయున్నది."

14 మరియు నేను ఈ వివరణను చదవాలనుకుంటున్నాను. ఇది వారిలో ఒకరిదైన అసలైన నోటు అయ్యున్నది, మరియు అది దీనిని అనువదించిన ఈ ఫ్రెంచ్ అనువాదకుడు ఇచ్చినదైయున్నది, ఇప్పటికిప్పుడు నేను అతని పేరు సరిగ్గా చెప్పలేకపోవచ్చును, లె డూ, విక్టర్, విక్టర్ లె డూ, అతడు ఒక స్వచ్ఛమైన ఫ్రెంచ్ జాతికి చెందినవాడు. ఇప్పుడు, ఆ వర్తమానము ఈ విధంగా ఉన్నది:

నీవు ఇరుకైన దారిని, కఠినమైన మార్గమును ఎన్నుకొని, నీ స్వంత నిర్ణయము ద్వారా నీవు నడిచావు గనుక, నీవు సరియైన ఖచ్చితమైన నిర్ణయమును తీసుకున్నావు, మరియు అది **నా మార్గమైయున్నది.**

ఈ ప్రాముఖ్యమైన తీర్మానం నీవు తీసుకున్నావు గనుక, పరలోకమందలి అధిక భాగము నీకై ఎదురుచూస్తున్నది. నీవు ఎటువంటి ఒక మహిమకరమైన నిర్ణయమును తీసుకున్నావో!

ఈ నిర్ణయము, దానికదే, దైవిక ప్రేమలో గొప్ప విజయాన్ని కలుగజేస్తుంది, మరియు అది నెరవేరుటకు కారణమవుతుంది."

15 నేను దానిని పొందినప్పుడు...మీకు తెలుసా, ప్రజలు భాషలు మాట్లాడటాన్ని నేను మొదటిసారి వినినప్పుడు, నేను——నేను దానిని విమర్శించలేదు. చూశారా, ఎందుకంటే నేను దానిలో నిజమైనదాన్ని కూడా చూశాను, కానీ, ఎప్పుడూ ఆశ్చర్యపోతూ ఉండేవాణ్ణి. అయితే అది జరిగినప్పుడు, మరి దాని వెనుకనున్న ఆజ్ఞ ఏమిటో, నాకు తెలిసినందున, అది దేవుని నుండే వచ్చిందని నేను——నేను గ్రహించాను.

16 పిదప, ఇక్కడ కూర్చున్న అతని సహోదరుడు, ఒక——ఒక నిజమైన పేరు-గాంచిన న్యాయవాదియైయున్నాడు, డ్యానీ వద్దనుండి నాకు ఒక బహుమతిని తీసుకొచ్చాడు. డ్యానీ ఈమధ్యే పరిశుద్ధ దేశము నుండి వచ్చాడు. మరియు యేసు మరణానంతరం ఆయనను ఎక్కడైతే పాతిపెట్టారో ఆ సమాధి మీద, లేదా, ఆ సమాధిలో అతడు పడుకొనియున్నాడు. మరియు అతడు అలా చేసినప్పుడు, అతడు నా గురించి ఆలోచించడం మొదలుపెట్టాడని అతడు చెప్పాడు. మరియు——మరియు ప్రభువుయొక్క ఆత్మ అతని మీదకు వచ్చినది, మరియు అతడు యేసు సిలువవేయబడిన స్థలమైనట్టి ఆ కల్వరి కొండ మీదికి వెళ్ళిపోయి, ఒక రాతి ముక్కను తీసుకున్నాడు. మరియు అతడు తిరిగి వచ్చి నా కొరకు చొక్కా చేతి గుండీలను తయారుచేశాడు. మరియు నేను నిజంగా వాటిని విలువైన జ్ఞాపకంగా భద్రపరచుకుంటాను.

17 మరియు ఇప్పుడు, ఇది, వాస్తవానికి, డ్యానీకి ఈ విషయం తెలియదు. అయితే, ఈ ఉదయం, నేను ప్రార్థనలో ఉన్నప్పుడు, నేను ఊరికే ఆ చొక్కా చేతి గుండీలవైపు చూశాను, మీరు గమనించినట్లైతే, ఆ రెండిటి మీద, రక్తపు మరకలు ఉన్నాయి, మరియు ఒక్కొక్క దాని గుండా తిన్నని గీత కూడా ఒకటి ఉన్నది. మరియు తిన్నని, ఇరుకైన దారి గురించి, దేవునియొద్ద నుండి అతడు ఇచ్చిన సందేశము ఇక్కడున్నది. అది ఎంత అచ్చుగుద్దినట్లు సరిపోయిందో, ఖచ్చితంగా సరిపోయినది! అది బహుశా దేవుని సంకల్పమైయుండవచ్చని నేను అనుకున్నాను లేదా...మరి నేను నిశ్చయంగా డ్యానీకి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. సహోదరుడా, నేను దానిని ఎంతగా అభినందిస్తున్నాను అనేది, నీవు అతనికి చెప్పు. మరియు-...

మరొక వింతైన విషయమేమిటంటే, ఆ ఉదయమున చొక్కా చేతి గుండీలు అవసరమున్న ఒక చొక్కాను నేను తొడుగుకున్నప్పుడు, నేను నా భార్యను అడిగాను, మరియు, "నీ చొక్కా చేతి గుండీలను తేవడం నేను మార్చిపోయాను," అని ఆమె చెప్పినది, కాబట్టి ప్రభువు నా కొరకు వాటిని ఏర్పాటుచేశాడు.

18 ఓ, ఇది ఒక మహిమకరమైన జీవితము! అవును కదా, సహోదరులారా? కేవలం సువార్తయొక్క సామాన్యతలో నడుచుట! మరి అయినప్పటికీ, దాని సామాన్యతలోనే, అది నేను ఎరిగియున్న అత్యంత ఘనమైన విషయమైయున్నది. దాని గురించి నాకు ఏమి తెలియదు. మరి అది సామాన్యంగా చేయబడటంవలన, నేను కూడా, చూడండి, దేవుని కృపవలన, దానిలోపలికి రావడానికి నాకు ఒక అవకాశం దొరికింది.

19 ఇప్పుడు, ఈ రాత్రికి మీరు సంఘాలకు వెళ్తారని నాకు తెలుసు గనుక, ఈ మధ్యాహ్నము, నేను ఎక్కువ సమయమును తీసుకొనగోరడంలేదు. ఇక్కడున్న సందర్శకులందరు వేదిక మీదకు చూడాలని, ఈ దైవ సేవకులను చూడాలని నేను అనుకుంటున్నాను, మరి వారు, ఓ, ఈ రాత్రి వారి కూడికలో మిమ్మల్ని కలిగియుండుటకు వారు సంతోషిస్తారు. వారు మీకు మేలు చేస్తారు. ఈ ఉదయం పట్టణములో మీరు ఏదో ఒక ఆదివారపు బడికి వెళ్ళారనుటలో ఎటువంటి సందేహము లేదు. మరియు మనము ఈ మహాసభలను కలిగియుంటుండగా, ఫుల్ గాస్పెల్ బిజినెస్ మెన్స్ అయ్యుండి, మనము మన సంఘాలకు మనం ఇవ్వగలిగే పూర్తి మద్దతును ఇవ్వాలని నేను భావిస్తున్నాను, ఎందుకంటే మన వ్యాపారవేత్తలు వెళ్తున్నది అక్కడికేయైయున్నది. మరియు, ఇప్పుడు, ఇది దేవుని ఇల్లుయైయున్నది, మరియు ఈ రాత్రి మీరు ఏదో ఒక సంఘమును దర్శించాలని నేను ఆశిస్తున్నాను.

20 రేపు రాత్రికి సభలు ముగించబడతాయని, నేను నమ్ముతున్నాను, మరియు ప్రసంగీకుడు ఎవరన్నది వారు ప్రకటించారని నేను అనుకుంటున్నాను. మరి, ప్రభువు చిత్తమైతే, అతని వర్తమానమును వినడానికి, నేను ఇక్కడ ఉండగోరుతున్నాను.

దేవుడు మీలో ప్రతి ఒక్కరినీ దీవించును గాక.

21 ఇప్పుడు, నేను, ఒక బోధకుడనని నేను చెప్పుకోను. నేను—నేను ఒక విధంగా...నన్ను నేను ఒక బోధకుణ్ణి అని చెప్పుకోడానికి చాలినంత విద్య నాకు లేదు. బోధకుడు, అని మీరు చెప్పినప్పుడు, కళాశాలనుండి కొన్ని డిగ్రీలను మీరు కలిగియుండాలని వారు ఆశపడతారు. మరియు—మరియు *ఈ* చిన్న వడిసెల తప్ప నా దగ్గర ఏమీ లేదు. చూశారా? నాకు సాధ్యమైతే, నేను వ్యాధితోనున్న గొర్రెల వెంటపడి, వాటిని తిరిగి తండ్రియొక్క పచ్చికలోనికి తీసుకురావడానికి ప్రయత్నిస్తాను.

22 నేను పొరపాట్లు చేస్తే, నన్ను క్షమించండి. నేను ఒక వేదపండితుడిని కాదు. నేను వేదపండితులను విమర్శించడంలేదు. వేద-...వేదపాండిత్యం మంచిదే. అది మనకు కావలసినదైయున్నది. అయితే కొన్నిసార్లు మనం ఎటువంటి స్థితికి చేరుకున్నామన్నదానిని నేను విమర్శిస్తాను. అది ఎవరో ఒక వ్యక్తికి వర్తించదు. అది కేవలం వర్తమానమైయున్నది. ఆ వర్తమానమును అందించాల్సింది నేను

కాకపోతే బాగుండునని నేను—నేను కోరుతున్నాను. అది నన్ను ముక్కలుగా చీల్చివేస్తుంది, ఎందుకంటే మీ స్వంత పిల్లల గురించి మీరు ఎలా భావిస్తారో మీకు తెలుసు కదా. చూశారా? ఒక పిల్లవాణ్ణి తిట్టడానికైనా, వాడిపై కేకలు వేయడానికైనా, లేదా, అటువంటిదేదైనా చేయడానికైనా మీరు అసహ్యించుకోరా? నేను కూడా ఒక తండ్రినే, మరియు అది ఎలాగుంటుందో నాకు తెలుసు. మరియు మీరు నన్ను క్షమిస్తారని నేను—నేను నమ్ముతున్నాను.

23 మరియు మీరు ఈ విధంగా చేయాలని నేను కోరుతున్నాను. ఈ మధ్యాహ్నం, మీరు కూర్చొనియుండగా, మిమ్మల్ని ఒక సహాయమును అడుగబోతున్నాను. ఇక్కడ కొంచెం, చిన్న వివరణ ఉన్నది. నేను మీకు చెప్పినట్లుగా, నేను దీనిని చేయవలసియున్నది, నా లేఖనాలను వ్రాసుకోవలసియున్నది. ఇదివరకు, నేను బైబిలును దాదాపు కంఠతగా చెప్పగలిగేవాణ్ణి, కానీ ఇప్పుడు కాదు. కఠినమైన అనేక పోరాటములగుండా వెళ్ళాను, దానిని చేయలేనంత వృద్ధుడనైపోయాను. అయితే ఈ మధ్యాహ్నం, మీరు కేవలం కొద్దిసేపు నా మాటలు వింటారని నేను నమ్ముతున్నాను, మరియు నిజంగా మీ హృదయమును తెరిచి మరియు నేను ఏమి చెప్పాలనుకుంటున్నానో అర్థం చేసుకోడానికి ప్రయత్నించండి. అప్పుడది, ప్రత్యేకించి ఈ నగరమునుండి మరియు ఆయా స్థలములనుండి వచ్చిన సంఘకాపరులు ఇక్కడ ఉండగా అలా చేస్తే మెరుగుగా ఉంటుందని నేను అనుకుంటున్నాను. మీరు చాలా జాగ్రత్తగా వింటారని నేను—నేను నమ్ముతున్నాను.

24 మరియు ఇప్పుడు మీరు దానిని చేయండి, నేను నాకు ఇష్టమైన చెర్రీ కేకును తింటున్నప్పుడు, నేను దానిపట్ల చేసే విధంగానే మీరు దీనిపట్ల వ్యవహరించండి. నాకిష్టమైన, కోడి మాంసమును తింటున్నప్పుడు నేను చేసే విధంగా వ్యవహరించండి. అయితే నేను ఒక మంచి చెర్రీ కేకును తింటున్నప్పుడు నాకు ఒక విత్తనం తగిలిందంటే, నేను కేకును తినడం ఆపివేయను. నేను కేవలం ఆ విత్తనాన్ని అవతల పారేసి, మరియు ఆ కేకును తింటూనే ఉంటాను. చూశారా? నాకు కోడి ఎముక తగిలినప్పుడు, నేను ఆ కోడి మాంసమును పారవేయను. నేను కేవలం ఆ ఎముకనే పారవేస్తాను.

25 కాబట్టి, ఎప్పుడైనా, మీరు అంగీకరించనిది ఏదైనా నేను చెప్తే ఏం చేస్తారు? కేవలం ఆ భాగాన్ని పారవేయండి. మరి, అయితే, దానిని బాగుగా పరిశీలించండి, ఇప్పుడు, అది నిజంగా ఎముకేనా అని సరిచూడండి. చూశారా? మరియు పిదప నేను దీనిని కూడా చెప్తున్నాను, అది గనుక ఒక విత్తనమైతే, గుర్తుంచుకోండి, అది నూతన జీవమును తీసుకువస్తుంది. కాబట్టి చాలా జాగ్రత్తగా గమనించండి, మరియు ప్రభువు మిమ్మల్ని దీవించును గాక.

26 ఈ మధ్యనే ఒక రాత్రి, రోగుల కొరకు ప్రార్థించడం ప్రారంభిస్తే బాగుంటుందని సహోదరుడు కార్ల్ విలియమ్స్ అన్నాడు, మరి అది చాలా బాగుంటుంది. అది బాగుంటుందని నాకు తెలుసు. అయితే మేము...దాని కొరకు, అనగా ప్రార్థన వరుస కొరకు మేము ఇక్కడ సిద్ధపరచుకోలేదు. మరియు సహోదరుడు ఓరల్ గానీ, లేదా ఇతర సహోదరులెవరైనా గానీ సమావేశములలో ఎప్పుడైనా ప్రార్థన వరుసలను కలిగియున్నారో లేదో నాకు తెలియదు. నాకు తెలియదు. రెండు లేదా మూడు సార్లు, నేను దానిని ప్రయత్నించాను. అయితే, సాధారణంగా,

ఇలాంటి ఒక గుంపు ఉన్నట్లైతే, దానిని చేయడానికి, మీరు ప్రార్థనా కార్డులను ఇవ్వాల్సియుంటుంది. ఎందుకంటే, వాటిని ఇవ్వకుండా మీరు దానిని చేయలేరు. ఇది ఒక బహిరంగ సభాప్రాంగణము కాదు. ఇది దేవుని ఇల్లైయున్నది. చూశారా? అది దాని కొరకు ప్రతిష్టించబడినది. మరియు మనము...వారు చొచ్చుకొని వస్తుంటారు మరియు నెట్టుకొని వస్తుంటారు. అదే మీరు కార్డులను కలిగియున్నట్లైతే, మీరు వారిని, క్రమంగా వరుసలో నిలబెడతారు.

27 కాబట్టి బిల్లీ నన్ను అడిగాడు, ఇట్లన్నాడు, "నేను అక్కడికి వెళ్ళి మరియు ప్రార్థనా కార్డులను ఇవ్వనా? ప్రజలు నన్ను ప్రార్థనా కార్డుల కోసం అడుగుతున్నారు."

28 నేను ఇట్లు చెప్పాను, "వద్దు, బిల్లీ. పరిశుద్ధాత్మ తాను కోరినదానిని చేయునట్లు ఆయనకే వదలిపెడదాము." చూశారా? అది, చూడండి, మరియు బహుశా ఆయన విశ్వాసమును బలపరిచి, మరియు సరిగ్గా వారున్న చోటే స్వస్థత పొందేలా చేయనిద్దాము. చూశారా? కానీ ఆ...చూశారా?

29 దైవిక స్వస్థత అనేది సువార్తలో ఒక అల్పమైన విషయమైయున్నది. మరియు మీరు ఎన్నడూ ఒక అల్పమైన విషయమును ప్రధానమైన విషయంగా చేయలేరు. అది ఎవరికైనా తెలుసు. కానీ...అది సహజాతీతమైన సన్నిధిని లేదా దేవుడు, ఆ అతీతమైనవాడు ఇక్కడ ఉన్నాడని, ప్రజలు నమ్మేటట్లు చేయడానికి ఉపయోగించే ఎర అయ్యున్నది. మరియు పిదప, దాని ద్వారా, వారు ఆయన సన్నిధిని గుర్తించగలిగితే, అప్పుడు వారు స్వస్థపరచబడ్డారు, చూడండి, విశ్వాసము ద్వారా, దానిని నమ్ముట ద్వారాయైయున్నది.

30 ఇప్పుడు నేను దేవునియొక్క వాక్యములోనుండి, క్రొత్త నిబంధన లోనుండి కొంచెము చదువగోరుతున్నాను. మరియు పిదప ఈ క్రొత్త నిబంధన నుండి, మరియు ఈ లేఖనము నుండి, నేను ఒక పాఠ్యభాగమును తీసుకొనగోరుతున్నాను, మరియు ఈ మధ్యాహ్నం కేవలం కొద్దిసేపు ఒక అంశముపై మాట్లాడగోరుతున్నాను. మరియు ఈ రాత్రి కూడికలు ఉన్నాయి గనుక నేను మిమ్మల్ని ఎక్కువసేపు ఉంచాలనుకోవడంలేదు. కానీ, గుర్తుంచుకోండి, నా ఉద్దేశ్యాన్ని నేను స్పష్టంగా చెప్పానని నేను అనుకుంటున్నాను. మీరు అంగీకరిస్తే, కొద్దిసేపు దీనిపై మీ శ్రద్ధ పెట్టండి.

ఇప్పుడు, మనము దీనిని చేయడానికిముందు, మనము మరలా మన తలలు వంచుకుందాము.

31 మీకు తెలుసా, మనం ఎంతో ఎక్కువగా పాడవచ్చు. మనం గొంతు బొంగురుపోయేంతగా, ఎంతగానో కేకలు వేయవచ్చు. మరియు మనము తప్పుడు సమయములో పాడవచ్చు, లేదా తప్పుడు సమయములో కేకలు వేయవచ్చును. అయితే ఒక్క విషయం ఏమిటంటే, మనం ప్రార్థిస్తున్నప్పుడు మాత్రము మనం ఎన్నడూ క్రమము తప్పము. "ప్రతిస్థలమందును పురుషులు సంశయము లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను." లేదా...

32 తండ్రీ, ఒక మర్త్యుడు కలిగియున్న అత్యంత గొప్ప భాగ్యము అదేయైయున్నది, అది తన కన్నులు మూసి మరియు తన హృదయము తెరచి, మరియు నీతో

మాట్లాడటమైయున్నది. మరియు మేము కేవలం నీవు వింటావని నమ్మగలిగితే, నీవు వింటావని మాకు తెలుసు. ఏలయనగా, "మీరు నా నామమున తండ్రిని ఏమి అడిగినను, అది అనుగ్రహించబడును" అని యేసు చెప్పాడు. అది మేము సందేహించకపోతే, అనే షరతులమీద ఆధారపడియున్నది. కాబట్టి, తండ్రి, ఈ మధ్యాహ్నవేళ, మా విన్నపాలు, అనుగ్రహించబడతాయని నమ్మడానికి, మాకు సహాయం చేయుము. మరియు ఎక్కడ కూడా, ఒక్క సందేహపు ఛాయయైనా ఉండకుండును గాక. అయితే మేము అడుగుతున్న సంగతులు సంభవించును గాక. మరియు అది, దేవా, మా స్వరముయొక్క శబ్దము క్రింద, లేదా ఈ టేపు ఎక్కడికి చేరుతుందో అక్కడంతా, బయట అన్యుల దేశములో, ప్రపంచమంతటా అది ఎక్కడికి వెళ్ళినా, తప్పిపోయి తిరుగులాడుతున్న ప్రతీ ఆత్మను నీ రాజ్యములోనికి తీసుకొనివచ్చుట ద్వారా, ఈ దినమున నీ గొప్ప నామము ఘనపరచబడుటకైయున్నది.

33 పరలోకపు తండ్రీ, ఈ రోజు మా మధ్య ఒక్క బలహీనుడు కూడా ఉండకూడదని, నేను ప్రార్థిస్తున్నాను. కూడిక ముగించబడినప్పుడు, ప్రభువైన దేవుడు తప్పిపోయిన ప్రతి ఆత్మను రక్షించును గాక, మరియు వ్యాధిగ్రస్థమైన ప్రతి శరీరమును స్వస్థపరచును గాక, మరియు ఆయన పిల్లల హృదయమును సంతోషముతో నింపును గాక. ప్రభువా, అందుచేతనే, యేసు నామములో, తండ్రియైన మా దేవుని అడగడానికి మేము విశ్వాసమును కలిగియున్నాము, ఎందుకనగా ఆయన వింటాడని ఆయన వాగ్దానం చేశాడు. మరియు ఇది ఆయన మహిమ కొరకైయున్నది. ఆమేన్.

34 పరిశుద్ధ యోహాను సువార్త, 17వ అధ్యాయములో, 20వ వచనము నుండి ప్రారంభించుదాము, ఒక—ఒక పాఠ్యభాగము కొరకు నేను చదువగోరుతున్నాను. అది సరియేనని నేను అనుకుంటున్నాను.

వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు గానీ; వారి వాక్యముల వలన నాయందు విశ్వాసముంచువారి కొరకును ప్రార్థించుచున్నాను.

అది...

35 నేను తప్పు స్థలమును తీశానని నేను అనుకుంటున్నాను. ఇప్పుడు, నాకు ఒక్క క్షణం ఇవ్వండి. నేను యేసుయొక్క ప్రార్థన కొరకు వెదకుతున్నాను... లేదా, యేసుయొక్క ప్రార్థన కాదు, కానీ, ఆయనయొక్క...నేను ఇక్కడ నా పాఠ్యాంశములో వేరే దానిని వ్రాసుకొనియుండవచ్చును. అది యేసు ప్రార్థించినదైయున్నది...లేదా ఒక స్త్రీ తన బిడ్డయొక్క జన్మ కొరకు, జన్మించడం కొరకు, బిడ్డ జన్మ కొరకు ప్రసవవేదన పొందుతున్నట్లుగా అని చెప్తున్న సందర్భమైయున్నది.

36 అది లూకాలోనా లేదా యోహానులోనా? జాక్, అది ఎందులో ఉన్నది? ["యోహాను 16," అని ఎవరో చెప్పారు.—సంపా.] యోహాను 16. అది సరియేనని నేను అనుకున్నాను, కానీ అది వింటున్నప్పుడు ఆ సందర్భములాగా అనిపించలేదు. యోహాను 16వ అధ్యాయము. ["21వ వచనము."] 21వ వచనము. నిశ్చయంగా, 21వ వచనము. నిశ్చయంగా. ఇదిగో మనకు దొరికింది. యోహాను, పరిశుద్ధ యోహాను 16:21.

తద్వారా వారు...ఉండునట్లు...

37 లేదు, సహోదరుడా జాక్, అది ఇంకనూ తప్పెయున్నది. [ఎవరో ఇట్లన్నారు, "యోహాను, 21వ వచనము చూడండి." మరొకరు ఇట్లు చెప్తున్నారు, "21." మరొకరు ఇట్లు చెప్తున్నారు, "16వ అధ్యాయములో 21వ వచనము." మరొకరు, "16" అని చెప్తున్నారు.—సంపా.] అది ఇరవై-...16:21. నేను పరిశుద్ధ యోహాను 16వ అధ్యాయము, 21వ వచనమును తీశాను. కానీ అది...నేను తప్పెయున్నానా? [ఒక సహోదరుడు ఇట్లు చెప్తున్నాడు, "ఒక స్త్రీ ప్రసవించునప్పుడు, అక్కడ ఉన్నది అదేయైయున్నది."]

[65-0219 *ఈ దినము ఈ లేఖనము నెరవేర్చబడినది,* అనే టేపులో సహోదరుడు బ్రెన్హామ్ గారు ఈ బైబిలులో జరిగిన గందరగోళం గురించి స్పష్టమైన వివరణ ఇస్తారు.—సంపా.]

38 సరే, దీనిలో ఒక గందరగోళము...ఈ బైబిలులో ఒక గందరగోళం ఉన్నది. అవును, అయ్యా. [ఒక సహోదరుడు ఇట్లంటున్నాడు, "వారు—వారు దానిని తప్పుగా ముద్రించారు."—సంపా.] వారు దానిని తప్పుగా ముద్రించారు. అవును, అయ్యా. ఏమిటో మీకు తెలుసా? అది ఖచ్చితంగా నిజం. ఇది ఒక సరి-క్రొత్త బైబిలు గ్రంథమైయున్నది. నేను ఇప్పుడే దానిని తీసుకున్నాను. మరియు అది—అది... అది తప్పుగా ముద్రించబడినది.

39 [క్యాథలిక్ ఆర్చ్ బిషప్పుయైన జాన్ S. స్టాన్లీ తన బైబిలును సహోదరుడు బ్రెన్హామ్ గారికి ఇచ్చి, తనతో ఇట్లంటున్నాడు, "కాస్త—కాస్త ఊపిరి పీల్చుకోండి. అది జరిగించబడటానికి ఒక కారణమున్నది, మరియు అది నీకు తెలుసు, మరియు దీనినుండి బయటకు తీసుకురావడానికి ఒక అద్భుతమైనదానిని, దేవుడు నీకు చూపిస్తాడు."—సంపా.]

మంచిది.

[ఇదిగో సహోదరుడా బ్రెన్హామ్, నాది ఉపయోగించుకోండి."]

కృతజ్ఞతలు. మీకు, చాలా ధన్యవాదములు. 16:21. మీకు, చాలా ధన్యవాదములు. అది నిజము.

ఒక స్త్రీ తాను...

నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను, మీరు నిర్బింతురు, ఏడ్చి ప్రలాపింతురు, కానీ లోకము సంతోషించును: మీరు దుఃఖింతురు,... మీ దుఃఖము సంతోషముగా మార్చబడును.

ఒక స్త్రీ ప్రసవించునప్పుడు, ఆమె ఘడియ వచ్చెను గనుక ఆమె వేదనపడును: అయితే శిశువు పుట్టగానే, లోకమందు నరుడొకడు పుట్టెనను సంతోషముచేత, ఆమె ఆ వేదన—వేదన మరి జ్ఞాపకము చేసుకొనదు.

40 నా సహోదరుడా, నీకు, చాలా ధన్యవాదములు. నేను నిశ్చయంగా దానిని అభినందిస్తున్నాను.

41 ఇప్పుడు, అది ఖచ్చితంగా బైబిల్ గ్రంథములో ముద్రణ పొరపాటైయున్నది; పేజీ తప్పుగా అమర్చబడినది. మరియు నేను ఇంతకుముందే నా పాత స్కోఫీల్డ్

బైబిలులో దానిని కనుగొన్నాను, మరియు దీనిని తీసుకొని కొద్ది క్షణాల క్రితమే, దీనితో ఇక్కడికి పరుగెత్తుకొని వచ్చాను, ఎందుకంటే నా భార్య నాకు దీనిని ఒక క్రిస్మస్ కానుకగా ఇచ్చినది.

42 ఇప్పుడు, ఈ మధ్యాహ్నము నేను ప్రకటించిన ఒక అంశము మీద మాట్లాడగోరుతున్నాను: ప్రసవ నొప్పులు. ఇప్పుడు, అది వినడానికి అంత బాగోదు, కానీ అది బైబిలు గ్రంథములో ఉన్నది.

43 యేసు "మీరు ప్రలాపిస్తారు, కానీ మీ దుఃఖము సంతోషముగా మారుతుంది," అని చెప్పినప్పుడు, ఆయన ఇక్కడ ఏమి మాట్లాడుతున్నాడని నేను నమ్ముతున్నానంటే, క్రైస్తవ్యముయొక్క జన్మ ఉనికిలోకి వస్తున్నదని ఎరిగియుండి, ఇక్కడ తన శిష్యులతో మాట్లాడుతున్నాడు. మరియు ఇప్పుడు క్రొత్తది జన్మించడానికి, పాతది మరణించవలసియున్నది. ఏదైనా గానీ జన్మనివ్వడానికి, తీవ్రమైన వేదనతో కూడిన నొప్పులను పొందుకోవలసియున్నది. మరియు ధర్మశాస్త్రము నుండి కృపవద్దకు రావడానికి, వారు నిశ్చయంగా తీవ్రమైన వేదనతో మరియు బాధతో కూడిన నొప్పిగుండా వెళ్ళనైయున్నారు.

44 సహజమైన, ప్రకృతి సంబంధమైన జన్మ ఆత్మసంబంధమైన జన్మకు సాదృశ్యంగా ఉన్నది. ప్రకృతిసంబంధమైనవన్నీ కూడా ఆత్మసంబంధమైనవాటికి సాదృశ్యములుగా ఉన్నాయి. మరియు మనము ఇట్లు కనుగొంటాము, మనం బయట ఇక్కడ భూమి మీద చూసి, మరియు భూమిలో ఒక చెట్టు, ఎదగడాన్ని, జీవము కొరకు పెనుగులాడటాన్ని చూస్తాము.' మరణించనటువంటి ఒక చెట్టు, ఎక్కడో ఒక దగ్గర ఉన్నదని అది చూపిస్తుంది, ఎందుకంటే అది——అది దేనికొరకో ఆర్తనాదం చేస్తున్నది.

45 ప్రజలు, వారెంత వృద్ధులైనా, ఎంత వ్యాధిగ్రస్తులైనా, ఎలాంటి స్థితిలో ఉన్నా, వారు బ్రతకడానికి, మొరపెట్టడాన్ని మనం కనుగొంటాము, ఎందుకంటే మనము జీవించునట్టిది, ఎప్పటికీ జీవించునట్టిదైన ఒక జీవము ఎక్కడో ఉన్నదని అది చూపిస్తున్నది. ఎంత పరిపూర్ణముగా ఉన్నదో గమనించండి.

46 ఇప్పుడు, నేను పొరపడనట్లైతే, అది మొదటి యోహాను 5:7, అని నేను నమ్ముతున్నాను, అది ఇట్లు చెప్పినది, "పరలోకమందు సాక్ష్యమిచ్చువారు ముగ్గురు కలరు: తండ్రి, వాక్యము, మరియు పరిశుద్ధాత్మ; ఈ ముగ్గురు ఒక్కటే. భూమి మీద సాక్ష్యమిచ్చునవి మూడు కలవు, అవి నీరు, రక్తము, మరియు ఆత్మయైయున్నవి, మరియు అవి ఒక్కదానియందు ఏకీభవించుచున్నవి." ఇప్పుడు గమనించండి. మొదటి ముగ్గురు ఒక్కటేయైయున్నారు. రెండవ మూడు భూసంబంధమైనవి, అవి ఒక్కదానియందు ఏకీభవించుచున్నవి. కుమారుడు లేకుండా తండ్రి ఉండజాలడు; పరిశుద్ధాత్మ లేకుండా కుమారుడు ఉండజాలడు. కానీ రక్తము లేకుండా నీరును, మరియు ఆత్మ లేకుండా రక్తమును మీరు కలిగియుండగలరు.

47 మన కాలముల ద్వారా, ఇది సత్యమని ఋజువుచేయబడినదని, నేను అనుకుంటున్నాను; నీరు, రక్తము, ఆత్మ; నీతికరణ, శుద్ధీకరణ, పరిశుద్ధాత్మ బాప్తిస్మము. అది పోలికగా ఉన్నది, లేదా ఆ---లేదా, ఒక నిజరూపమైయున్నది, అది సహజమైన జన్మయొక్క నమూనా నుండి తీసుకోబడినది.

48 ఒక స్త్రీయైనా లేదా ఇంకేదైనా గానీ జన్మ కొరకు, ప్రసవవేదన పొందుతున్నప్పుడు చూడండి. ఒక సహజమైన జన్మలో, మొట్టమొదట వచ్చేది, నీరుయైయున్నది; రెండవది రక్తమైయున్నది; మరియు తర్వాత జీవము వస్తుంది. నీరు, రక్తము, ఆత్మ; మరియు ఒక సహజమైన, ప్రకృతిసంబంధమైన జన్మలో అవి ఉంటాయి.

49 మరియు ఆత్మసంబంధమైన పరిధిలో కూడా అది ఆ విధంగానే ఉన్నది. అది నీరుయైయున్నది; విశ్వాసము ద్వారా నీతికరణ, దేవునియందు నమ్మికయుంచడం, ఆయనను మీ వ్యక్తిగత రక్షకునిగా స్వీకరించడం, మరియు బాప్తిస్మము పొందడం. రెండవది, ఆత్మయొక్క శుద్ధీకరణ, అదేమిటంటే దేవుడు ఈ లోకపు విషయాలన్నిటి నుండి, మరియు లోకపు ఆశ నుండి ఆత్మను శుభ్రము చేస్తాడు. మరియు పిదప పరిశుద్ధాత్మ వచ్చి క్రొత్త జన్మను ఇచ్చి మరియు ఆ శుద్ధీకరించబడిన పాత్రను నింపుతాడు.

50 ఉదాహరణకు, ఈ విధంగా. ఇప్పుడు, మరది, నేను మీతో చెప్పాను. మీరు నమ్మినిదానిని, ప్రక్కన పెట్టి, పిదప ఆ కేకును తీసుకోండి. గమనించండి. ఇప్పుడు, బయట కోళ్ళదొడ్డిలో ఒక—ఒక గ్లాసు పడియుందనుకోండి. మీరు దానిని అలాగే తీసి మీ బల్ల మీద పెట్టి మరియు దానిలో నీళ్ళను గాని పాలను గాని నింపరు. లేదు. దానిని పైకి తీయడం, నీతికరణయైయున్నది. దానిని శుభ్రము చేయడం, శుద్ధీకరణయైయున్నది, ఎందుకంటే శుద్ధీకరణ అనే గ్రీకు పదము సంయుక్త పదమైయున్నది, దానికి "శుభ్రము చేయబడి, మరియు సేవ కోసం ప్రక్కకు పెట్టబడుట" అని అర్థము. సేవ లో కాదు; సేవ కొరకు. పిదప మీరు దానిని నింపినప్పుడు, అది సేవలో పెట్టబడినది.

51 ఇప్పుడు, దీనిని మన్నించండి, బాధపెట్టడం కోసం చెప్పడంలేదు. పిలిగ్రిమ్ హోలీనెస్ వారైన మీరు, నాజరీనులైన మీరు పెంతెకొస్తులోనికి నడవడంలో విఫలమయ్యేది అక్కడేయైయున్నది. శుద్ధీకరణ ద్వారా మీరు కడుగబడ్డారు; కానీ భాషలలో మాట్లాడటంవంటి వరములు మరియు మొదలైన కార్యముల ద్వారా, మీరు సేవలో పెట్టబడనైయున్నప్పుడు, మీరు దానిని తిరస్కరించారు, తిరిగి మరలా కోళ్ళదొడ్డిలోనే పడిపోయారు. చూశారా? ఇప్పుడు, జరిగేది అదే—అదేయైయున్నది. అది ఎల్లప్పుడూ అట్లే జరుగుతుంది.

52 ఇప్పుడు, ఇప్పుడు మిమ్మల్ని విమర్శించాలని కాదు, కానీ నేను నా—నా హృదయములోనుండి దీనిని తీసివేయగోరుతున్నాను. మరి నేను ఇక్కడికి వచ్చినప్పటినుండి అది నన్ను మండిస్తూనే ఉన్నది, కాబట్టి నేను దానిని చెప్పేయడం మంచిది. అసలు, ఒకవేళ కార్ల్, మరియు డీమస్ మరియు వారు, మరియు మీ వారందరూ దయకలిగియుంటే, నేను—నేను దానినుండి నా ప్రాణమును విడిపించుకోడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను, చూడండి, పిదప మీరేం చేస్తారో అది మీ ఇష్టం.

సహజమైనది, ఆత్మసంబంధమైనదానికి పోలికగా ఉన్నది.

53 ఇప్పుడు, మనము ఇట్లు కనుగొంటాము, మరియు అది పూర్తిగా జన్మించినది. ఆ బిడ్డ, సాధారణంగా...ఇప్పుడు నీరు వచ్చినప్పుడు, దాని విషయమై మీరు పెద్దగా చేయవలసినది ఏమీ ఉండదు. మరియు రక్తము వచ్చినప్పుడు, దాని

విషయమై మీరు పెద్దగా చేయవలసినది ఏమీ ఉండదు. కానీ, బిడ్డలోకి జీవము రావాలంటే, మీరు అతణ్ణి దెబ్బవేసి, మరియు అతడు కేకవేసేలా చేయవలసియున్నది. మరియు అది ఒక---ఇప్పుడు, విద్య లేనివాడనైయుండగా, మరి ఇక్కడున్న నా సహోదరులు దానిలో బాగా-శిక్షణ పొందియున్నారు, కానీ నేను దానికి పోలికగా చూపించడానికి ప్రకృతిని తీసుకోవలసియున్నది. మరియు విషయం అదేయైయున్నది. జరిగినది అదేయైయున్నది. దీనిని వారికి అందించడానికి, ఒక మంచి దెబ్బ వేయడం అవసరమైనది.

54 ఇప్పుడు, మీరు ఒక చిన్న, ఒక విధమైన కుదుపును తీసుకోండి. బహుశా, అతణ్ణి దెబ్బ కొట్టాల్సిన అవసరం ఉండదు, అయితే అతణ్ణి కొద్దిగా కుదిపితే చాలు. కొన్నిసార్లు, అతడు పుట్టడంతో వచ్చే ఆ సహజమైన ప్రభావమే, దానిని జరిగిస్తుంది. అతణ్ణి పట్టుకుని, అతణ్ణి కుదపండి. అతడు ఊపిరి తీసుకోవడం మొదలుపెట్టకపోతే, అతణ్ణి చిన్నగా దెబ్బ వేయండి, మరి అప్పుడతడు, బహుశా అతనికే తెలియని భాషలలో, కేకలు వేస్తాడని, నేను అనుకుంటున్నాను. కానీ, అతడు——అతడు, ఎలాగైనా, మరి అతడు ఒక శబ్దమును చేస్తున్నాడు.

55 మరియు ఒక బిడ్డ గనుక చలనము లేకుండా జన్మించినట్లైతే, ఏ శబ్దము, ఏ స్పర్శ లేకుండా పుట్టినట్లైతే, ఆ బిడ్డ ఒక చచ్చిన బిడ్డయైయున్నది.

56 ఈనాడు సంఘముతో, ఆ వ్యవస్థతో విషయము అదేయైయున్నది; మనము అనేకమంది చలనము లేకుండా పుట్టిన పిల్లలను కలిగియున్నాము. అది నిజము. వారికి ఒక సువార్త దెబ్బ అవసరమైయున్నది, మీరు చూడండి, మరియు అది వారిని మేల్కొల్పుటకు, వారిని స్పృహలోనికి తీసుకువచ్చుటకు, తద్వారా దేవుడు వారిలో జీవవాయువును ఊదగలుగుటకైయున్నది. మరియు ఇప్పుడు అది ఎంతో సత్యమని మనము కనుగొంటాము. అది మొరటైన దైవబోధన కావచ్చును, కానీ, ఎలాగైనా, అది సత్యమైయున్నది.

57 కాబట్టి, గమనించండి, ఒక విత్తనముయొక్క జన్మలో, క్రొత్తది జన్మించగలుగుటకుముందు పాత విత్తనము చనిపోవలసియున్నది. కాబట్టి, తద్వారా, ఏ సమయములోనైనా, మరణమనేది కఠినమైనది. కాబట్టి, అది నొప్పితో కూడినదైయున్నది. అది వేదనకరమైనది. జన్మ కూడా అటువంటిదే, ఎందుకంటే మీరు లోకములోనికి జీవమును తీసుకువస్తున్నారు, మరియు అది——అది నొప్పితో కూడియుంటుంది.

58 ఆయనయొక్క వాక్యమనేది విత్తువాడు విత్తడానికి వెళ్ళినట్టి ఆ విత్తనం అని యేసు చెప్పాడు. ఇప్పుడు, అది మనందరికీ తెలుసు. మరియు నేను దీనిని ఒక ఆదివారపు బడిపాఠములాగా బోధించగోరుతున్నాను, ఎందుకంటే ఇది ఆదివారమైయున్నది. గమనించండి, పిదప, ఈ వాక్యము, ఒక విత్తనమైయున్నది. కానీ, గుర్తుంచుకోండి, ఒక విత్తనము అది చచ్చిపోయినప్పుడు మాత్రమే క్రొత్త జీవమును తీసుకువస్తున్నది.

59 మరియు ఆ కారణముచేతనే మన ప్రభువైన యేసుక్రీస్తును అర్థము చేసుకోడానికి ఆ పరిసయ్యులకు చాలా కష్టమైనది, ఎందుకంటే వారు ధర్మశాస్త్రము క్రింద ఉన్నారు. మరియు ధర్మశాస్త్రము విత్తన రూపములో ఉన్న దేవుని వాక్యమైయున్నది. కానీ ఆ వాక్యము శరీరధారియైనప్పుడు,

మరది ధర్మశాస్త్రముగా కాదు గాని, కృపగా మారినది. ఇప్పుడు, కృప మరియు ధర్మశాస్త్రము ఒకే సమయములో ఉండలేవు. ఎందుకంటే, కృప ధర్మశాస్త్రము కంటే ఎంతో ఉన్నతమైనది, ధర్మశాస్త్రము అసలు దృశ్యములోనే లేదు. మరియు కావున కృప జన్మించునట్లు, ఆ పరిసయ్యులు తమ ధర్మశాస్త్రమునకు మరణించడానికి చాలా కష్టమైనది. కానీ అది తప్పక వెళ్ళవలసియున్నది. రెండు చట్టములు ఒకే సమయములో ఉనికిలో ఉండలేవు.

60 మీరు ఈ ట్రాఫిక్ సిగ్నల్ ను దాటి వెళ్ళొచ్చు అని ఒక చట్టము చెప్తుండగా, మీరు దానిని దాటి వెళ్ళకూడదు అని చెప్పే మరొక చట్టము ఉండజాలదు; ఒకటి మీరు వెళ్ళవచ్చని, ఒకటి మీరు వెళ్ళకూడదని చెప్పలేవు. అవి, ఒక్క సమయములో ఒక్క చట్టము మాత్రమే అమలులో ఉండవలసియున్నది. బహుశా ఒక సమయములో మీరు దానిని దాటియుండవచ్చును; హెచ్చరిక, దానిగుండా వెళ్ళుము అని ఉండవచ్చును. కానీ ఈసారి మాత్రం అది ఎరుపు రంగులో ఉన్నది. ఆగుము! చూశారా? మరియు కాబట్టి ఒకే సమయములో రెండు చట్టములు అమలులో ఉండజాలవు.

61 ఇప్పుడు మనము ఇట్లు గమనిస్తాము, అదేమిటంటే ఎల్లప్పుడూ... ఇప్పుడు నేను మీకు చెప్తున్న నా ఆలోచన ఏమిటంటే, దానికి నొప్పి, వేదన, మరియు అసౌకర్యము అవసరమౌతుంది. నొప్పి, వేదన, అసౌకర్యము ద్వారా, ఆ పరిసయ్యులు ధర్మశాస్త్రమునకు ఏ విధంగా చనిపోయారో చూడండి. అయితే అది తప్పక ఆ విధంగా ఉండవలసియున్నది.

62 ఇప్పుడు, భూమి మీద ఫలములను ఫలింపజేసే వర్షము, "అది జన్మిస్తుంది," ఆ కవి చెప్పినట్లుగా, "ఉరుముల క్షేత్రములో, మెరుపులతో నిండిన, ఆ కరుకైన ఆకాశములో అది జన్మిస్తుంది." కానీ మనము గనుక ఉరుములతో మరియు మెరుపులతో నిండిన, ఆ కరుకైన ఆకాశములను కలిగియుండకపోతే, సముద్రములలో నుండి పైకి తీసుకోబడి, ఉప్పు నుండి వేరుచేయబడిన ఆ చిన్న స్వచ్ఛమైన వర్షపు బిందువు జన్మించియుండేది కాదు. ఆ మృదువైన పువ్వు రేకులవంటి నీటి బిందువులను తీసుకురావడానికి; ఆ మెరుపులు, ఉరుముల ఢమడమలు, ఆ వంకరటింకర మెరుపులు, ఆ కరుకైన ఆకాశము, ఆ భయంకరమైన సన్నివేశము అవసరమైయున్నది. జన్మను తీసుకురావడానికి నొప్పి అవసరమవుతుంది. దానికి చనిపోవడం అవసరమవుతుంది. మరియు ఆ మేఘాలు చనిపోతుండగా, వర్షం జన్మిస్తుంది, ఎందుకనగా వర్షము ఆ మేఘములో భాగమైయున్నది. ఒకటి ఉనికిలో ఉండటానికి ఒకటి ఆగిపోవలసియున్నది.

63 ఇప్పుడు, మరియు ఇక్కడున్న నా సహోదరులు, వారు కొందరు, ఆ విషయాలకు సంబంధించిన నియమములన్నిటినీ చెప్పగలరు. నేను చెప్పలేను.

64 ఇప్పుడు కేవలం ఒక చిన్న ఋజువు కొరకు, మనం మరొక విషయమును చూద్దాము. అత్యంత అందమైన పువ్వు ఏదని నేను అనుకుంటున్నానంటే...మరి ప్రతియొక్కరికి తమ స్వంత అభిప్రాయములు ఉంటాయి. కానీ నేను ఎన్నడైనా చూసినట్టి అత్యంత అందమైన పువ్వు ఏదని నేను అనుకుంటున్నానంటే, వెనుక తూర్పు ప్రాంతములో ఉన్న, మా కొలను లిల్లీయైయున్నది. ఒక కొలను లిల్లీని ఎంతమంది చూశారు? ఓ, నాకైతే, దానివంటిది మరేదియు లేదు. అయితే ఆ

కొలను లిల్లీ దేనిగుండా వెళ్ళవలసియున్నదో మీరెప్పుడైనా గమనించారా? యేసు చెప్పినదాని గురించి నేను ఆలోచిస్తుంటాను, "ఒక లిల్లీ పువ్వును చూడండి, అది ఎలా కష్టపడుతుందో మరియు ఎలా ఒడుకుతుందో చూడండి, అయినను నేను మీతో చెప్పునదేమనగా, తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో ఒకదానివలె అలంకరింపబడలేదు." ఏలయనగా, సొలొమోను వైభవము మరియు అతని అలంకరణ అంతయు కృత్రిమమైనది. కానీ ఆ లిల్లీ పువ్వు, దాని సౌందర్యములో, దానిని అందముగా చేసేది జీవమేయైయున్నది, దాని మీద వేయబడిన ఏదో కృత్రిమమైన పూతనో, పెయింటో కాదు.

65 సరిగ్గా మన స్త్రీల వలెనే ఉన్నది, మీరు ఈ ఆకుపచ్చని రంగులను, మీకు తెలుసు కదా, కళ్ళకు వేసుకునే రంగులను, మీకు తెలుసు కదా, అటువంటివాటిని కలిగియుండనవసరం లేదు, మరియు ఆ మానిక్యూర్ ను లేదా——లేదా కాదు, నేను వాటిలో ఎప్పుడు గందరగోళం అవుతుంటాను, మిమ్మల్ని అందంగా చేయడానికి, మీ ముఖం మీదంతా పూసుకునేది అవసరంలేదు. అందమైన నడవడిలోనే అసలైన అందము ఉన్నది. మీరు గనుక కొద్దిగా అపొస్తలుల కార్యములు 2:4 ను, కొద్దిగా యోహాను 3:16 ను, కలిపారంటే, మ్యాక్స్ ఫ్యాక్టర్ కంపెనీవారు పరిష్కరించడానికి ప్రయత్నించిన దేనినైనా అది అధిగమిస్తుంది. చూశారా? మీ భర్త మిమ్మల్ని ఎక్కువగా ప్రేమిస్తాడు, మిగతావారందరూ ప్రేమిస్తారు; మరియు దేవుడు మిమ్మల్ని ప్రేమిస్తాడని నేను నిశ్చయంగా చెప్పగలను.

66 "లిల్లీ," ఆయన ఇట్లన్నాడు, "దానిని చూడండి, దానినది పైకి తెచ్చుకోడానికి అది ఎలా కష్టపడుతుందో అది ఎలా ఎదుగుతుందో చూడండి." ఈ చిన్న కొలను లిల్లీ, అది ఎక్కడనుండి వచ్చిందో చూడండి; మురికి, పెంటకుప్ప, బురద, బురద నీరు, మురికి నీటిగుండా వచ్చింది. అది, ఈ చిన్న జీవపు కణము దానంతటిగుండా చొచ్చుకొని వచ్చింది, ఆ కప్పలు మరియు——మరియు అటువంటివన్నీ ఉండే చోట ఆ కొలను అడుగుభాగము నుండి దానంతటది పనిచేస్తూ, మరియు పిదప దానంతటిగుండా దానినది పైకి తెచ్చుకుంటుంది. అయితే అది సూర్యునియొక్క సన్నిధిలోకి వచ్చినప్పుడు, అది జన్మించినది. ఆ చిన్న విత్తనము జీవములోనికి చొచ్చుకొని వస్తుంది. అది ఆ ప్రక్రియంతటిగుండా వెళ్ళేంతవరకు అది దానిని చేయలేదు. అది దానిగుండా రావలసియున్నది. అదే దానిని అదేమైయున్నదో అట్లు చేస్తుంది, ఎందుకంటే దానిని లాగుచున్నది సూర్యుడేయైయున్నాడు. మరియు అది ఆ మురికి నీళ్ళు, మరియు బురద, మరియు మొదలగువాటన్నిటికి పూర్తిగా పైకి వచ్చినప్పుడు, అప్పుడది ఎంతో సంతోషంగా ఉంటుంది, అది ఉచితంగా దాని జీవమును ఇస్తుంది. మరియు ఏదైతే దానిని పైకి లాగుతున్నదో దాని సన్నిధిలోకి అది వచ్చినప్పుడు అప్పుడు దానిది ఒక అందమైన జీవితముగా ఉంటుంది.

67 అది ఒక క్రైస్తవుని జీవితమునకు ఒక చక్కని సాదృశ్యమని నేను అనుకుంటున్నాను. అదెప్పుడంటే, ఏదో నిన్ను లోకమునుండి బయటకు లాగుతుండగా, చివరికి ఒక రోజు పరిశుద్ధాత్మ ద్వారా, నీవు నేరుగా దాని సన్నిధిలోనికి జన్మించినప్పుడైయున్నది. ఎంత అద్భుతము! మీరు దానికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తే, మీరు దానిని చంపేస్తారు.

68 ఒక చిన్న కోడిపిల్ల అది జన్మిస్తున్న సమయమప్పటివలె ఉన్నది, మీకు తెలుసా, ఆ చిన్నవాటిలో ఒకదానిని మీరెప్పుడైనా గమనించినట్లైతే, దాని చిన్న ముక్కు పైన, లేదా ఒక గుడ్డు నుండి పుట్టే ఏ పక్షికైనా అంతే. అది——అది ఒక...ఈ పెద్ద గుడ్డు పెంకులో, అది పరిపక్వమవుతూ పెద్దగవుతూ ఉంటుంది. ఆ గుడ్లలోని పాత భాగములు కుళ్ళిపోవలసియున్నవి. మరియు అది ఈ చిన్న ముక్కుతో, అది ఆ పెంకును పగులగొట్టేంతవరకు అటు ఇటు రాకవలసియున్నది. నేను ఎక్కడ నుండైతే వచ్చానో, ఆ కెంటకీలో మేము దానిని, దాని దారిని పాడుచుకుని రావడం అని అంటాము. దాని దారిని పాడుచుకుని రావడం. వారు ఒక మెరుగైన విధానమును ఎన్నడూ కనుగొనలేదు. చూశారా? చూశారా? ఎందుకు? అది దేవుడు ఏర్పాటుచేసిన మార్గమైయున్నది. మీరు దానికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తే, మీరు దానిని చంపేస్తారు. దాని మీదనుండి పెంకును తీసివేయండి, అది చచ్చిపోతుంది. చూశారా? అది కష్టపడి, శ్రమపడి, బయటకు చొచ్చుకొని రావలసియున్నది.

69 ఒక క్రైస్తవుడు ఆ విధంగానే చేయవలసియున్నాడు. అది కేవలం ఎవరో ఒకరు మీతో కరచాలనం చేసి, మిమ్మల్ని లోపలికి తీసుకెళ్ళడం కాదు. మీరు చచ్చిపోయి, కుళ్ళిపోయి, మరియు దేవుని రాజ్యములోనికి జన్మించేంతవరకు మీరక్కడే పడియుండవలసియున్నారు. అది దేవుడు ఏర్పాటుచేసిన మార్గమైయున్నది. మీరు పుస్తకము ద్వారా, లేదా కరచాలనము ద్వారా, మరియు దేనిలోనైనా చేరడం ద్వారా, కృత్రిమ ఉత్సాహాన్ని వ్యక్తం చేయడం ద్వారా, కృత్రిమ భావోద్వేగంతో ఏడ్వడం ద్వారా లోపలికి ప్రవేశించరు. మీరు——మీరు కేవలం ఆ పాత పెంకు నుండి దూరం కావలసియున్నారు. గమనించండి, వారు అంతకంటే శ్రేష్ఠమైన మార్గమును ఎన్నడూ కనుగొనలేదు.

70 ఒక బిడ్డ తనకు కావలసినదానిని పొందుకోవడానికి దేవుడు ఏర్పాటుచేసిన మార్గము తప్ప దాని కొరకు వారు ఏ మెరుగైన మార్గమును కనుగొనలేదు. ఇప్పుడు, ఆ చిన్న బిడ్డ జన్మించినప్పుడు, అతని చిన్న ఉయ్యాల ప్రక్కన మీరు ఒక చిన్న గంటను పెట్టి, "నా చిన్న కుమారుడా, నేను ఒక వేదపండితుడను. ఒక బిడ్డను ఎలా పెంచాలి అనేదానిపై నేను పుస్తకాలను చదివాను. మరియు, నేను నీకు చెప్తున్నాను కదా, నీవు ఒక ఆధునిక బిడ్డవు. నీవు ఒక ఆధునిక ఇంటిలో, ఆధునిక తల్లిదండ్రులకు జన్మించావు. నీకు ఆకలివేసినప్పుడు, లేదా నేను గానీ అమ్మ గానీ అవసరమైనప్పుడు, కేవలం ఆ చిన్న గంటను మ్రోగించు," అని చెప్పవచ్చును. అది ఎన్నడూ పనిచేయదు. ఆ బిడ్డ తనకు కావలసినదానిని పొందుకునే ఒకేఒక్క మార్గమేదంటే, దాని కోసం ఏడ్వడమే. అది దేవుని మార్గమైయున్నది.

71 మరియు మనకు కావలసినదానిని మనం పొందుకునే ఒకే ఒక్క మార్గము అదేయైయున్నది, దాని కొరకు ఏడ్వడమేయైయున్నది. ఏడవండి. సిగ్గుపడకండి. "నేను దేవుని కొరకు ఆకలిగొనుచున్నాను," అని చెప్పండి. సంఘపెద్దలు, సంఘకాపరులు, లేదా చుట్టుప్రక్కల ఏమి ఉన్నాగానీ లెక్కచేయకండి, ఎలాగైనా, కేకలు వేయండి. జోన్స్ అక్కడ కూర్చొనియున్నారు; అదేమి వ్యత్యాసము కలుగజేస్తుంది? ఏడవండి, దానిని పొందుకునే ఒకేఒక్క మార్గము అదేయైయున్నది, సహాయం పొందుకునే వరకు ఏడవండి. ఆయన ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు దానిని నేర్పించాడు, మీకు తెలుసు కదా, అన్యాయస్థుడైన

న్యాయాధిపతి విషయమైయున్నది.

72 ఒక చిన్న మంచుబిందువు, దాని సూత్రం నాకు తెలియదు. విజ్ఞానశాస్త్రం తెలిసినవారెవరైనా ఇక్కడ ఉండవచ్చును...నేను కేవలం నా ఆలోచన విధానాన్ని చెప్పబోతున్నాను. అది రాత్రివేళ ఒక దగ్గర చేరినట్టి ఒక విధమైన కుదించబడిన వాతావరణం కావచ్చును, మరియు అది భూమి మీద పడుతుంది. మరియు అది పడినప్పుడు, రాత్రివేళ అది జన్మిస్తుంది. కానీ ఉదయమున, అది అక్కడ పడియున్నది, ఒక చిన్న గడ్డిపరక మీద, లేదా మీ వస్త్రముల అంచున, చల్లగా, మరియు వణికిపోతూ ఉన్నది. కానీ ఒక్కసారి సూర్యుణ్ణి ప్రకాశించనివ్వండి, అది ఎంత సంతోషపడుతుందో మీరెప్పుడైనా గమనించారా? అది మెరిసిపోతుంది మరియు వణికిపోతుంది. ఎందుకని? అది అసలు ముందుగా ఎక్కడున్నదో ఆ చోటుకు దానిని తీసుకెళ్ళేది ఆ సూర్యుని వెలుగే అని దానికి తెలుసు.

73 మరియు దేవుని ఆత్మ మూలముగా జన్మించిన ప్రతీ పురుషుడు మరియు స్త్రీ కూడా అంతే. ఆ వెలుగు మన మీద వ్యాపించినప్పుడు, దాని విషయమై ఏదో ఉన్నది, మనము ఎంతగానో సంతోషిస్తాము, ఎందుకంటే మనము ఎక్కడినుండైతే వచ్చామో, అట్టి దేవుని రొమ్మునకు తిరిగి వెళ్తున్నామని మనకు తెలుసు.

74 సూర్యుడు దానిని తాకినప్పుడు, అవును, అది ఆనందముతో మెరిసిపోతుంది, అది ఎక్కడనుండి వచ్చిందో అక్కడికి వెళ్తున్నదని ఎరిగియుండి ఆనందిస్తుంది.

75 చిన్న మొరటైన విషయాలైయున్నవి, అయితే మనం వాటి గురించి చెప్పుకుంటూనే ఉండవచ్చును, కానీ మనం ఇంకా వేరేదానిని కనుగొందాము.

76 ఆ పాత విత్తనము, ఆ పాత విత్తనములో నుండి ఒక క్రొత్త విత్తనము రావడానికి, అది ఖచ్చితంగా కుళ్ళిపోతుందని, మరియు తప్పక కుళ్ళిపోవలసియున్నదని మనకు తెలుసు. కేవలం, చనిపోవడం మాత్రమే కాదు గానీ, అది చనిపోయిన తర్వాత కుళ్ళిపోవలసియున్నది. అది సత్యమని మనకు తెలుసు.

77 క్రొత్తజన్మ విషయంలో కూడా అది ఆ విధంగానే ఉన్నది. మనము తిరిగి జన్మించినప్పుడు మనమెన్నడూ వెనుకకు వెళ్ళము గానీ, మనము ముందుకే వెళ్తాము. మరియు ఆ కారణము చేతనే, ఈనాడు, మనము (అనేకమందిని) కలిగియున్నామని, లేదా, అసలైన క్రొత్తజన్మను పొందిన అనేకులను కలిగిలేమని నేను అనుకుంటున్నాను, ఎందుకంటే ఆ విత్తనము, బహుశా, వారు ఆ వాక్యము పట్ల లేదా ఆ వ్యక్తి పట్ల సానుభూతి చూపిస్తారు, కానీ వారు ఇదివరకు ఉన్న ఆ పాత వ్యవస్థనుండి కుళ్ళిపోడానికి ఇష్టపడరు. వారు దానినుండి బయటకు రావడానికి ఇష్టపడరు. వారు ఆ పాత వ్యవస్థలోనే ఉంటూ, మరియు క్రొత్తజన్మను, లేదా ఈ కాలముయొక్క వర్తమానమును కలిగియున్నామని ప్రకటించుకొనగోరుతారు. లూథర్, వెస్లీ, పెంతెకొస్తుల క్రింద, మరియు ఇతర కాలములన్నిటి క్రింద మనం దానినే కనుగొన్నాము. వారింకను ఆ పాత వ్యవస్థను పట్టుకొనియుండి, మరియు దీనిని కలిగియున్నామని ప్రకటించుకోడానికి ప్రయత్నిస్తారు. కానీ క్రొత్తదానిని తీసుకురాడానికి, ఆ పాత వ్యవస్థ చనిపోయి, కుళ్ళిపోవలసియున్నది. వారింకను దానికి వ్రేలాడాలని కోరుతారు.

78 గమనించండి. ఆ పాత వ్యవస్థ చనిపోయినదని వారికి తెలుసు, కానీ వారు అసలు దానినుండి కుళ్ళిపోడానికి ఇష్టపడరు. ఇప్పుడు, కుళ్ళిపోవడము అంటే, అది పూర్తిగా ముగిసిపోయినప్పుడైయున్నది. ఎప్పుడైతే ఒక___వారు క్రొత్తగా జన్మించారని, ప్రకటన చేయబడినది, కానీ ప్రకటించుకోవడమనేది కేవలం గర్భధారణ జరిగిందనుటకు ఒక సూచనయైయున్నది. కుళ్ళిపోవడమనేది, క్రొత్తజన్మను తీసుకువస్తుంది. సరిగ్గా మనము అన్ని కాలములలో చేసినట్లే, వెస్లీ, మరియు మిగతావాటన్నిటిగుండా చేసినట్లే, దానినుండి కుళ్ళిపోవలసియున్నారు.

79 కానీ, దానిలోని విషయమేమిటంటే, దాని తర్వాత, క్రొత్తజన్మ జన్మిస్తుంది. వెస్లీ లేదా___లూథర్ ఒక వాక్యముతో వచ్చాడు, "నీతిమంతులు విశ్వాస మూలమున జీవించెదరు." మంచిది, అతడు ఇక ఎంతమాత్రమూ ఆ పాత వ్యవస్థకే వ్రేలాడియుండలేడు. అతడు దానినుండి బయటకు రావలసియున్నాడు.

80 మరియు పిదప కాల్వనిస్టులు కాల్వనిస్టు సిద్ధాంతము క్రింద ఆంగ్లికన్ సంఘమును అటువంటి ఒక స్థితికి తీసుకువచ్చినప్పుడు, చివరికి దేవుడు ఆర్మేనియన్ సిద్ధాంతమును లేపాడు, మరి అది జాన్ వెస్లీయైయున్నాడు. క్రొత్తది రావడానికి, పాత వ్యవస్థ మరణించవలసియున్నది.

81 మరియు వెస్లీ కాలము ఆగిపోయినప్పుడు, మరియు ఆ చిన్న కాలములన్నీ, లేదా కాండము మీద ఎదిగిన ఆ చిన్న మొలకలు, లేదా ఆ కుచ్చు, వెస్లీ కాలములో___చూడండి, వరముల పునరుద్ధరణతో పెంతెకొస్తు వచ్చినప్పుడు, వారు బ్యాప్టిస్టు నుండి, ప్రెస్బిటేరియను నుండి, పిలిగ్రిమ్ హోలీనెస్ నుండి, నాజరీనుల నుండి, చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (అని పిలువబడేవారి) నుండి, మరియు దానంతటి నుండి బయటకు రావలసివచ్చింది. క్రొత్తజన్మను అంగీకరించడానికి, వారు దానినుండి బయటకు వచ్చి, దాని నుండి కుళ్ళిపోవలసివచ్చినది.

82 మీరెల్లప్పుడూ పిచ్చివారు అని పిలువబడతారు. అయితే అది ఒకసారి తాను ప్రకటించినదాని నుండి అతడు కుళ్ళిపోయి బయటకు వచ్చినప్పుడు పౌలు చెప్పినట్లే ఉన్నది. ఇట్లన్నాడు, "వారు మతభేదము అని పిలిచే మార్గములోనే, ఆ మార్గములోనే నేను మన పితరుల దేవుడిని ఆరాధిస్తున్నాను." మతభేదము అని పిలువబడే ఆ మార్గములోనే! చూశారా? అతడు క్రొత్త జీవమును అంగీకరించాడు, మరి ఆ పాతనిబంధన క్రొత్తదానికి జన్మనిచ్చినది, మరియు అతడు పాతదాని నుండి కుళ్ళిపోయి మరియు దానిని కేవలం ఒక ఛాయగా మాత్రమే చేయవలసివచ్చింది. తద్వారా___

83 మనమిప్పుడు సరిగ్గా అక్కడే ఉన్నాము. ఇప్పుడు, నన్ను భరించండి. అయితే అది నా ఆలోచనయైయున్నది. సంఘములు ఎంత వ్యవస్థీకరణమైపోయాయంటే మీరు ఒకదానికి చెందియుండకుండా దానిలోనికి వెళ్ళలేరు. మీరు ఒక సహవాసపు కార్డును, లేదా ఏదో ఒక విధమైన గుర్తింపును కలిగియుండవలసియున్నారు. మరియు దీనిని నమ్మడం ద్వారా, ఈ ఒక్క బిజినెస్ మెన్ వారు మాత్రమే నాకు ద్వారమును తెరిచియుంచారు. మరియు వారు ఒక సంఘసంస్థ కానంతవరకు, నేను వారితో వెళ్ళగలను, అయితే, మరియు నా హృదయములో ఉన్నదని, నాకు అనిపించిన వర్తమానమును, ప్రజలకు అందించగలను. అయితే అది ఎంతో వ్యవస్థీకరణమైపోయినది.

మరియు పెంతెకొస్తు ప్రజలైన మిమ్మల్ని నేను ప్రేమిస్తున్నాను. మరియు ఎలాగైనా, పెంతెకొస్తు అనేది ఒక సంఘసంస్థ కాదు. మీరు కేవలం మిమ్మల్ని మీరు అలా పిలుచుకుంటారు. పెంతెకొస్తు ఒక సంఘశాఖ కాదు గానీ ఒక అనుభవమైయున్నది.

84 కానీ, మీరు చూడండి, దానిలోని విషయమేమిటంటే, చాలామంది ప్రజలకు అది చాలా కష్టంగా ఉన్నది. వారు దానిని చూసి మరియు దానిని నమ్మినప్పుడు, మరియు వాక్యములో, దేవునిచేత అది ఎంతగానో గుర్తించబడుటను చూసి, మరైనను, మీరు ఇదివరకు ఉన్నదానినుండి కుళ్ళిపోవడము ఎంతో కష్టమైయున్నది. "నేనేమి చేస్తాను? నా భోజనమును ఎక్కడ నుండి పొందుకుంటాను?"

85 ఏమిటి? దేవుడే మీ భోజనమైయున్నాడు. మీరు పట్టుకొనియుండవలసినది దేవుడినేయైయున్నది. "మొదట మీరు దేవుని రాజ్యమును, మరియు ఆయన నీతిని వెదకండి." నేను దానిని అక్కడితో వదిలిపెడతాను. నేను దేని గురించి మాట్లాడుతున్నానో మీకు తెలుసు.

86 మనము ఒక క్రొత్త భూమిని, ఒక క్రొత్త ఆకాశమును మరియు ఒక క్రొత్త భూమిని కలిగియుండబోతున్నామని దేవునియొక్క ప్రవక్తల ద్వారా మనకు చెప్పబడినది. మీకు దానిని గూర్చిన లేఖనము కావాలంటే, అది ప్రకటన 21 అయ్యున్నది. నేను దానిని మీ కొరకు ఉటంకించగలను, దానిని ఇక్కడ వ్రాసుకొనియున్నాను. యోహాను ఇట్లు చెప్పాడు, "నేను క్రొత్త ఆకాశమును మరియు క్రొత్త భూమిని చూచితిని: ఏలయనగా మొదటి ఆకాశము మరియు భూమి గతించిపోయినవి." అవి గతించిపోయినవి. ఇప్పుడు, మనము ఒక క్రొత్త భూమిని కలిగియుండబోతున్నట్లైతే, పాత భూమి మరియు క్రొత్త భూమి ఒకే సమయములో ఉండజాలవు. లేదా, పాత ప్రపంచం మరియు క్రొత్త ప్రపంచం ఒకే సమయములో ఉండజాలవు. ఒకే సమయములో రెండు ప్రపంచ క్రమములు ఉండజాలవు. ఇప్పుడు, క్రొత్త భూమిని పొందుకోడానికి, పాతది చనిపోవలసియున్నది. ఇప్పుడు, పాతది చనిపోతుందంటే, అలాగైతే అది ఒక క్రొత్తదాని కొరకు ప్రసవ నొప్పులను పొందుకుంటున్నది.

87 మరియు పిదప ప్రసవిస్తున్న ఒక వ్యక్తిని పరీక్షించడానికి వైద్యుడు వెళ్ళినట్లైతే, ఆ...ఆ వైద్యుడు చేసేవాటిలో ఒకటి ఏమిటో చెప్తున్నాను. మరి, ఇక్కడ నాకు తెలిసినటువంటి, ఇద్దరు లేదా ముగ్గురు, మంచి వైద్యుల మధ్యన, క్రైస్తవ వైద్యుల మధ్యన నేను మాట్లాడుతున్నాను. మరియు నేను—నేను—నేను మిమ్మల్ని దీనిని అడుగుతున్నాను. ఆ వైద్యుడు ఆ గర్భవతిని గమనిస్తూ ఉన్న తర్వాత, అతడు చేసే మొదటి విషయమేమిటంటే, ఆ నొప్పుల మధ్య, ప్రసవ నొప్పుల మధ్య వ్యవధిని పరిశీలిస్తాడు. అతడు నొప్పుల మధ్య వ్యవధిని, ఆ నొప్పులు ఒకదానివెంట ఒకటి ఎంత తొందరగా వస్తున్నాయో, అలాగే ప్రతీ నొప్పి ముందు వచ్చినదానికంటే ఇంకెంత తీవ్రంగా వస్తున్నదో గమనిస్తాడు. ఒకదాని కంటే ఇంకొకటి మరింత తీవ్రంగా ఉంటుంది. ఆ తరువాతది మరింత తీవ్రంగా ఉంటుంది, వాటి మధ్య వ్యవధి కూడా తగ్గిపోతూ ఉంటుంది. ఆ విధంగా, ఆ ప్రసవ నొప్పులను బట్టే అతడు ఆ పరిస్థితిని పరిశీలిస్తాడు.

88 మంచిది, ఒక క్రొత్త ప్రపంచముయొక్క జన్మకు ప్రపంచము దారిని ఇవ్వాల్సియుంటే, భూమి మీద మనము పొందుకుంటున్న కొన్ని ప్రసవనొప్పులను మనము పరిశీలించుదాము, మరప్పుడు మనము ఏ దినము అనేదానిని మరియు దాని ప్రసూతిలో అది ఎంత దూరం వచ్చింది అనేదానిని చూస్తాము.

89 మొదటి ప్రపంచ యుద్ధము గొప్ప ప్రసవ నొప్పులను కనబరచినది. అది ప్రసూతిలోనికి వెళ్ళడానికి సంబంధించిన మొదటి ప్రసవ నొప్పులను అది కనబరచినది. దానికి ఆ సమయం వచ్చింది గనుక, మనకు బాంబులు, మరియు మరతుపాకీలు, మరియు విషవాయువులు ఉద్భవించాయి. మరియు మీకు గుర్తుందా. బహుశా మీలో అనేకులకు గుర్తులేకపోవచ్చును. నేను కేవలం ఎనిమిది సంవత్సరాల వయస్సుగల ఒక చిన్న పిల్లవాణ్ణి, అయితే వారు ఈ మస్టర్డ్ వాయువు మరియు క్లోరిన్ వాయువు, మరియు మొదలగువాటి గురించి మాట్లాడటం నాకు జ్ఞాపకమున్నది. "అది ఒకసారి వ్యాపించడం మొదలుపెడితే," అని వారు ఇట్లు చెప్పారు, "అది భూమియంతటినీ దహించివేస్తుంది. అది అందరినీ చంపేస్తుంది. సరి, అది——అది——అది బయటకు విడుదలయ్యిందంటే చాలు, గాలులు దానిని భూమి మీదంతటా వ్యాపింపజేస్తాయి." మరియు విషవాయువు అనే ఆ గొప్ప ఆయుధానికి అందరూ ఎంతగా భయపడ్డారో! భూమి దానిగుండా వెళ్ళినది, దాని మొదటి ప్రసవ నొప్పులను పొందుకున్నది.

90 మరియు ఇప్పుడు మనము ఇట్లు కనుగొంటాము, మనకు రెండవ యుద్ధము, ప్రపంచ యుద్ధము జరిగినది, మరియు దాని నొప్పులు చాలా తీవ్రంగా మారినవి. కాలం గడిచే కొద్దీ, భూమియొక్క ప్రసవ నొప్పులు మరింత భయంకరముగా మారుతూనే ఉన్నాయి. అణుబాంబు కాలములో, అది దాదాపు తట్టుకోలేనట్లు అయినది, ఎందుకంటే అది పట్టణమంతటినీ నాశనము చేసియుండేది. అవి మొదటి ప్రపంచ యుద్ధపు నొప్పుల కంటే ఎంతో తీవ్రముగా ఉన్నవి, భూమియొక్క నాశనముకు సంబంధించినవి.

91 ఇప్పుడు, దాని విమోచనా సమయము ఆసన్నమైనదని దానికి తెలుసు. అది ఉన్న విధంగా, అది అంత ఉద్రిక్తతతో, అంత చిరాకుగా ఉండడానికి కారణము అదేయైయున్నది, ఎందుకంటే ప్రపంచమంతటినీ నాశనము చేయగల ఒక హైడ్రోజన్ బాంబు, మరియు గాలిలో ప్రయాణించే క్షిపణులు ఉన్నాయి. అది ఎంత చిన్న దేశమైనా గానీ, ఒక దేశము మరొక దేశానికి భయపడుచున్నది. వారు ఆ క్షిపణులను కలిగియున్నారు వారు ఏమని ప్రకటిస్తున్నారంటే అవి...వాటిలో ఒకటి చాలు. వారు నక్షత్రముల ద్వారా వాటి మార్గమును నిర్దేశించి మరియు ప్రపంచములో వారికిష్టమొచ్చిన చోట వాటిని వేయగలరు.

92 ఈ మధ్యనే ఒక రోజు, నేను వార్తలలో విన్నట్లుగా, రష్యా, అది ఈ దేశమును నాశనము చేసి, మరియు——మరియు ఆ అణువులు మరియు మొదలగునవి తమ దేశమును బ్రద్దలు చేయకుండా కాపాడుకోగలదని ప్రకటనలు చేస్తున్నది. దాని విషయంలో ఏమి చేయాలో మనకు తెలియదు. అందరూ ఈ ప్రకటనలను చేస్తున్నారు, మరియు అవి ఆ విధంగా ఉన్నాయి.

93 ప్రజల విజ్ఞానశాస్త్రము దేవుని గొప్ప ప్రయోగశాలలోనికి వెళ్ళినది, ఎంతగా అంటే వారు తమనుతామే నాశనము చేసుకోబోతున్నారు. దేవుడు అనుమతిస్తాడు, ఒకడు విజ్ఞానముతో తననుతానే నాశనము చేసుకొనుటకు

ఎల్లప్పుడూ అనుమతిస్తాడు. దేవుడు దేనినీ నాశనము చేయడు. దేవుని వాక్యమునకు బదులు సాతానుడి జ్ఞానమును తీసుకొనుట ద్వారా, తాను ఆదియందు చేసినట్లే, మానవుడు జ్ఞానము ద్వారా తననుతానే నాశనము చేసుకుంటాడు.

ఇప్పుడు, అది తప్పక దారిని ఇవ్వాల్సియున్నదని దానికి తెలుసు. అది దానిని తట్టుకోలేదు.

94 రష్యా, ఈ దేశమును నాశనము చేసి, మరియు పిదప దానినది కాపాడుకోగలదని అనుకొనియుంటే, అది ఈ రోజే ఈ దేశమును నాశనము చేసియుండేదని, నేను నమ్ముతున్నాను, ఆ చిన్న దేశములలో ఏదైనా ఆ విధంగా చేయగలదు. అయితే, వారు భయపడుతున్నారు, ఎందుకంటే అటువంటి పరిస్థితుల క్రింద ఈ ప్రపంచము దాని కక్షలో నిలబడలేదని వారు ఎరిగియున్నారు.

95 కాబట్టి, ప్రపంచము దాని ప్రసవనొప్పులు ఎంతో భయంకరముగా ఉన్నాయని ఎరిగియున్నది, అది దారినివ్వవలసియున్నది. అతి త్వరలో, ఒక క్రొత్తజన్మ, జన్మించనైయున్నది. అందుకు నేను కృతజ్ఞుడనైయున్నాను. నేను దీనితో విసిగిపోయాను. ఎవరికైనా...ఇది మరణము మరియు దుఃఖము, మరియు సమస్త విధములైన భేదములు, మరియు మొదలగువాటికి నిలయమైయున్నదని ఎవరికైనా తెలుసు. ఇది దారినివ్వాల్సియున్నందుకు నేను సంతోషిస్తున్నాను, మరియు ఆ సమయము సమీపించియున్నందుకు నేను సంతోషిస్తున్నాను. పూర్వకాలపు యోహాను, చెప్పినట్లుగా, "ప్రభువైన యేసూ, రమ్ము."

96 ఇప్పుడు, అవును, నేను చెప్పినట్లుగా, క్రొత్తజన్మను తీసుకురావడానికి, అది కుళ్ళిపోవలసియున్నది. అది దేనిలోనికి కుళ్ళిపోయినదో చూడండి. గమనించండి, నా సహోదరులారా! అది పూర్తిగా కుళ్ళిపోయినది. దాని రాజకీయాలు మరియు వ్యవస్థలు ఎంతగానో కుళ్ళిపోయినవి. దానిలో సక్రమమైనది ఒక్కటి కూడా లేదు, దాని లోక వ్యవస్థలో, దాని రాజకీయాల్లో, దాని మతపరమైన రాజకీయాల్లో మరియు ఇంకెందులోనైనా సక్రమమైనది లేదు. ఒకరు ఇట్లంటారు, "నేను ఒక డెమొక్రాట్ ను. నేను ఒక రిపబ్లికన్ ను. నేను మెథడిస్టును. నేను బ్యాప్టిస్టును." ఇంకేంటీ, ఆ విషయమంతా పూర్తిగా కుళ్ళిపోయినది. ఏదో ఒకటి తప్పక దారి ఇవ్వవలసియున్నది. అది దానిని తట్టుకోలేదు. మీరు అమెరికాలోని ప్రతీ విభాగములో ఒక జార్జ్ వాషింగ్టన్ ను లేదా ఒక అబ్రాహామ్ లింకన్ ను పెట్టినా గానీ, ఇంకను అది సరియైన స్థితికి తిరిగి రాజాలదు. అది విమోచించబడే స్థితిని దాటిపోయినది.

97 దానికి సహాయము చేయగలిగేది ఒకేఒక్కటి ఉన్నది, మరది సృష్టికర్తయొక్క రాకడయైయున్నది. ఆమేన్.

98 అది ప్రసవించవలసియున్నదని దానికి తెలుసు. అది నొప్పిలోను వేదనలోను ఉన్నది. ఏమి చేయాలో ఒకరికి తెలియడంలేదు. ఒకరు ఇటువైపు చూస్తున్నారు, మరియు ఒకరు అటువైపు చుస్తున్నారు, మరియు సమస్తమూ అట్లున్నది. ఒకరు ఒకరికి భయపడుతున్నారు. వీరిని నాశనము చేసే ఒక కార్యమును చేయడానికి ఒకరు ప్రయత్నిస్తున్నారు. వీరు వారిని వ్యతిరేకించడానికి ప్రయత్నిస్తున్నారు,

వేరొకరిని నాశనము చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఎంతగా అంటే, ఐదు నిమిషాల సమయములో ప్రపంచాన్ని నాశనము చేయగల పాపాత్ములైన జనుల చేతులలో, వారు ఇప్పుడు దానిని పెట్టారు. చూశారా? కాబట్టి అది దానిని తట్టుకోలేదని దానికి తెలుసు. అది దానిని తట్టుకోలేదని ప్రజలకు తెలుసు. మరియు వారు ఆ విధంగా చేయబోతున్నారని, అది జరుగబోతున్నదని ప్రపంచానికి తెలుసు.

99 ఏలయనగా, అది అట్లున్నదని దేవుడు చెప్పాడు. "ఆకాశములు మరియు భూమియంతయు దహించబడబోవుచున్నది." ఒక క్రొత్త భూమి జన్మించడానికి, సమస్తము క్రొత్తదవ్వబోవుచున్నది. దేవుడు దానిని ప్రవచించాడు.

100 అది దాని వ్యవస్థలన్నిటిలో, కుళ్ళిపోయినది, మరియు అది దానిని చేయవలసియున్నది, కుళ్ళిపోవలసియున్నది.

101 ఆ కారణము చేతనే, అది ఎంతో ఉద్రిక్తతతో ఉన్నదని మరియు ఆందోళనతో నిండియున్నదని, మరియు చిరాకుతో ఉన్నదని నేను అన్నాను. మరియు ప్రతీ చోట, తీరముల పైనుండి-క్రిందివరకు, భూకంపములు కలుగుతున్నాయి. మరియు అలాస్కాలో సునామీలు, మరియు భూకంపములు మరియు మొదలగువాటి వలన, తీరమంతా కుదిపివేయబడుచున్నది. మరియు ప్రజలు "మేము దానిని విడిచిపెట్టాలా? మేము అక్కడనుండి వెళ్ళిపోవాలా?" అని వ్రాస్తున్నారు, చూశారా? ఏమి చేయాలో వారికి తెలియదు. సజీవ దేవుని కుమారుడైయున్న క్రీస్తు తప్ప, వేరే ఏ సురక్షితమైన చోటు లేదు. మరియు సురక్షితమైన చోటు ఒకేఒక్కటి ఉన్నది, మరియు అది ఆయనేయైయున్నాడు. దానికి వెలుపల ఉన్నదంతా, దేవుడు చెప్పినట్లుగానే నిశ్చయముగా నశించిపోతుంది.

102 ఇప్పుడు, అది ఇటువంటి ఒక స్థితిలో ఉన్నట్లైతే మనం వైద్యుని గ్రంథమును చూద్దాము, మరియు క్రొత్త భూమి జన్మించనైయున్నప్పుడు ఇది జరుగవలసియున్నదో లేదో చూద్దాము. వైద్యుని గ్రంథములో, అనగా బైబిలు గ్రంథములో, మత్తయి 24లో చూద్దాము, మరియు ఏమి ప్రవచింపబడినదో, దాని లక్షణాలు ఏ విధంగా ఉంటాయో చూద్దాము.

103 ఇప్పుడు, ఒక బిడ్డయొక్క జన్మ లక్షణాలను ఒక వైద్యుడు గనుక ఎరిగియుంటే...మరియు సరిగ్గా ఆ బిడ్డ పుట్టే సమయానికి, అతడు సమస్తమును సిద్ధపరుస్తాడు, ఎందుకంటే ఆ బిడ్డ పుట్టే సమయం అదేనని——అదేనని అతనికి తెలుసు. ఎందుకంటే, లక్షణాలన్నీ కనిపిస్తున్నాయి; ఆ——ఆ నీరు వచ్చింది, రక్తము వచ్చింది. మరియు ఇప్పుడు...అది సమయమైయున్నది. బిడ్డ జారాడు, మరియు ఇప్పుడు ఇది బిడ్డ పుట్టే సమయమైయున్నది. మరియు కాబట్టి అతడు దానికొరకు సమస్తమును సిద్ధపరుస్తాడు.

104 ఇప్పుడు, ఈ సమయంలో ఖచ్చితంగా ఏమి జరుగుతుందో యేసు మనకు చెప్పాడు. మత్తయి 24 లో, ఆయన మనకు చెప్పాడు, సంఘము, నిజమైన సంఘము, మరియు వేరొక సంఘము, అది...ప్రకృతి సంబంధమైన సంఘము, ఆత్మ సంబంధమైన సంఘము, "సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సైతం, మోసపరిచేంత దగ్గరగా ఉంటాయని, అనుకరణకర్తలు ఉంటారని," చెప్పాడు.

నోవహు దినములలో జరిగినట్లుగా జరుగునని చెప్పాడు, "వారు తినుచు, త్రాగుచు, పెండ్లి చేసుకొనుచు, పెండ్లికీయబడుచునుండిరి," మరియు మనం ఈనాడు చూస్తున్న లోకపు అవినీతి అంతా ఉన్నది. బైబిలు, ఈ గ్రంథము, వైద్యుని గ్రంథము అది జరుగుతుందని చెప్పినది. కాబట్టి, ఇది జరగడాన్ని మనము చూసినప్పుడు, ఇక జన్మ సమీపించియున్నదని మనకు తెలుస్తుంది. అది అలాగే ఉండవలసియున్నది. అవును, అయ్యా. ఇప్పుడు, మనము, ఒక దేశముగా దానిని చూస్తున్నాము; ఒక దేశముగా కాదు గాని, ఒక ప్రపంచముగా దానిని చూస్తున్నాము.

105 ఇప్పుడు, ఇశ్రాయేలు, సంఘము, మనము కొన్ని నిమిషములు వెనుకకు వెళ్ళి ఆమెతో ప్రారంభించుదాము. మరియు బహుశా తదుపరి పది నిమిషాలు, ఆమెను గమనించుదాము. భూమి మీదికి వచ్చిన ప్రతీ ప్రవక్త క్రింద ఇశ్రాయేలు ప్రసవ నొప్పులు పొందుకున్నది. అతని వర్తమానాన్ని బట్టి ఆమెకు ప్రసవ నొప్పులు వచ్చాయి. ఏలయనగా అది ఎందుకొరకు జరిగినది? ప్రవక్త వాక్యమును కలిగియున్నాడు. మరియు——మరియు ఆమె తనలో కుళ్ళిపోయిన తత్వమును మరియు వ్యవస్థీకృతమైన క్రమములను ఎంతగా విత్తుకుందంటే, ఈ ప్రవక్త ఆమెను ఆమెయొక్క పునాదులమీద నుండి కుదిపివేశాడు. వారు అందరిచేత ద్వేషించబడ్డారు. కావున, అందునుబట్టి, దేవుడు ఒక ప్రవక్తను పంపినప్పుడు, స్వయంగా సంఘము కూడా ప్రసవ నొప్పులను పొందుకున్నది. ఎందుకంటే, ప్రవక్త, "దేవుని వాక్యము ప్రవక్త యొద్దకు, మరియు అతని యొద్దకు మాత్రమే వస్తుంది." అనగా ఏమిటంటే, ఆ దినము కొరకు పలుకబడిన వాక్యము ఆ కాలముయొక్క ప్రవక్త ద్వారా ప్రత్యక్షపరచబడుతుంది, ఎల్లప్పుడూ అలాగే జరిగినది. మరియు, సంఘములు, వారు వాక్యము చుట్టూ అనేక వ్యవస్థలను నిర్మిస్తారు, ఎంతగా అంటే అతడు వచ్చినప్పుడు అతడు ఆమెను ఆమె కూరుకుపోయిన స్థితిలోనుండి కుదిపివేశాడు. ఆమె ప్రసవ నొప్పులను పొందుకున్నది.

106 అది ఏమిటి? వాక్యమునొద్దకు తిరిగి రావడం! జీవమునొద్దకు తిరిగి రావడం! వ్యవస్థలు జీవమును కలిగిలేవు. దేవునియొక్క వాక్యము మాత్రమే జీవమును కలిగియున్నది. దాని చుట్టూ కట్టబడిన వ్యవస్థలు, మరి అవి జీవమును కలిగియుండవు. జీవమును ఇచ్చేది వాక్యమేయైయున్నది. అతని వర్తమానము శేషించినవారిని తిరిగి వాక్యమునొద్దకు కుదిపివేసినది. ఒక చిన్న గుంపు బయటకు వచ్చి నమ్ముతారు. కొన్నిసార్లు, బహుశా...నోవహు కాలములో, ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. కానీ, ఎలాగైనా, దేవుడు శేషించినవారిని లోపలికి కుదిపాడు. మరియు, ఆ మిగతావారిని నశింపజేశాడు, వారు దూరమైపోవలసివచ్చింది.

107 కాలములన్నిటి గుండా, అది ఆ విధంగా జరిగినది, ఎంతగా అంటే చివరకు సంఘము ఒక మగ శిశువును కనినది, మరియు ఆ మగ శిశువు, స్వయంగా, శరీరధారియైన వాక్యమైయున్నాడు. "ఆదియందు వాక్యముండెను, మరియు వాక్యము దేవునియొద్ద ఉండెను, మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను." భూమి మీద ఆయనకు వ్యతిరేకముగా వచ్చిన, ప్రతీ దయ్యమును, ప్రతీ శక్తిని, తండ్రియొక్క వాక్యముతోనే

ఆయన జయించాడు. సాతాను ఆయన యొద్దకు తెచ్చిన ప్రతీ శోధనలో, ఆయన సాతానుడిని గద్దించాడు; ఆయన కలిగియున్న తన—తన స్వంత శక్తులతో కాదు గానీ, దేవుని వాక్యముతో గద్దించాడు. "అని వ్రాయబడియున్నది... అని వ్రాయబడియున్నది...అని వ్రాయబడియున్నది..." ఏలయనగా ఆయన వాక్యమైయున్నాడు.

108 సాతానుడు హవ్వ మీద దాడికి వచ్చినప్పుడు, ఆమె వాక్యము కాదు, కాబట్టి అది విఫలమైనది. వాడు మోషే మీద దాడికి వచ్చినప్పుడు, అక్కడ అదే జరిగినది. కానీ వాడు దేవుని కుమారుడిని తాకినప్పుడు, ఆయన పదివేల వోల్టుల శక్తియైయున్నాడు. ఆయన తిరిగి, మరియు "'మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును,' అని వ్రాయబడియున్నది" అని చెప్పినప్పుడు, అది వాడి ఈకలను రాలగొట్టినది. అదిగో శరీరధారియైన, ఆ మగ శిశువు అక్కడున్నాడు. వాక్యమునకు ప్రాతినిథ్యం వహించడానికి, దేవునియొక్క నిత్యమైన వాక్యము, స్వయంగా తానే, ఇక్కడ భూమి మీద ఒక మాంసయుక్తమైన శరీరములో ప్రత్యక్షపరచబడ్డాడు.

109 వారి హృదయాలలో ఏమున్నదో ఆయన ఎరిగియున్నది ఆ విధంగానేయైయున్నది. ఫిలిప్పు ఎవరు అనేది, అతడు ఎక్కడ ఉన్నాడు అనేది ఆయన అతనితో చెప్పగలిగినది ఆ విధంగానేయైయున్నది. సీమోను పేతురు ఎవరన్నది ఆయన చెప్పగలిగాడు. బావి దగ్గర స్త్రీతో చెప్పాడు. ఎందుకని? ఆయన వాక్యమైయున్నాడు. అవును. హెబ్రీ 4వ అధ్యాయములో, బైబిలు ఇట్లు చెప్పినది, "దేవునియొక్క వాక్యము రెండంచులుగల ఖడ్గముకంటెను వాడిగా ఉండి, బలముగలదై, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది."

110 ఏంటి, గ్రుడ్డివారైన ఆ పరిసయ్య యాజకులు అది ప్రత్యక్షపరచబడిన వాక్యమని చూడలేకపోయారు, ఏలయనగా వారు ఒక యాజకత్వములోనికి మరియు ఒక పద్ధతిలోనికి చుట్టుకొనిపోయారు. మరియు ఆ పాత వ్యవస్థ దారినివ్వవలసియున్నది. అది వాక్యమైయున్నది, కానీ ఏదైతే వాగ్దానము చేయబడినదో అది నెరవేర్చబడినది. కాబట్టి అది నెరవేర్చబడినదంటే, మిగతాది కుళ్ళిపోవలసియున్నది. అది పాట్టుయైయున్నది. విత్తనము ముందుకు కొనసాగినది.

111 మోషే నోవహు వర్తమానమును తెచ్చియుండలేడు. అలాగే యేసు కూడా నోవహు వర్తమానమును తెచ్చియుండలేడు, ఎందుకంటే అది వేరొక కాలమైయున్నది. మరియు ఆ పాత విత్తనము సరియైనదే, కానీ అది దాని పనిని నెరవేర్చి చచ్చిపోయి మరియు వెళ్ళిపోయినది. పాతదాని నుండి, జీవము ఎక్కడైతే ఉన్నదో అటువంటి క్రొత్తదానిలోనికి జరిగే రూపాంతరమే, ప్రజలకు ఆందోళన కలుగజేసినది, ఈ రోజు కూడా వారికి ఆందోళన కలుగజేసేది అదేయైయున్నది.

112 మనము ఒక గోడను కట్టడంలేదు, ఎలాగంటే మనము లూథర్ వర్తమానముతో ప్రారంభించి, నేరుగా ఒక తిన్నని వరుసగుండా వెళ్ళి, లేదా ఒక పెంతెకొస్తు వర్తమానములోనికి వెళ్ళినట్లుగా కాదు. నిజము. మనము మలుపులు త్రిప్పుతున్నాము. మనము ఒక భవనమును నిర్మిస్తున్నాము. దేవుని వాక్యము నమూనా అయ్యున్నది. ఒక తిన్నని వరుసను ఎవరైనా కట్టగలరు,

కానీ ఆ మలుపు త్రిప్పడానికి ఒక మేస్త్రి అవసరమవుతాడు. దానిని చేయడానికి దేవునియొక్క శక్తి అవసరమవుతుంది. దానిని చేయడానికి, పరలోకము నుండి అభిషేకించబడినవాడు ఒకడు క్రిందకు పంపబడటం అవసరమవుతుంది. ప్రతీ కాలములో, ఆ విధంగా అవసరమైనది. మరియు ప్రవక్త కాలములో, ప్రభువుయొక్క వాక్యము ఆ ప్రవక్తల ద్వారా వచ్చినది, మరియు వారు ఆ మలుపులను త్రిప్పినారు, ఆ వ్యత్యాసమును కలిగజేశారు. అయితే నిర్మించేవారు ఒక గోడను కట్టాలని కోరినారు. అది ఒక గోడ కానే కాదు, అది ఒక భవనమైయున్నది, దేవుని భవనమైయున్నది.

113 ఇప్పుడు, ఇది సత్యమని మనము భావిస్తున్నాము మరియు ఎరిగియున్నాము, అదేమిటంటే ప్రతీ కాలములోనూ ఆ వ్యవస్థలు కుళ్ళిపోయినవి. మరియు ఆమె ఆ సంఘమును ఉత్పత్తి చేసేవరకు, వారి వ్యవస్థలలో ప్రతీ ఒక్కటి కుళ్ళిపోయి పూర్తిగా చనిపోవలసివచ్చినది. ఆ కుళ్ళిపోయినదానినుండి స్వయంగా వాక్యమే, వచ్చినది. "ప్రభువుయొక్క వాక్యము ప్రవక్తల యొద్దకు వస్తుంది." అది ఎన్నడూ యాజకుల దగ్గరకు రాలేదు; అది ప్రవక్తల దగ్గరకు వచ్చినది.

114 మరియు గమనించండి, అది వచ్చినప్పుడు, చివరికి ఆ వాక్యము పూర్తిగా మానవ శరీరములో ఇక్కడ జన్మించినది. దైవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా ఆయనలో నివసించినది. ఆయన వాక్యమైయున్నాడు. ప్రవక్తలు వాక్యములో భాగమైయున్నారు, వారి కాలమునకైన వాక్యమైయున్నారు. ఈ రోజు, మనము, అనగా వాక్యమును వెంబడించేవారు, వాక్యములో భాగమైయున్నారు. కానీ ఆయన వాక్యముయొక్క సర్వసంపూర్ణతయైయున్నాడు. ఆయనే వాక్యమైయున్నాడు. ఆయన ఇట్లన్నాడు---

115 ఆయన దేవుని కుమారుడు గనుక, తననుతాను దేవునితో సమానుడిగా చేసుకుంటున్నాడని, వారు ఆయనపై నేరము ఆరోపిస్తున్నప్పుడు, వారు ఆయనతో ఇట్లన్నారు, "సరి, నిన్ను నీవు దేవునిగా చేసుకుంటున్నావు."

116 ఆయన ఇట్లన్నాడు, "దేవుని వాక్యము ఎవరి యొద్దకు వస్తుందో అట్టి ప్రవక్తలను మీరు 'దైవములు,' అని పిలుస్తారని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడలేదా? మరియు వారు అదేయైయున్నారు. అలాగైతే నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు మీరు నన్ను ఎలా ఖండించగలరు?"

117 మరి అక్కడ, దేవుని కుమారునిలో దైవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా నివసించినది. ఆయన దేవునియొక్క సంపూర్ణమైన కార్యరూపణయైయున్నాడు. చివరికి అదియే---ఆ ప్రవక్తల క్రింద వచ్చిన ప్రసవ నొప్పులు, ఏమిటి, వారు వాక్యమైయుండగా, వారియొక్క ఆ సంపూర్ణత వైపే, వాక్యముయొక్క సంపూర్ణత వైపే వారు చూపించారు. మరియు పిదప చివరకు ఆ వ్యవస్థలు చచ్చిపోయినవి, ఎంతగా అంటే, "వాక్యము శరీరధారియై మన మధ్య నివసించినది."

118 అది యాకోబులో ఏ విధంగా చూపించబడినదో గమనించండి. అవి ఖచ్చితంగా, యోసేపులో ఏ విధంగా చూపించబడినదో గమనించండి. తన సహో---తన తండ్రి చేత ప్రేమించబడ్డాడు; ఏ కారణము లేకుండా, తన సహోదరుల చేత ద్వేషించబడ్డాడు. అతడు ఆత్మసంబంధియైయున్నాడు,

జరుగబోవు కార్యములను ముందుగానే చెప్పగలడు, మరియు కలలను అనువదించగలడు. అతడు వేరే విధంగా ఉండలేడు. అతడు ఆ విధంగా జన్మించాడంతే. అతడు ఆ విధంగా ఉండటానికి ముందుగా నిర్ణయించబడ్డాడు. అయితే, తన సహోదరుల చేత ద్వేషించబడ్డాడు, మరియు చివరికి, దాదాపు ముప్పై వెండి నాణెములకు అమ్మివేయబడ్డాడు. మరియు పైకి లేపబడి, ఫరో యొక్క కుడి పార్శ్వమున కూర్చోబెట్టబడ్డాడు. చూడండి, అతని చెరసాలలో, ఒక పానదాయకుడు మరియు ఒక భక్ష్యకారుడు ఉన్నారు; ఒకడు నశించిపోయాడు మరియు ఒకడు రక్షించబడ్డాడు.

119 యేసు తన చెరసాలలో, ఆ సిలువ మీద ఉండగా; ఒకడు నశించిపోయాడు, ఒకడు రక్షించబడ్డాడు. ఖచ్చితంగా. మరియు పిదప ఆకాశములకు హెచ్చించబడి మరియు దేవుని సింహాసనము మీద కూర్చోబెట్టబడ్డాడు. మరియు ఆయన మరలా అక్కడనుండి వచ్చునప్పుడు, ఒక శబ్దం బయలువెళ్తుంది, "మోకాలు వంగవలెను," మరియు ప్రతి నాలుక ఒప్పుకున్నది.

120 మరియు యోసేపు సింహాసనమును విడిచి ముందుకు రావడం ప్రారంభించినప్పుడు, ఒక బూర మ్రోగినది, మరియు ప్రతి మోకాలు వంగాల్సివచ్చినది. "యోసేపు వచ్చుచున్నాడు."

121 కాబట్టి, ఏదో ఒక రోజు దేవునియొక్క ఆ గొప్ప బూర ఊదబడుతుంది, క్రీస్తునందు మృతులు లేస్తారు, మరియు ప్రతీ మోకాలు వంగుతుంది, మరియు ప్రతి నాలుక ఈ వాక్యమును ఒప్పుకుంటుంది. అయితే ఆయన దేనికొరకు వస్తున్నాడు? ఆయన దేనికొరకు ఇక్కడికి వస్తున్నాడు?

122 గమనించండి, "ఆయన వస్తున్నాడు! ఆయన వస్తున్నాడు! ఆయన వస్తున్నాడు!" అని కేకలు వేసి చెప్పిన ప్రవక్తలయొక్క ప్రసవ నొప్పుల క్రింద ఆమె, శరీరధారియైన, ఈ సంపూర్ణ వాక్యమును ఉత్పత్తి చేసినది.

123 ఇప్పుడు, అయితే చరిత్ర మరియు లేఖనము ప్రకారంగా, మలాకీ నుండి యోహాను వరకు, ఆమె నాలుగు వందల సంవత్సరాలుగా ఒక ప్రవక్త లేకుండా ఉన్నది. వారికి వేదపండితులు, యాజకులు, సంఘకాపరులు మాత్రమే ఉన్నారు. ఇప్పుడు అది లేకుండా, ఆమె వ్యవస్థ ఎంటువంటి కుళ్ళిపోయిన స్థితిలో ఉండియుంటుందో, మనమిక్కడ ఊహించగలము, నాలుగు వందల సంవత్సరాలు, దేవుని నుండి, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** యొక్క, ఒక సూటియైన వర్తమానమును కలిగిలేకుండా ఉన్నారు. కాబట్టి, ఆ యాజకులు, ప్రవక్తలు, మరియు మొదలగువారు, దానిని ఒక భయంకరమైన గందరగోళంలోనికి తీసుకెళ్ళారు. ఆమె కుళ్ళిపోయినది.

124 పిదప యోహాను, మలాకీ 4 కాదు గానీ, మలాకీ 3 ద్వారా వాగ్దానము చేయబడిన ఏలీయా వచ్చాడు. మలాకీ 3, ఎందుకంటే మత్తయి 11వ అధ్యాయములో యేసు కూడా, అదే విషయాన్ని చెప్పాడు.

125 యోహానుయొక్క పక్షిరాజు కన్నులకు పాఠ ఏర్పడినప్పుడు, మరి పెంబర్ యొక్క ఎల్లీ ఏజెస్ పుస్తకము దానిని వ్యక్తపరుస్తున్నదని నేను నమ్ముతున్నాను, మరియు అతడు ఇట్లన్నాడు, "అది ఆయనేనా, లేదా మనము మరొకరి కొరకు ఎదురుచూడాలా అని వెళ్ళి ఆయనను అడగండి." చూశారా?

126 మరియు ఆయన, అనగా యేసు, అతని శిష్యులను ఆ కూడిక వద్ద ఉండి మరియు ఏమి జరిగినదో గమనించమని చెప్పిన తర్వాత, వారిని వేనుకకు పంపుతూ ఇట్లన్నాడు. "వెళ్ళి, ఈ సంగతులు యోహానుకు చూపించండి. మరియు అభ్యంతరపడనివాడు ధన్యుడు."

127 ఆయన తిరిగి తన శిష్యుల వైపు మరియు తాను మాట్లాడుతున్న ఆ ప్రజల వైపు చూశాడు. ఆయన ఇట్లన్నాడు, "యోహానును చూడటానికి వెళ్ళినప్పుడు మీరు ఏమి చూడటానికి వెళ్ళారు?" ఆయన ఇట్లన్నాడు, "మీరు సన్నపునార వస్త్రములను ధరించిన మనుష్యుని చూడటానికి వెళ్ళారా?" మరియు ఆయన ఇంకా ఇట్లన్నాడు, "నేను మీతో చెప్తున్నాను, అటువంటివారు రాజభవనములలో ఉంటారు." ఆయన ఇట్లన్నాడు, "మీరు గాలికి కదులు రెల్లును చూడటానికి వెళ్ళారా?"

128 మరో మాటలో చెప్పాలంటే, తన ప్రక్కగా వచ్చిన ప్రతీ చిన్న విషయానికి, కదల్చబడేవాడినా? "నేను నీకు చెప్తున్నాను, నీవు ఇక్కడికి వచ్చి మా గుంపులో చేరినట్లైతే, మేము నీకు మంచి జీతం ఇస్తాము." యోహాను అలా కాదు. "నీవు కేవలం *దీనికి* మరియు *దానికి* వ్యతిరేకముగా బోధించనట్లైతే చాలు, నీవు మా గుంపులలో చేరగలవు." యోహాను అలా కాదు.

129 ఇట్లన్నాడు, "అలాగైతే మీరు ఏమి చూడటానికి వెళ్ళారు, ఒక ప్రవక్తనా? ప్రవక్త కంటే గొప్పవాడినని, నేను మీతో చెప్తున్నాను. ఏలయనగా మీరు గనుక దానిని అంగీకరించగలిగితే, 'మార్గము సరాళము చేయడానికి, నేను నా దూతను నాకు ముందర పంపుతాను,' అంటూ, ప్రవక్తచేత పలుకబడినది ఇతని గురించేయైయున్నది." అది మలాకీ 3:1 అయ్యున్నది.

130 మలాకీ 4 కానే కాదు. అది వేరేది. ఎందుకంటే, ఆ ఏలీయా వచ్చినప్పుడు, ప్రపంచము వెంటనే దహించబడవలసియున్నది, మరియు దుర్మార్గుల ధూళిపై నీతిమంతులు నడచి వెళ్తారు.

131 ఇప్పుడు, గమనించండి. అతని వర్తమానము వారి సార్వత్రిక నిద్ర నుండి వారిని ఎన్నడూ అంతగా కుదపలేదు. వారు కేవలం ఇట్లన్నారు, "ఆ దిగువున అక్కడ ఒక వెర్రివాడు ఉన్నాడు. అతని ప్రక్కననుండి, త్వరగా వెళ్ళిపోండి. తననుతాను పిచ్చివాడని చెప్పుకున్నాడు; అతడు ప్రజలను ఆ దిగువున నీటిలో ముంచడానికి ప్రయత్నిస్తున్నాడు. చూశారా? ఆ ముసలివాడిని లెక్కచేయాల్సిన అవసరం లేదు. అంతెందుకు, అతడు కనీసం సరియైన వస్త్రములను కూడా ధరించడు. అతడు తన చుట్టూ గొర్రె చర్మమును చుట్టుకొనియున్నాడు. సరి, అతడెంతో దిక్కుమాలిన స్థితిలో ఉన్నాడు. ఏంటి, అతడు అసలు ఏ సెమినరీ నుండి వచ్చాడు? ఏ సహవాసపు కార్డును కలిగియున్నాడు? మేము కనీసం అతని కూటములకైనా సహకరించము. మేము అతణ్ణి పట్టించుకోకుండా అక్కడే వదిలేసి అతని ఉజ్జీవము దానంతటదే చల్లారిపోయేలా చేస్తాము." చూశారా? లోకము పెద్దగా ఏమీ మారలేదు, వ్యవస్థలు కూడా మారలేదు. అహ-హాహ్. "అయితే మేము కేవలం అతణ్ణి అక్కడే వదిలేస్తాము. అతనికి ఎటువంటి---"

132 అతడు ఎందుకు చేయలేదో మీకు తెలుసా? గుర్తుంచుకోండి, అతని తండ్రి ఒక యాజకుడు. కానీ ఆ రోజుల్లో పిల్లలకు అది ఆచారమైయుండగా, అతడు ఎందుకని తన తండ్రి వరుసక్రమాన్ని వెంబడించలేదు? ఎందుకంటే

అతడు ఒకదానిని, చాలా గొప్ప వర్తమానమును కలిగియున్నాడు. అతడు మెస్సీయాను పరిచయం చేయవలసియున్నాడు, ఏలయనగా పరిశుద్ధాత్మ దానిని చెప్పాడు. గాబ్రియేలు వర్తమానము ద్వారా, అక్కడికి తీసుకురాబడిన, ఆ చిన్న శేషించబడినవారు, అది ఆ విధంగా జరుగుతుందని ఎరిగియున్నారు. కాబట్టి అతడు దాదాపు తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే, అరణ్యానికి వెళ్ళిపోయాడని, మనకు చెప్పబడినది. అతని తండ్రిని మరియు తల్లిని కోల్పోయిన తర్వాత, అతడు అరణ్యములోకి వెళ్ళాడని చెప్పబడుతుంది, ఎందుకంటే అతడు సరిగ్గా వినవలసియున్నాడు.

133 ఎందుకంటే, అక్కడున్న ఆ పెద్ద వేదపాండిత్య సంబంధమైన భవనములో, వారు ఇట్లు చెప్పియుండేవారే, "ఇప్పుడు, మెస్సీయాను ప్రకటించవలసినవాడవు నీవేనని నాకు తెలుసు. నీవు వస్తున్నావని యెషయా చెప్పాడు, కాబట్టి నీవే ఆ స్వరమైయుండబోతున్నావు. ఇప్పుడు, ఇక్కడున్న సహోదరుడు జోన్స్ ఆ ప్రమాణమునకు సరిగ్గా సరిపోతాడని నీకు అనిపించడంలేదా?" మరియు అతడు సుళువుగా ఒప్పించబడియుండేవాడు.

134 కానీ అతడు వారి వ్యవస్థలలో దేనినుండి కూడా ఎన్నడూ నేర్చుకోలేదు. అతని వర్తమానము చాలా ప్రాముఖ్యమైనది. అతడు నివాసముండటానికి, అరణ్యములోకి వెళ్ళాడు.

135 గమనించండి. అతని వర్తమానము ఒక వేదపండితుని వర్తమానమువలె లేదు. అతడు గురుతులను ఉపయోగించాడు. అతడు, "ఓ, సర్పసంతానమా" అని అన్నాడు. ఆ మతనాయకులను, "సర్పములు" అని అన్నాడు. ఇది, అతడు అరణ్యములో కనుగొన్న చెడ్డవాటిలో, దాక్కుంటూ ప్రాకే జీవులలో, సర్పములు ఒకటి. మరియు అతడు, "నాకు తెలిసి వారికి సరిగ్గా సరిపోయే పోలిక అదే," అని అనుకున్నాడు. అతడు ఇట్లన్నాడు, "సర్పసంతానమా, రాబోవు ఉగ్రత విషయమై మిమ్మల్ని హెచ్చరించినవాడెవడు? 'మేము బీనికి మరియు దానికి చెందియున్నాము,' అని చెప్పడం మొదలుపెట్టకండి, ఏలయనగా దేవుడు ఈ రాళ్ళవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టించగలడు." "ఈ రాళ్ళు," అవి అతడు అరణ్యములో మరియు ఆ ఏటి ఒడ్డున కనుగొన్నవైయున్నవి.

136 "అలాగే గొడ్డలి కూడా," మరది అరణ్యములో అతడు ఉపయోగించినదైయున్నది, "చెట్టు వేరున పెట్టబడియున్నది," అవి అతడు అరణ్యములో చూసినవైయున్నవి. "మంచి ఫలము ఫలించని ప్రతి చెట్టు," మంట కొరకు కట్టెలు ఎక్కడనుండి వచ్చాయో అతనికి తెలుసు, చూడండి, "నరకబడి అగ్నిలో వేయబడుతుంది," వాటినుండి మంట కొరకు కట్టెలను చేసుకున్నాడు. చూశారా? అతని వర్తమానము మత గురువుల వర్తమానము లాగా, లేనే లేదు. అది అరణ్యములోని, ప్రకృతిని అనుసరించి ఉన్నది.

137 అయితే అతడు ప్రకటించడానికి వర్తమానమును కలిగియున్నాడు, మరియు అతని వర్తమానములో విశ్వాసమును కలిగియున్నాడు, మరది ఇట్లు చెప్పడానికైయున్నది, "మెస్సీయా రావడానికి, ఎంతో సమీపంగా ఉన్నాడు, ఎంతగా అంటే ఆయన సరిగ్గా ఇప్పుడు మీ మధ్యనే ఉన్నాడు. నేను మీతో చెప్తున్నది ఏమిటంటే, మీ మధ్యన ఒకాయన నిలబడియున్నాడు, మీరు ఆయనను

ఎరుగరు, ఆయన చెప్పులను మోయుటకైనను నేను యోగ్యుడను కాను. ఆయన మీకు పరిశుద్ధాత్మతోను అగ్నితోను బాప్తిస్మము ఇస్తాడు."

"యోహానూ, అతడు ఎవరు?"

"నాకు తెలియదు."

138 కానీ ఒక రోజు, ఒక యవ్వనస్థుడు, చూడటానికి సాధారణంగా-ఉన్న ఒక పురుషుడు ఆ నది వద్దకు నడుచుకుంటూ వచ్చాడు. కేవలం ఒక...బాప్తిస్మమిచ్చు యోహాను, ధన్యకరమైన ఆ ప్రవక్త అక్కడే నిలబడియున్నాడు, మరియు యోర్దానుకు ఆవల చూశాడు. అతడు ఇట్లన్నాడు, "ఇదిగో, లోకపాపమును మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల."

"యోహాను, ఆయన నీకెలా తెలుసు?"

139 "వెళ్ళి నీటిలో బాప్తిస్మము ఇవ్వు, అని ఆ అరణ్యములో నాతో చెప్పిన ఆయనే, 'పరిశుద్ధాత్మ ఎవరి మీదకు దిగివచ్చుటను నీవు చూస్తావో, అతడే పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిచ్చువాడు' అని చెప్పాడు."

140 అతని వర్తమానము ఒక వేదపాండిత్యపు దృక్కోణము నుండియైనా లేదా ఏదో మానవ-కల్పిత మతాచారము నుండియైనా రాజాలదు. అది నేరుగా దేవుని యొద్దనుండి రావలసివచ్చింది.

141 ఏలయనగా, అతని వర్తమానము వారిని అంతగా కుదుపలేదు. వారు ఇట్లన్నారు, "ఓ, అతడు దానిని చూశాడని అతడు చెప్పాడు. నేను దానిని ఎంతో సందేహిస్తున్నాను. నాకు ఏమీ కనబడలేదు. నేను చూశాను. ఓ, మై! దాని విషయంలో నాకేమీ కనబడలేదు," ఆ యాజకులు మరియు వారందరూ అట్లన్నారు.

142 కానీ అతడు దానిని చూశాడు, మరియు అతడు దానిని చూశాడని ఇప్పుడు మనము ఎరిగియున్నాము. నిశ్చయంగా, అతడు చూశాడు. కానీ అదేమైనదో మీరు గమనించారా?

143 అది వారి నిద్ర నుండి వారిని ఎన్నడూ కుదుపలేదు. వారు అలాగే కొనసాగి, అదే విధంగా, అతని తలను నరికివేశారు. కానీ అది——అది వారిని ఎన్నడూ కుదుపలేదు.

144 అయితే అది ఆ శేషించబడినవారిని మాత్రం పట్టుకున్నది, ఎవరైతే తమలో జీవమును కలిగియున్నారో వారిని, ఆ చిన్న గుంపును, అన్నా మరియు——మరియు సుమెయోనును, మరియు ప్రభువుయొక్క రాకడ కొరకు ఎదురుచూస్తున్న కొందరిని పట్టుకున్నది. మరియు ఆలయంలో ఉన్న అన్నా, ప్రార్థనల ద్వారా ప్రభువును సేవించినట్టి, అంధురాలైన, ప్రవక్తినియైయున్నది. మరియు పిదప ఒక రోజు ఆమె ఆత్మలో ఉన్నప్పుడు...

145 మరియు వృద్ధుడైన సుమెయోను, ప్రవచించి ఇట్లు చెప్పాడు, అతడు ఇట్లన్నాడు, "నేను ప్రభువుయొక్క క్రీస్తును చూసేవరకు నేను మరణమును చూడనని పరిశుద్ధాత్మ నాకు చెప్పాడు."

146 అంతెందుకు, మీకు తెలుసా, వారిలో కొందరు యాజకులు, ఇట్లన్నారు, "పాపం వృద్ధుడు, అతనికి కొంచెము మతి భ్రమించినది, మీకు తెలుసా. ఏంటీ,

అతడు ఒక కాలు సమాధిలో పెట్టాడు, మరియు ఇంకొక కాలు దానిలోకి జారుతున్నది. ఇక, అతణ్ణి అలా వదిలేయండి. అతడు గౌరవప్రదమైన వృద్ధునిగా ఉన్నాడు. కానీ అతడు ఒక విధంగా..."

147 అయితే, మీరు చూడండి, అతడు ఏమి కలిగియున్నాడు? అది అతనికి పరిశుద్ధాత్మ ద్వారా బయలుపరచబడినది.

148 ఈ మధ్యాహ్నం మీకు బయలుపరచబడినది అదే కార్యమైయున్నది. పరిశుద్ధాత్మ మిమ్మల్ని ఇక్కడికి ఒక కారణము కొరకు తీసుకొనివచ్చాడు. కొందరు...పరిశుద్ధాత్మ! ఇక్కడున్న ఈ యాజకులను మరియు మెథడిస్టు, బ్యాప్టిస్టు, క్యాథలిక్కు, మరియు మొదలగువాటన్నిటి నుండి వచ్చిన మతపెద్దలను చూడండి. వారు పరిశుద్ధాత్మచేత కదిలించబడ్డారు. ఘడియ వచ్చియున్నది. కాబట్టి, పరిశుద్ధాత్మ వారి మీద కదలాడినాడు, మరియు వారు ఆకలితో, దాని కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు. పిదప, కేవలం ఒక...

149 ఒకానొక దినమున, మీకు తెలుసా, టెలివిజన్లు లేవు. ఆ దినమును బట్టి ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

150 కాబట్టి, వారు, వారు అక్కడ యూదయ కొండ ప్రాంతాలలో ఉన్నారు. అక్కడ ఒక—ఒక శిశువు జన్మించాడు. ఒక నక్షత్రము ప్రత్యక్షమైనది, మరియు మొదలగునవి జరిగాయి.

151 అయితే ఎనిమిది రోజుల తర్వాత ఆ తల్లి, పాత్తిగుడ్డలతో చుట్టబడిన ఆ చిన్న బిడ్డను, లోపలికి తెచ్చినది. అవి పాత్తి గుడ్డలైయున్నవి. నాకు...ఈ విధంగా చెప్పబడినది...ఆయనకు వేయడానికి వారి దగ్గర ఏమీ లేదు. అది ఒక ఎద్దుయొక్క కాడి మీదనుండి తీయబడిన ఒక చిన్న గుడ్డపేలికయైయున్నది, అదియే ఆయనయొక్క పాత్తిగుడ్డలని నాకు చెప్పబడినది. ఇదిగో యోసేపు మరియు వారు వచ్చారు, ఈ చిన్న బిడ్డను తీసుకొని లోపలికి వచ్చారు.

152 సూదిపని మరియు అటువంటివన్నీ చేయబడిన వస్త్రములు ధరించిన తమ పిల్లలతో, తల్లులు కొంచెం దూరంలో వెనుకకు నిలబడియుండటాన్ని నేను ఊహిస్తున్నాను. వారు ఇట్లన్నారు, "అదిగో చూడండి. చూశారా? చూశారా? అదిగో ఆమె అక్కడ ఉన్నది. చూశారా? ఆమె ఆ వ్యక్తి ద్వారా గర్భవతియైనది. ఇదిగో ఆమె లోపలికి వస్తున్నది. ఆమె, ఆమె నుండి దూరంగా ఉండండి. మీరు దూరంగా ఉండండి." వారింకను అలాగే అనుకుంటున్నారు.

153 కానీ, మరియ, ఆ బిడ్డను తన చేతులలో కలిగియుండగా, వారేమి అనుకున్నారనేది ఆమెకు ఎటువంటి వ్యత్యాసమును కలిగించలేదు. ఆయన ఎవరి కుమారుడో ఆమెకు తెలుసు.

154 మరియు దేవుని వాక్యమును తమ హృదయములోనికి స్వీకరించిన ప్రతీ దేవుని కుమారుడు కూడా అంతే! వ్యవస్థలు ఏమి చెప్తున్నాయన్నది నేను లెక్కచేయను. అదేమిటో మీకు తెలుసు. అది దేవునియొక్క వాగ్దానమైయున్నది. మీరు ఆయనయొక్క శక్తిచేత కమ్మబడినప్పుడు, పరిశుద్ధాత్మ ద్వారా అది మీకు బయలుపరచబడినది. అది ఎక్కడున్నదో మీకు తెలుసు. లోకములో ఉన్న ఏ సార్వత్రిక వ్యవస్థ కూడా వివరణలతో దానిని మీ నుండి తీసివేయలేనంతగా, ఎడారి వెనుక భాగమున, ఆ మండుచున్న పొదలో దేవుడిని కలుసుకునేవరకు,

ఏ వ్యక్తికి కూడా సువార్తను ప్రకటించే హక్కు లేదు. నీవు అక్కడ ఉన్నావు. అది నీకు జరిగినది. వ్యవస్థ ఏమి చెప్తుందో నేను లెక్కచేయను. నీవు దానికి ఒక సాక్షివైయున్నావు. హల్లెలూయా! నేను ఎవరి గురించైతే మాట్లాడుతూ ఉన్నానో అట్టి ఆ నల్లజాతీయుడివలె నాకు అనిపిస్తున్నది, "ఇక్కడ నాకు సరిపడా స్థలము లేదు." చూశారా? ఈ సమయములో నాకు చాలా భక్తిపరవశముగా అనిపిస్తున్నది, నేను ఆలోచించినప్పుడు అట్లున్నది. మరియు అది నిజము. స్వయంగా, దేవుడే, నీకు బయలుపరచుకున్నాడు.

155 సుమెయోను ఆ వాగ్దానమును కలిగియున్నాడు. ఆ ఉదయము తన అధ్యయనంలో కూర్చొనియున్నాడు, ఓ, ప్రతీ ఉదయము బహుశా అనేక వందల బిడ్డలు లోపలికి తీసుకురాబడతారని నేను అనుకుంటున్నాను. దేశములో దాదాపు పాతిక లక్షమంది యూదులు ఉన్నారు, మరియు ఈ పిల్లలు లోపలకు తేబడుతున్నారు, మరియు అనేకమంది జన్మించారు. ఎనిమిది రోజులకు ఆ తల్లులు వచ్చి, శుద్ధీకరించబడుటకు బల్యర్పణను అర్పించవలసియున్నారు. మరియు ఇప్పుడు వస్తున్నది...సుమెయోను, అక్కడ కూర్చొనియున్నాడు, మీకు తెలుసా, బహుశా యెషయా గ్రంథపుచుట్టను చదువుతూ ఉండవచ్చును. నాకు తెలియదు. అయితే ఉన్నట్టుండి...

156 ఇప్పుడు, పరిశుద్ధాత్మ మీకు ఒక వాగ్దానము చేసినట్లైతే, అది నిజంగా దేవుడేయైతే, పరిశుద్ధాత్మ ఆ వాగ్దానమును నిలబెట్టుకోవలసియున్నాడు. ఆయన, ఒకవేళ ఆయన...

157 ఒక మనిషి వచ్చి మరియు ఒక ఫలానా సంగతిని చెప్తే, దేవుడు దానిని సమర్థించకపోతే, అది ముందుగానే, లేఖనానుసారమైనది కాదు. దానిని మర్చిపోండి. మరియు అది అలాగే ఉన్నది అని అతడు చెప్పినట్లైతే, మరియు దేవుడు ఇంకను దానిని సమర్థించకపోతే, అది ఇంకను తప్పేయైయున్నది.

158 ఎందుకంటే, దేవుడు తన వర్తమానమును అనువదిస్తాడు. ఆయనే తన స్వంత అనువాదకుడు. అతడు చెప్పేది నెరవేరినట్లైతే, అప్పుడు, "అతని మాటను వినండి, ఏలయనగా అది సత్యమైయున్నది," అని దేవుడు చెప్పాడు. అది కేవలం ఇంగితజ్ఞానమైయున్నది. అది జరుగుతుందని అతడు చెప్తే, మరియు అది జరుగుతే, అదే దానిని తెలియజేస్తుంది. అది ప్రతీసారి, ఖచ్చితంగా సత్యమైయుండవలసియున్నది, ఎందుకంటే దేవుడు అబద్దాలు చెప్పడు.

159 మరియు కావున పిదప ఇదిగో సుమెయోను అక్కడ కూర్చొనియున్నాడు, హింసను సహిస్తూ ఉన్నాడు. అతడు శేషింపబడినవాడైయున్నాడు. అతడు యోహాను చెప్పేదానిని విన్నాడు, మరి అతడు ఆ దినములో శేషింపబడినవాడైయున్నాడు. మరియు అతడు అక్కడ కూర్చొని, ఎరిగియుండి, ఈ గ్రంథపుచుట్టను వింటూ ఉన్నాడు. నా భావము ఏమిటంటే, యోహాను వస్తున్నాడని ఎరిగియున్నాడు, ఎందుకంటే అతడు——అతడు శేషించబడినవారిలో భాగమైయున్నాడు. అతనికి వాక్యము బయలుపరచబడినది. మరియు ఉన్నట్టుండి, ఆ బిడ్డ ఆలయములోనికి వచ్చినప్పుడు, అప్పుడు ఆ బిడ్డ అక్కడ ఉన్నాడని బయలుపరచడం పరిశుద్ధాత్మయొక్క బాధ్యతైయున్నది. కాబట్టి అతడు, ఆత్మచేత కదిలించబడినవాడై, ఆ చిన్న అధ్యయన గదిలోనుండి బయటకు

వచ్చాడు, నేరుగా ఆ గదిలోనుండి వచ్చి, ఆ స్త్రీల వరుస దగ్గరకు వచ్చాడు. నేరుగా ఆ స్త్రీల వరుస ప్రక్కగా అలాగే వస్తూ వారు ఎవరినుండైతే దూరంగా ఉంటున్నారో, అట్టి ఈ చిన్న బిడ్డ దగ్గరకు వచ్చాడు. ఆ బిడ్డను తన చేతులోకి తీసుకొని, "ప్రభువా, నీ దాసుని సమాధానముతో పోనిమ్ము, ఏలయనగా నా కన్నులు నీ రక్షణను చూసినవి," అని అన్నాడు.

160 మరియు ఆ సమయములోనే, ఆ దినములో ఎన్నుకోబడిన మరొక చిన్న వ్యక్తి, ప్రవక్తినియైన, అన్న. ఆమె, గ్రుడ్డిదైయుండి, అక్కడ, ఒక మూలన కూర్చొనియున్నది. గ్రుడ్డిదానిగానే, పెరిగినది. ఇదిగో ఆమె, ఆత్మచేత నడిపించబడి, ఆ స్త్రీలందరి మధ్యనుండి మరియు ఆలయానికి వస్తూ వెళ్తున్న జనసమూహము మధ్యనుండి, సరిగ్గా నేరుగా క్రీస్తైయున్న ఆ బిడ్డ ఉన్నటువంటి చోటుకు వచ్చినది.

161 పరిశుద్ధాత్మ ఒక గ్రుడ్డి స్త్రీని ఆయనయొద్దకు నడిపించగలిగితే, మీ దృష్టిని కలిగియుండవలసిన పెంతెకొస్తు గుంపు సంగతి ఏమిటి? నేనింక అంతకంటే ముందుకు వెళ్ళను. ఇక అక్కడినుండి, మీకు తెలుసు. గమనించండి. ఓ, మై! ఆ సంఘము మరలా ఎంతటి భయంకరమైన గందరగోళములో ఉండియుంటుందో కదా, ఆ దినములో అది ఖచ్చితంగా, ఆ విధంగా ఉండియుంటుంది! అయితే నేను చెప్పినట్లు, అది ఆ చిన్న శేషింపబడినవారిని కుదిపినది.

162 ఇప్పుడు మనము యథార్థముగా ఉందాము. ఈనాడు మనము ఆ సంఘమును ఆ స్థితిలో చూస్తున్నామంటే, మనము మరలా అటువంటి సమయమునే చేరుకోలేదా? ఇప్పుడు ఈ సమయములో సంఘములో ఫలానా సంగతులు జరుగుతూ ఉంటాయని, బైబిలులో వాగ్దానము చేయబడినవాటిని, ఒకసారి చూడండి. లోకములో ఏమి జరుగుతున్నదో మనము చూస్తున్నాము, మరియు అది దాని అంతము వద్ద ఉన్నదని చూస్తున్నాము. ఇప్పుడు మనం సంఘములో చూద్దాము.

163 ఆమె, అనగా సంఘము, లూథర్ క్రింద ప్రసవ నొప్పులను పొందుకున్నది. ఇప్పుడు, ప్రకటన ప్రకారంగా, ఏడు సంఘకాలములు ఉన్నాయని, మరియు ఆ సంఘకాలములకు ఏడుగురు వర్తమానికులు ఉన్నారని మనకు తెలుసు. ఇప్పుడు, లూథర్ రావాల్సివచ్చినప్పుడు, అది ఖచ్చితంగా సంఘమును ఒక ప్రసవనొప్పిలోనికి విసిరినది, కానీ అది ఒక లూథర్ ను తెచ్చినది. అది నిజము.

164 దాని తర్వాత, అది మరలా సమస్యలో పడినది, కాబట్టి అది ఒక వెస్లీని తెచ్చినది. అది నిజము.

మరలా అది కలిగినది, మరియు అది ఒక పెంతెకొస్తును తెచ్చినది.

165 వారి కాలములో ఆ వర్తమానికులలో ప్రతీ ఒక్కరూ, కుదిపివేశారు... తిరిగి వాక్యమునొద్దకు, వారి కాలమునకైన వర్తమానమునొద్దకు, బైబిలు ప్రకారముగానున్న వర్తమానమునొద్దకు వారిని కుదిపివేశారు. దాని మీద, ప్రకటన గ్రంథములోని మొదటి నాలుగు అధ్యాయముల మీద వివరణగా, నా పుస్తకము ఒకటి వస్తున్నది. మేము దానిని ముద్రించిన వెంటనే, దానిని చదవండి. మరియు ఒక్క సందేహపు ఛాయయైనా లేకుండా, లూథర్ వర్తమానము, నీతికరణ అనేదానిని; శుద్ధీకరణ ఏమిటనేదానిని, అది ప్రకృతిసంబంధమైన జన్మలో

తదుపరి ప్రక్రియగా ఉంది అనేదానిని అది ఋజువుచేస్తుంది. మరియు అప్పుడు పెంతెకొస్తులు వచ్చారు, ఖచ్చితంగా.

166 ఇప్పుడు, గమనించండి, ప్రతీ కాలము సంఘమును కుదుపివేసినది మరియు దానికి ప్రసవ నొప్పులను కలుగజేసినది. కానీ వారు ఏమి చేశారు? ప్రసవ నొప్పులు వచ్చిన తర్వాత, వాక్యముతో కొనసాగడానికి బదులు, మొదట ఉన్నవారు చేసినట్లే వీరు కూడా మనుష్యుల గుంపును పోగుచేసుకున్నారు. ఖచ్చితంగా అట్లే చేశారు. అపొస్తలులచేత కుదిపివేయబడిన వెంటనే, పిదప ఆమె మరలా ప్రక్కకు తొలగి వెళ్ళిపోవడాన్ని మనము కనుగొంటాము. పిదప మనము ఇట్లు కనుగొంటాము, ఇతరులు అనేకులు వచ్చారు, ఆగబు మరియు ఆ గొప్ప సంస్కరణకర్తలు అనేకులు ఆ వెనుక ప్రారంభములో వచ్చారు. ప్రతీ కాలములో వచ్చారు, ప్రీ-నైసియా కౌన్సిల్, నైసియా ఫాదర్స్, మరియు ఆ వెనుక అవన్నీ మీరు చదువుతున్నప్పుడు మీరు చూస్తారు. దానంతటినీ మీరు వాటిలో కనుగొంటారు. **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**తో ఒక వర్తమానికుడు వచ్చిన ప్రతిసారి, ప్రతీ కాలము కుదిపివేయబడినది.

167 ఇప్పుడు ఆమె, లేఖనము ప్రకారంగా, ముందెన్నడూ లేనంత, అత్యంత దరిద్రమైన దశలో ఉన్నది. మనము లవొదికయ సంఘకాలములో ఉన్నాము, "ఒక ధనవంతమైనది, అయితే గ్రుడ్డిదియై, దానిని ఎరుకయున్న ఒక సంఘకాలము."

168 లవొదికయ సంఘకాలములో తప్ప, క్రీస్తు సంఘమునకు వెలుపల ఉంచబడిన చోటు బైబిలులో ఎక్కడా లేదు. ఆమె అత్యంత దరిద్రమైన కాలములో ఉన్నది. ఆమె ముందెన్నడూ లేనంతగా కుళ్ళిపోయినది. ఇట్లు చెప్పినది, "నేను ఒక రాణి వలె కూర్చున్నాను, నాకేదియు కొదువ లేదు."

169 "మరియు నీవు దిగంబరియై, దిక్కుమాలినదానవై, గ్రుడ్డిదానవై, దరిద్రపుదానవై, మరియు దానిని ఎరుగకయున్నావు." అవును, అయ్యా. ఇట్లు చెప్పాడు, "నేను నీ కళ్ళను తెరచునట్లు, వచ్చి నా యొద్దనుండి కాటుకను కొన్నుక్కోమని, నేను నీకు చెప్తున్నాను." మరియు అది—అది ఖచ్చితంగా... దేవుడు చెప్పిన దానిపట్ల అది గనుక దాని కళ్ళను తెరువగోరినట్లైతే, దేవునియొక్క కాటుక సంఘమునకు ఖచ్చితంగా వెలుగును తెస్తుంది.

170 గమనించండి, ఇప్పుడు త్వరగా. ఇప్పుడు ఒక్క సందేహపు ఛాయయైనా లేకుండా, ఆమె ఆ స్థితిలో ఉన్నది. మనము లవొదికయ సంఘకాలములో ఉన్నాము.

171 ఇప్పుడు మలాకీ 4వ అధ్యాయములో, ఆమె వర్తమానికుడు వాగ్దానము చేయబడ్డాడు. దానిని చేస్తానని ఆయన వాగ్దానము చేశాడు. మరియు ఆ వర్తమానము వాక్యమును తిరిగి తీసుకురావడమే, ప్రజలను తిరిగి వాక్యమునొద్దకు తీసుకురావడమేయైయున్నది. జన్మ జరుగనైయున్నది. మాలాకీ 4 ప్రకారముగా, ఆమె ఒక క్రొత్త జన్మను, ప్రసవించనైయున్నది.

172 ఈనాడు సంఘ ప్రపంచములో, రెండు వ్యవస్థలు పని చేస్తున్నాయి. ఇప్పుడు చాలా జాగ్రత్తగా వినండి. ఇప్పుడు మీరు దీనికి "ఆమేన్" చెప్తారో లేదో నేను చూడగోరుతున్నాను. ఈనాడు సంఘ ప్రపంచములో రెండు వ్యవస్థలు పనిచేస్తున్నాయి. నేను దీనిని చెప్పేసి, పిదప నా భారం దించేసుకుంటాను. అవి,

దేవునియొక్క వాక్యము మరియు సంఘశాఖపరమైన వ్యవస్థ అని మనందరికీ తెలుసు. రెండు వ్యవస్థలు పనిచేస్తున్నాయి. మునుపు ఉన్నట్లుగానేయైయున్నది, యాకోబు మరియు ఏశావు; ఒకరు ఆత్మసంబంధి, మరొకరు శరీరసంబంధి. మరియు అది ఏమిటి? ఏశావు మరియు యాకోబు తల్లి గర్భములో పోరాడుతూ ఉన్నారు, చివరికి వారు జన్మించే సమయమప్పుడు కూడా పోరాడుతూనే ఉన్నారు. మరియు అలాగే సంఘశాఖపరమైనవి మరియు వాక్యము, ఒకదానికి వ్యతిరేకముగా మరొకటి, పోరాడుతూనే ఉన్నాయి. మొట్టమొదట లూథరు మొదటి సంస్కరణను తెచ్చినప్పటినుండి, అవి పోరాడుతూనే ఉన్నాయి. అది మీరు గ్రహించగలిగేంత సామాన్యముగా ఉందని నేను అనుకుంటున్నాను. చూశారా?

173 ఈ వ్యక్తులు, వారు గనుక దీనిని తీసుకొని మరియు దీనితో వెళ్ళియుంటే, వారు దానిని చాలా అర్థవంతంగా చేసియుండేవారు, చూడండి, మీరు గ్రహించగలిగే స్థితికి దానిని తెచ్చియుండేవారు. నేను కేవలం ఈ విత్తనమును నాటుగోరుతున్నాను, పిదప వారు దానిని జీవములోనికి వచ్చేటట్లు చేస్తారని ఆశపడుతున్నాను. గమనించండి. చూశారా?

174 అది ఎల్లప్పుడూ ఆ విధంగానే ఉండినది. ఆ కారణముచేతనే ఆమె ప్రసవనొప్పులు పొందుకుంటున్నది, ఎందుకంటే ఆమెలో ఒక పోరాటం ఉన్నది.

175 ఒక ఏశావు ఉన్నాడు, కేవలం ఒక లోకపు పురుషుడు, ఎంతో మతభక్తి గలవాడు. మరియు, ఓ, అతడు అంతా బాగానే ఉన్నాడు, నాకు తెలిసినంతవరకు, ఒక మంచి వ్యక్తి, శుభ్రమైనవాడు, నైతికత గలవాడైయున్నాడు, కానీ ఆ జేష్ఠత్వపు హక్కు గురించి అతనికి ఏమీ తెలియదు. అతడు ఆ విధంగా జన్మించాడు. అతడు ఆ విధంగా రూపించబడ్డాడు.

176 మరియు యాకోబు, అతడు ఏమిటన్నది నేను లెక్కచేయను, అతనికి ఆ జేష్ఠత్వపు హక్కు కావాలి. అతడు ఆత్మసంబంధియైయున్నాడు.

177 మరియు ఈనాడు, వారిద్దరు, సంఘముయొక్క గర్భములో ఉన్నారు. సార్వత్రిక సంఘ సమైక్య అని పిలువబడుతున్న, ఒక గొప్ప పెద్ద వ్యవస్థను ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరియు సంఘముయొక్క గర్భము నుండి ఇద్దరు పిల్లలు వస్తున్నారు. మీరు నా మాటను గుర్తుపెట్టుకోండి. లోకముయొక్క---

178 వాక్యవధువు సంఘమును వాక్యము కనవలసియున్నది. సంఘము తనలోనుండి, క్రీస్తు కొరకు ఒక వధువును కనవలసియున్నది. కాలములన్నిటిలో నిద్రించినవారు, వారు దేనితోనైతే బయటకు వచ్చారో అట్టి వాక్యముతో బయటకు వచ్చిన వధువుగా తయారవుతారు, ఎలాగంటే మీ పాదముల నుండి తల వద్దకు ఎదుగుతున్నట్లే ఉన్నది. ఆమె ఇంకా——ఇంకా పెద్దదిగా ఎదుగుతుంది, మరియు మీరు ఎక్కువ కలిగియుండవలసియుంటుంది, మరియు మొదలగు విషయాలు ఉంటాయి. మరియు శరీరము ఎదుగుతున్న ప్రకారమే, క్రీస్తుయొక్క శరీరము కూడా ఎదుగుతుంది. మరియు పిదప చివరికి శిరస్సు దాని వద్దకు వస్తుంది, దాని శిరస్సు వస్తుంది, ఇప్పుడు, మనము గమనించినట్లైతే తెలుస్తుంది, ఎందుకంటే

అది——అదంతా శిరస్సుతో అనుసంధానమైయున్నది. త్రిప్పడాన్ని, లాగడాన్ని చేసేది శిరస్సేయైయున్నది.

179 కానీ దానిలోనుండి ఈ వ్యవస్థలు ఎదుగవు, ఎందుకంటే అది ఒక వ్యవస్థయైయున్నది, మరియు అది ఉత్పత్తి చేయజాలదు. ఒక పల్లేరుగాయ గంపెడు గోధుమలను ఉత్పత్తి చేయలేదు. అయినను రెండు ఒకే పాలములో ఉన్నాయి, వాటికి ఒకే నీరు పెట్టబడుతుంది, మరియు వాటిని ఒకే సూర్యుని వెలుగు తాకుతుంది. ఒకటి వాక్యమైయున్నది; ఒకటి వాక్యము కాదు. మరియు ఆ రెండు పోరాడుతున్నాయి. మొదటి సంస్కరణ నుండి ఆ రెండు పోరాడుతున్నాయి, మరియు అవి ఇంకను పోరాడుతూనే ఉన్నాయి.

180 ఇప్పుడు, దాని గురించి నేను ఇంకా కొనసాగించాల్సిన అవసరము లేదు, ఉన్నదా? నేనేమి మాట్లాడుతున్నానో మీకు ఖచ్చితంగా తెలుసు. అవును, అయ్యా. మనం అక్కడే ఉన్నాము. మీరు అక్కడే ఉన్నారు, ఒక వ్యవస్థలో ఉన్నారు. మీరు ఏ వ్యవస్థలో ఉన్నారు?

181 ఇప్పుడు ఒక్కసారి ఊహించుకోండి, మీరు గనుక వెనుక ఆ ఇతర దినములలో జీవించియుంటే, దేవుని ప్రవక్తలయొక్క కుదుపు క్రింద మరియు ఇవ్వబడిన వాక్యముల క్రింద జీవించియుంటే, ఆ వెనుక మీరు ఏ పక్షమున ఉండగోరుతారు?

182 మంచిది, ఈ రోజు కూడా మీకు అదే ఎన్నిక చేసుకునే అవకాశము ఉన్నది. ఆ వెనుక ఆమె పరిపూర్ణమైన వాక్యమును ఉత్పత్తి చేయడానికి సిద్ధమవుతున్నది, మరియు వాక్యవధువు కొరకు వాక్యము వస్తున్నది. ఒక——ఒక స్త్రీ ఒక పురుషుని నుండి తీయబడి, అతనిలో భాగమైయున్నట్లే, సంఘము వాక్య-ప్రకారముగా జీవించు సంఘమైయుండవలసి యున్నది, వ్యవస్థలు, మత సిద్ధాంతములు, లేదా దానికి ఏదైనా కలుపబడినదై ఉండకుండా; బైబిలుయొక్క ప్రతీ మాటగా ఉండవలసియున్నది. అది సంకరములేని, స్వచ్ఛమైన, కన్యక వాక్యములోనే నిలిచియుండవలసియున్నది. నిజము.

183 మరియు లూథర్ వెలుగుయొక్క దినములలో, సంఘపు బేడెము మూసివేయబడినప్పుడు, లూథర్ బలవంతపెట్టాడు...ఆమె నొప్పులగుండా వెళ్ళినది, అయితే అతడు, "నీతిమంతులు విశ్వాస మూలముగా జీవింతురు. మరియు ఇది ప్రభురాత్రి భోజనము కాదు" అనేదానితో బయటకు వచ్చాడు.

184 ఇప్పుడు, మనమిట్లు కనుగొంటాము, అదేమిటంటే, జాన్ వెస్లీ దినముల క్రింద, ఆమెకు మరలా నొప్పులు వచ్చాయి, అయితే అక్కడ——అక్కడ ఒక వెస్లీ జన్మించాడు. కానీ అతడు ఏమి చేశాడు? తల్లి చేసినట్లే తిరిగి నేరుగా వెనుకకు వెళ్ళాడు.

185 పిదప పెంతెకొస్తుల దినముల క్రింద, మీ తండ్రులు మరియు తల్లులు దాని నుండి బయటకు వచ్చి మరియు దానిని ద్వేషించారు. వారు వీధులలోకి వెళ్ళారు, మీ తల్లులు ఎటువంటి మేజోళ్ళు లేకుండా, ఒక పాత డబ్బా మీద కొట్టుకుంటూ వెళ్ళారు, మరియు ఏదో పాత గిటారును వాయిస్తూ, పరిశుద్ధాత్మ బాప్తిస్మము గురించి మాట్లాడుతూ ఉండేవారు. వారు వీధులలోని ట్రామ్ పట్టాల మీద పడుకునేవారు, రాత్రంతా కారాగారములో ఉండేవారు.

మరియు మనమెంతగానో మొద్దుబారిపోయాము, మరియు తిరిగి నేరుగా ఒక సంఘసంస్థలోనికి వెళ్ళి మరియు మనల్ని మనము అదే మురికిగా తయారుచేసుకున్నాము, వారు ఎందులోనుండి బయటకు వచ్చారో, దానిలోనికే వారి పిల్లలు లాగబడ్డారు. వారు సమాధిలో సిగ్గుతో వారి ముఖాలను త్రిప్పుకుంటారు. వారు మిమ్మల్ని బట్టి సిగ్గుపడతారు. అది కఠినముగా ఉందని నాకు తెలుసు, కానీ అది సత్యమైయున్నది.

186 "నీవు ప్రజలను ప్రేమిస్తావని నేను అనుకున్నాను," అని మీరంటారు. ప్రేమ సరిచేసేది కానట్లైతే, అప్పుడు మీరు అసలు ప్రేమను ఎలా వ్యక్తపరచగలరు? ప్రేమ సరిచేసేదియైయున్నది. మరియు నేను ప్రపంచమును ప్రేమిస్తున్నాను...నేను—నేను దేవుని సంఘమును గూర్చి ఆసక్తి కలిగియున్నాను.

187 మరియు దానిని మతసిద్ధాంతముల క్రింద బంధించియుంచుతున్న ఈ వ్యవస్థలను చూడటానికి ఎంతో బాధాకరంగా ఉన్నది, మరది కుళ్ళిపోతున్నది. మరియు దేవుడు ఆయనయొక్క వాక్యము సత్యమైయున్నదని ప్రకటిస్తున్నాడు, మరి ఇంకను వారు దానికే వ్రేలాడియుంటారు. ఆమేన్. అది సత్యము. సహోదరుడా, సహోదరీ, అది సత్యమని మీకు తెలుసు. విషయం కేవలం ఇంతేయైయున్నది. దానిని సులువుగా చెప్పే విధానం అదే. అది—అది గ్రీకు భాషను, మరియు అటువంటి సంగతులను వివరించడం కాదు గానీ, అది కేవలం ఇంగిత జ్ఞానమును వివరించి మరియు చూపించడమైయున్నది. నిశ్చయముగా మీరు దానిని గ్రహించగలుగుతారు. రెండు మరియు రెండు నాలుగైయున్నది. చూశారా? ఇప్పుడు అది సరియేనని మనకు తెలుసు.

ఇప్పుడు, వాక్యము వధువును ఉత్పత్తి చేయవలసియున్నది.

188 అయితే ఆ పాత వ్యవస్థ దాని నమూనాను పాటించవలసియున్నది. తన జేష్ఠత్వపు హక్కులను అమ్ముకున్న ఏశావును అది ఉత్పత్తి చేయవలసియున్నది.

189 ఇదిగో అది వస్తున్నది. నేను దానిని అనుభూతి చెందుతున్నాను. నేను వెర్రివాడనని మీరు అనుకోకూడదని నేను ఆశపడుతున్నాను. మంచిది, ఒకవేళ నేను అదేయైనా, నన్ను అలాగే వదిలేయండి. నాకు ఈ విధంగానే మంచిగా అనిపిస్తున్నది. ఆ మరొకవిధంగా ఉన్నప్పటికంటే ఈ విధంగానే నేను బాగున్నాను. లోకానికి, నేను—నేను వెర్రివాడను కావచ్చును. నేను—నేను—నేను ఎక్కడ ఉన్నానో నాకు తెలుసు. నేను ఎక్కడ నిలబడ్డానో నాకు తెలుసు.

190 చూడండి. అది ఒక చలనములేని బిడ్డను ఉత్పత్తి చేయబోతున్నది, యాకోబును ద్వేషించే ఏశావును ఉత్పత్తి చేయడానికి, సంఘశాఖలన్నిటినీ ఏకము చేసే ఒక సార్వత్రిక వ్యవస్థను ఉత్పత్తి చేయబోతున్నది. ఆమేన్. మీరు దానిని చూడాలని, నేను ఆశపడుతున్నాను, ఒక చలనములేని, చచ్చిపోయిన సంఘశాఖ, వారందరూ కలిసి వెళ్తున్నారు.

191 ఓ, వాక్యపు విశ్వాసులారా, నా వర్తమానమునకు చెవియొగ్గండి. నేను చెప్పేది వినండి, అది నా వర్తమానము కాదు గానీ, సత్యమని ఆయన దృఢంగా ప్రకటిస్తున్న ఆయనయొక్క వర్తమానమైయున్నది. మీరు ఎక్కడో ఒక దగ్గర నుండి ఎన్నుకోవలసియున్నారు. దీని తర్వాత మీరు ఊరకే కూర్చొనియుండలేరు. మీరు మీ ఎన్నికను చేసుకోవలసియున్నారు.

192 ఈమధ్యనే ఒక రోజు, దిగువున అక్కడ వెస్ట్‌వర్డ్ హో వద్ద, ఆ ఉదయమున, అల్పాహార సమయంలో, ప్రభువు ఆ గోధుమను మీకు చూపించడానికి నాకెలా అనుమతించాడో గుర్తున్నదా? అది లూథరుగుండా, వెస్లీగుండా ఎలా పైకి వచ్చినదో, మరియు ఆ కుచ్చులు, మరియు మొదలగునవి, మరియు ఆ చిన్న మొగ్గలు ఎలా వచ్చాయో చూపించాను, ప్రతీ సంఘము మొక్కజొన్న యొక్క కాండములో చూపించబడినది. పిదప అది ఉన్నట్లుగా, సరిగ్గా గోధుమ వరకు వచ్చినది, మరియు అక్కడ ఆ చిన్న పాట్టు ఉన్నది, సరిగ్గా నిజమైన గోధుమ గింజవలెనే కనబడినది. మీరు బయటకు వెళ్ళి చూసినప్పుడు, మీకు గనుక గోధుమ ఎలాగుంటుందో తెలియకపోతే, అక్కడ గోధుమ వచ్చింది అని మీరంటారు, కానీ అది పాట్టుయ్యైయున్నది. పిదప మీరు ఆ పాట్టును తెరిస్తే, అసలు అక్కడ గోధుమ, ఉండనే ఉండదు. ఆ వెనుక ఎక్కడో, ఒక చిన్న జీవపు మొగ్గ పైకి వస్తూ ఉంటుంది. మీరు ఒక భూతద్దమును తీసుకొని దానిని చూడండి. మరియు పెంతెకొస్తు మొదట వచ్చినప్పుడు, అది ఎంత దగ్గరగా ఉందంటే, మత్తయి 24:24 లో యేసు ఇట్లు చెప్పాడు, "అది సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సైతం మోసపరుచుతుంది." అది ఏమి చేయడానికి ఉన్నది? విత్తనముకు ఒక సహకారమైయున్నది. అది సరియేనా? ఇప్పుడు, ఆ కుచ్చు---

193 ఇక్కడ చూడండి. ఆ మొలక చూడటానికి లోపలికి వెళ్ళిన ఆ విత్తనము లాగా ఉండదు, ఆ కుచ్చు కూడా ఆ విధంగా ఉండదు, అయితే దానికి కొంచెం దగ్గర పోలికలో ఉంటుంది. మరి ఆ పాట్టు చూడటానికి చాలా ఎక్కువగా దానిలాగానే ఉంటుంది, కానీ ఇంకను అది ఆ గోధుమ కాదు. అది ఆ గోధుమను మోసుకొనిపోయే సాధనమైయున్నది.

194 ఆ వర్తమానములు ఏ విధంగా ప్రసవ నొప్పితో వచ్చాయో మీరు చూడటంలేదా? అయితే తదుపరి వర్తమానము నొద్దకు వెళ్ళడానికి, జీవము దానిని విడిచి నేరుగా అక్కడనుండి వెళ్ళిపోయినది. జీవము లూథరు నుండి నేరుగా, వెస్లీయొక్క వర్తమానములోనికి వెళ్ళినది. నేరుగా వెస్లీయొక్క వర్తమానములో నుండి, పెంతెకొస్తు వర్తమానములోనికి వెళ్ళినది. ఇప్పుడు మరలా, ఆ పాట్టును విడిచిపెట్టడానికి సమయమైనది. విషయమేమిటి? ప్రకృతి, ప్రతీ రూపములోనూ, అది సత్యమని ప్రకటిస్తున్నది.

195 ఇప్పుడు నేను వెర్రివాడనని మీరు ఎందుకు అనుకుంటున్నారో మీరు చూస్తారు. నేను చెప్పినట్లుగా, నేను వెర్రివాడినే కావచ్చును. కానీ నాలో ఏదో ఉన్నది. నేను దానిని ఆపలేను. నేను ఎన్నడూ దానిని అక్కడ పెట్టలేదు. అది నా స్వంత ఎన్నిక ద్వారా ఎన్నడూ రాలేదు. అది దేవుడైయున్నాడు. మరియు అది సత్యమని ఋజువు చేయడానికి, దానిని సత్యముగా చేయడానికి, ఆయన దానిని ధృవీకరిస్తాడు. లూథర్ కు, మరియు వెస్లీకి, పెంతెకొస్తువారికి, లేదా బ్యాప్టిస్టులకు, లేదా ఇంకెవరికైనా వ్యతిరేకముగా నేను దేనినో కలిగియున్నానని కాదు. ఎవరికి వ్యతిరేకముగా ఏమీ లేదు. వ్యక్తులకు కాదు గానీ, నేను వ్యతిరేకముగా ఉన్నది వ్యవస్థలకైయున్నది; ఎందుకంటే వాక్యము దానికి వ్యతిరేకమైయున్నది. ఈ రోజు, ఇక్కడ కూర్చొనియున్న ఈ యాజకులను మరియు మతపెద్దలను చూడండి. వారు గనుక వ్యవస్థ చెప్పేది వినినట్లైతే వారు ఇక్కడ ఉండేవారు కారు, అయితే వారు దాని నుండి బయటకు అడుగుపెట్టి మరియు దీనిని అంగీకరించడానికి,

దేవుని వాక్యమును బట్టి ధైర్యమును కలిగియున్నారు. హల్లెలూయా అంటే "మన దేవుడిని స్తుతించండి" అని అర్థం. అది మీకేమి నొప్పి కలిగించదు. "అలాగు జరుగనిమ్ము" అని దాని అర్థము. నేను దానిని నమ్ముతున్నాను. అది సత్యమని నేను నమ్ముతున్నాను మరియు ఎరిగియున్నాను. అది సత్యమని ధృవీకరించబడినది. ఏదో ఒక రోజు మీరు కనుగొంటారు, అప్పటికి బహుశా చాలా ఆలస్యమైపోవచ్చును. ఇప్పుడు గమనించండి. గమనించండి.

196 కాలముయొక్క ముగింపున, "ఆయన భార్య తననుతాను సిద్ధపరచుకున్నది," అని బైబిలు చెప్పినది. ఆయనయొక్క భార్యగా అవ్వడానికి, ఆమె తననుతాను ఏ విధంగా సిద్ధపరచుకున్నది? మరియు ఆమె ఏమి చేసినది? ఆమె ఎటువంటి వస్త్రమును ధరించుకున్నది? ఆయన స్వంత వాక్యమునే. ఆమె ఆయనయొక్క నీతిని ధరించుకున్నది. విషయం అదే. అది నిజము. చూశారా?

197 దర్శనము! గమనించండి, ఇప్పుడు ముగిస్తున్నాను. ముగించడానికిముందు నేను ఈ ఒక్క విషయాన్ని చెప్పగోరుతున్నాను. దీనిని చెప్పడానికి నన్ను నడిపించినది అదియే. ఇప్పుడు, ఇది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది. ఒక వ్యక్తి గనుక, వెలుపలనుండి, తన స్వంత ఆలోచనల్లో నుండి దానిని చెప్పినట్లైతే, అతడు ఒక వేషధారి అవుతాడు మరియు దాని నిమిత్తము అతడు పాతాళమునకు వెళ్ళవలసియున్నాడు. అది నిజము. అతడు గనుక ఒక గుంపు ప్రజలను, ఇటువంటి చక్కని ప్రజలను పోగుచేసి, మరియు వారిని మోసము చేయడానికి ప్రయత్నిస్తే, ఇంకెంటి, అతడు మానవ శరీరములో ఉన్న దయ్యమవుతాడు. దేవుడు అతడిని ఎన్నడూ గౌరవించడు. దేవుడు ఒక దయ్యమును లేదా అబద్ధమును గౌరవిస్తాడని మీరు అనుకుంటున్నారా? అలా ఎన్నడూ చేయడు. చూశారా? అది వారి తలల మీదుగా వెళ్ళిపోతుంది, మరియు వారు దానిని గ్రహించరు. ఎన్నుకోబడినవారిని ఆయన బయటకు లాగుతాడు.

198 కాలములగుండా ఉన్న ఆ ప్రవక్తలందరినీ చూడండి, ఆయన ఎన్నుకోబడినవారిని ఎలా పట్టుకున్నాడో చూడండి.

199 ముందుకు వస్తుండగా, చివరికి సంఘ సంస్కరణలో కూడా, చూడండి. ఎలాగంటే, ఆ రోమన్ క్యాథలిక్ సంఘము జోన్ ఆఫ్ ఆర్క్ ను, ఒక మంత్రగత్తె అని, ఒక కట్టెకు కట్టేసి తగలబెట్టినది. అది నిజము. తర్వాత ఎప్పటికో ఆమె మంత్రగత్తె కాదని వారు కనుగొన్నారు. ఆమె ఒక పరిశుద్ధురాలైయున్నది. అవును, వారు ఆ యాజకుల శరీరములను త్రవ్వి, వాటిని నదిలో పారవేసి ప్రాయశ్చిత్తమును చేశారు. అయితే, మీకు తెలుసు కదా, కానీ దేవుని లెక్కల్లో ఆ విషయం పరిష్కరించబడదు. లేదు. పరిశుద్ధ ప్యాట్రిక్ కూడా వారిలో ఒకడని, వారు చెప్పుకున్నారు, మీరు చూడండి, మరి నేను ఎంతగనం వారికి చెందియున్నానో అతడు కూడా అంతే చెందియున్నాడు. కాబట్టి, మనము ఇట్లు గమనిస్తాము, అతని పిల్లలను చూడండి. ఆ పైన, అతని స్థలమును చూడండి, ఎంతమంది చంపబడ్డారో చూడండి. హతసాక్షుల చరిత్రను చూడండి మరియు అక్కడ ఎంతమంది చంపబడ్డారో చూడండి. అది అలా కాదేమో, మీరు చూడండి.

200 అయితే ప్రజలు చెప్పుకున్నంత మాత్రాన, అది ఆ విధంగా అయిపోదు. దేవుడు దేనిని సత్యమని చెప్పి మరియు ఋజువు చేస్తాడో, అదే ముఖ్యమైయున్నది. "సమస్తమును పరీక్షించండి. మేలైనదానిని చేపట్టండి."

201 ఇప్పుడు మనము ఇట్లు కనుగొంటాము, ఇప్పుడు, కొన్ని నెలల క్రితం ఇక్కడ, ఒక ఉదయమున, నేను ఇంటినుండి బయటకు వెళ్తున్నాను, మరియు ఒక దర్శనము వచ్చింది.

202 మరియు ఇన్ని సంవత్సరాలుగా ఎరిగియున్నవారిలో, ఇక్కడున్న ఎవరైనా గానీ, ప్రభువు నన్ను, **"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు"** అని చెప్పనిచ్చినవాటిలో ఎప్పుడైనా అవి జరుగకుండా తప్పిపోయాయేమో చెప్పమని నేను సవాలు చేస్తున్నాను. అది సత్యమని ఎంతమందికి తెలుసు? మీ చెయ్యి పైకెత్తండి. నిజము. ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడగలరా? అది సత్యము.

203 వర్తమానికుడి పట్ల ఎటువంటి శ్రద్ధ వహించకండి. ఆ వర్తమానమును చూడండి. అదే ముఖ్యమైనది. చూశారా? విషయం అది కాదు. ఆ చిన్న---[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]--బట్టతల గల వ్యక్తిని, మీకు తెలుసు కదా, అతణ్ణి గమనించకండి, ఎందుకంటే, అది కేవలం ఒక—అది కేవలం ఒక మానవ మాత్రుడైయున్నాడు, అందరమూ, మరి మనమందరమూ ఒకటే. కానీ ఏమి జరుగుతున్నదో గమనించండి. దానిని నిరూపించేది అదేయైయున్నది. నేను తీసుకొనిపోబడ్డాను---

204 ఇప్పుడు, ప్రజలు అన్ని రకాల విషయాలు చెప్తారని నాకు తెలుసు, మరియు వాటిలో చాలా విషయాలు సత్యము కాదని మనకు తెలుసు. ఇతరులు చెప్పేవాటికి, ఏ వ్యక్తి చెప్పేవాటికైనా నేను జవాబు చెప్పలేను. నేను చెప్పేదానికి మాత్రమే నేను జవాబునివ్వవలసియున్నాను. అది సత్యమా, కాదా అన్నది మాత్రమే నేను చెప్పగలను. మరియు నేను—నేను—నేనే దానికి బాధ్యత వహించవలసియున్నాను, ఇతరులు చెప్పేదానికి కాదు. నేను ఎవ్వరికీ తీర్పు తీర్చలేను. తీర్పు తీర్చడానికి కాదు గానీ, వర్తమానమును ప్రకటించడానికి నేను పంపబడ్డాను. గమనించండి.

205 నేను సంఘముయొక్క ఒక—ఒక ముందస్తు దృశ్యమును చూస్తున్నాను. మరియు నాకు కనబడని ఒకరిచేత నేను తీసుకొనిపోబడ్డాను, మరియు ఒక స్టాండు వంటిదాని మీద, కూర్చోబెట్టబడ్డాను. మరియు అత్యంత మాధుర్యమైన సంగీతమును నేను విన్నాను. మరియు స్త్రీల గుంపు, రావడాన్ని, నేను చూశాను, చూడటానికి, దాదాపు, ఓ, ఇరువై, పద్దెనిమిది, ఇరువై సంవత్సరాలంత వయస్సు కలిగియున్నట్లుగా ఉన్నారు. మరియు వారందరూ పొడవైన తలవెంట్రుకలను కలిగియున్నారు, మరియు విభిన్నమైన వస్త్రములలో, వివిధ రకమైన, వస్త్రములలో ఉన్నారు. మరియు వారు ఎంతో పరిపూర్ణముగా, ఆ సంగీతముతో, తాళములో కవాతు చేస్తున్నారు. మరియు వారు నా ఎడమ ప్రక్కనుండి వెళ్ళి, *ఈ* వైపుగా వెళ్ళిపోయారు. మరియు నేను వారిని గమనించాను. మరియు నాతో మాట్లాడుతున్నది ఎవరో చూడటానికి నేను వెదికాను, మరియు నాకు ఎవ్వరూ కనబడలేదు.

206 పిదప ఒక రాక్-అండ్-రోల్ బృందము రావడం నాకు వినిపించింది. మరియు నేను నా కుడి ప్రక్కకు చూడగా, *ఈ* వైపునుండి, అక్కడికి వస్తున్న, లోకసంబంధమైన సంఘములు వస్తున్నాయి. మరియు కొందరు--- ప్రతియొక్కరు వారు ఎక్కడినుండి వచ్చారు అని తెలిపే, తమ జెండాను పట్టుకొని వెళ్తున్నారు. నా జీవితములో నేను ఎన్నడైనా చూసినట్టి అత్యంత నీచముగా-

కనబడేవారైయున్నారు! మరియు అమెరికా సంఘము వచ్చినప్పుడు, అది నేను ఎన్నడూ చూడనట్టి అత్యంత దయనీయమైనదైయున్నది. పరలోకపు తండ్రియే నా తీర్పరి. మద్యం దుకాణములో నృత్యం చేసే యువతులు వలె, పైన ఇక్కడ, తమ వీపంతా కనబడేటట్లు బూడిదరంగు పొట్టి దుస్తులను ధరించియున్నారు; బూడిద-రంగు కాగితపు ముక్కలాంటిది పట్టుకొని; హూలా డాన్సును చేస్తున్నారు; రంగులు పూసుకున్నారు; పొట్టిగా, కత్తిరించబడిన జుట్టు కలిగియుండి; సిగరెట్లు త్రాగుతూ; మరియు రాక్-అండ్-రోల్ సంగీతానికి అనుగుణంగా, మెలికలు తిరుగుతూ నడుస్తున్నారు.

మరియు నేను ఇట్లన్నాను, "అమెరికాయొక్క సంఘము అదేనా?"

మరియు ఆ స్వరము ఇట్లు చెప్పినది, "అవును, అది అదే."

207 మరియు వారు ప్రక్కనుండి వెళ్ళినప్పుడు, వారు దానిని *ఈ* విధంగా పట్టుకోవాల్సివచ్చింది, మరియు వారు ప్రక్కనుండి వెళ్ళినప్పుడు ఆ కాగితమును వెనుకకు పెట్టుకున్నారు.

208 నేను—నేను ఏడ్వడం మొదలుపెట్టాను. నేను—నేను అసలు ఇట్లనుకున్నాను, "నా ప్రయాసంతటితో, మరియు నేను చేసినదానంతటితో వచ్చింది ఇదా." మరియు దైవసేవకులమైన మనము కలిసి చేసినదానంతటికి... మరియు, సహోదరులారా, ఈ దర్శనముల గురించి మీరు ఎంతగా నమ్ముతారో నాకు—నాకు తెలియదు; కానీ నాకైతే అవి, సత్యమైయున్నవి. అది సత్యమని ఎల్లప్పుడు ఋజువుచేయబడినది. నేను దానిని చూసినప్పుడు, మరియు ఏం జరుగబోతుందో ఎరిగియుండగా, నా గుండె నాలో బ్రద్దలైనట్లైనది. "నేను ఏమి చేశాను? నేను దానిని ఎలా తప్పిపోయాను? ప్రభువా, నేను సరిగ్గా ఆ వాక్యముతోనే నిలిచియున్నాను. మరియు నా వలన ఇది ఎలా జరిగింది?"

209 నేను ఇట్లనుకున్నాను, "నీవు ఎందుకని చాలా కాలం క్రితమే, నాకు ఆ దర్శమును ఇచ్చి, మరియు నన్ను అక్కడ చూపించలేదు? మరియు 'సరి, వారు తీర్పు తీర్చబడవలసియున్నారా?' అని నేను అన్నాను. అందుకాయన ఇట్లు చెప్పాడు, 'పౌలుయొక్క గుంపు కూడా తీర్పు తీర్చబడతారు.' నేను ఇట్లన్నాను, 'అతడు బోధించిన అదే వాక్యమును నేను బోధించాను.'" క్రిస్టియన్ బిజినెస్ మెన్ వారు ఆ వ్యాసమును ప్రచురించారు. మరియు నేను ఇట్లన్నాను, "ఎందుకని? అది ఎందుకని ఈ విధంగా ఉంటుంది?"

210 ఆ వేశ్యల గుంపు, మొత్తం ఆ విధంగా వస్త్రధారణ చేసుకొని ప్రక్కనుండి వెళ్ళడాన్ని నేను చూశాను, మరియు "కుమారి U.S.A సంఘము" అని పిలువబడుతున్నారు. నేను అసలు స్పృహ కోల్పోయాను.

211 పిదప, ప్రత్యక్షంగా, నేను మరలా ఆ అతి మధురమైన సంగీతము మ్రోగడాన్ని విన్నాను, మరియు ఇదిగో అదే చిన్న వధువు మరలా వచ్చినది. ఆయన ఇట్లన్నాడు, "ఎలాగైనా, బయటకు వచ్చేది ఇదేయైయున్నది." మరియు ఆమె ప్రక్కనుండి నడుచుకుంటూ వెళ్ళినప్పుడు, ఆమె సరిగ్గా ఆ ముందు వచ్చిన దానివలే ఉన్నది, దేవుని వాక్యముయొక్క సంగీతపు తాళములో నడుస్తూ, ముందుకు కవాతు చేస్తూ వెళ్తున్నది. మరియు నేను దానిని చూసినప్పుడు, నేను రెండు చేతులు పైకెత్తి, ఆ విధంగా ఏడుస్తూ, అక్కడ నిలబడియున్నాను. నేను స్పృహలోకి వచ్చినప్పుడు, నేను

బయట అక్కడ మా వరండాలో నిలబడి, నేరుగా ఆ పాలము మీదుగా చూస్తూ ఉన్నాను.

212 ఏమిటి? ఆమె అదే వధువైయుండవలసియున్నది, అదే రకమైనదైయుండవలసి యున్నది, ఆమె ముందు ఏ రకమైన పదార్థముతో చేయబడినదో అదే రకమైన పదార్థముతో నిర్మించబడవలసియున్నది. ఇప్పుడు మలాకీ 4 ను చదివి మరియు "పిల్లల హృదయములను తిరిగి తండ్రుల తట్టునకు త్రిప్పే," ఒక వర్తమానమును మనము అంత్యదినములలో కలిగియుండవలసియున్నామో లేదో చూడండి, వాక్యము వెంబడి వాక్యముగా, ఒక అసలైన పెంతెకొస్తు వర్తమానము తట్టునకు త్రిప్పవలసియున్నది. సహోదరులారా, మనము ఇక్కడున్నాము.

213 ఇప్పుడు, ఈ సంఘము ఒక సూచనను పొందుకోవలసియున్నది, మరి దాని చివరి సూచననైయున్నది. ఇక్కడ లేఖనములో—లో, మనము ఇట్లు కనుగొంటాము, ఇప్పుడు చూడండి, ఈ లవొదికయ కాలములో ఉంటున్న ఈ గొప్ప ప్రసవ నొప్పులను చూడండి. అది నొప్పులు తీస్తున్నది. వారి సంఘము మరలా జన్మిస్తున్నది. లేదు...

214 మరొక సంఘసంస్థ ఎన్నడూ ఉండదు. ఒక వర్తమానము బయలువెళ్ళిన ప్రతిసారి ఏమి జరుగుతుందో ఎవరికైనా తెలుసు...ఈ చరిత్రకారులను అడగండి. ఒక వర్తమానము బయలువెళ్ళిన తర్వాత, దాని నుండి ఒక సంఘసంస్థ ఉద్భవించినది; ఓ, అలెగ్జాండర్ క్యాంప్ బెల్, మిగతా ప్రతీది, మార్టిన్ లూథర్, మరియు ప్రతిదానిలోనూ అంతే. వారు దాని నుండి ఒక సంఘసంస్థను తయారుచేశారు. మరియు సాధారణంగా ఒక వర్తమానము, ఒక ఉజ్జీవము దాదాపు మూడు సంవత్సరాలు మాత్రమే కొనసాగుతుంది. ఇదేమో పదిహేను సంవత్సరాలుగా కొనసాగుతున్నది, మరియు దానినుండి ఎటువంటి సంఘసంస్థ ఉద్భవించలేదు. ఎందుకని? పాట్టు చివరిదైయున్నది. మనము ముగింపున ఉన్నాము.

215 ప్రసవ నొప్పులను చూస్తున్నారా? విషయం ఏమిటో చూస్తున్నారా? శేషించబడిన కొద్దిమంది మాత్రమే బయటకు తీసుకురాబడతారు. శేషించబడిన కొద్దిమంది మాత్రమే బయటకు తీసుకురాబడతారు. మరియు దానిని బట్టే నేను కేకవేస్తూ, మరియు ప్రయాసపడుతూ, మరియు ఒత్తిడి చేస్తూ ఉన్నాను, మరియు దేవుని దయను పొందుకోడానికి, భూమి మీద ప్రతి మనుష్యునియొక్క మెప్పును ప్రక్కన పెట్టి, మరియు ఆయనయొక్క వాక్యములో కొనసాగుతూ ఉన్నాను.

216 ఆమె నొప్పులు పడుతున్నది. విషయం అదేయైయున్నది. ఆమె ప్రసవించబోతున్నది. ఆమె తన ఎంపికను చేసుకోవలసియున్నది. గోడమీద చేవ్రాత ఉన్నది. భూమి నశించిపోడానికి సిద్ధంగా ఉన్నదని మనము చూస్తున్నాము. అది నిజము. మరియు మనము సంఘమును చూస్తున్నాము, ఆమె ఎంతగానో కుళ్ళిపోయినది, ఆమె ముగింపునకు సిద్ధంగా ఉన్నది. ప్రసవ నొప్పులు దానంతటి మీదకు వచ్చాయి, అనగా లోకము మీదకు మరియు సంఘము మీదకు ఆ రెండిటి మీదకు వచ్చాయి.

217 మరియు ఒక క్రొత్త ప్రపంచము జన్మించనైయున్నది, మరియు వెయ్యేండ్ల

పాలన కొరకు, దానిలోనికి వెళ్ళడానికి, ఒక క్రొత్త సంఘము జన్మించనైయున్నది. మనకు అది తెలుసు.

218 చూడండి. దేవుడు ఆమెకు ఇస్తాడు---మరియు దీనిని జాగ్రత్తగా వినండి, పిదప నేను ముగిస్తాను. ఆమెయొక్క చివరి సూచన; ఆమెయొక్క చివరి వర్తమానము, ఆమెయొక్క చివరి సూచన. ఆమెయొక్క చివరి సూచన, ఏమిటంటే, ఆమె ప్రారంభములో ఉన్న స్థితులలోనికి రావలసియున్నది; లోకము, సంఘము ఆ స్థితికి రావలసియున్నవి.

219 ప్రారంభములో అది ఎలాగున్నదో చూడండి, మలాకీ నుండి యేసు వరకు, ఆ సంవత్సరములన్నిటిలో, ఏమీ లేకుండా ఉన్నది. ఇప్పుడు ఆ సంవత్సరములన్నిటి గుండా, దానిని చూడండి. ఆ వెనుక అంతటా, దానిని చూడండి, వారు దానికి ఎంతగా కుళ్ళుపట్టించారో చూడండి. భూమిని చూడండి, నోవాహు దినములలో లాగా, మరియు మొదలగువాటిలో లాగా, ప్రతి సమయములో అది ఎలాగున్నదో చూడండి. అది మరలా అదే రకమైన స్థితిలో ఉండవలసియున్నది, మరియు మనము దానిని చూస్తున్నాము. "నోవాహు దినములలో జరిగినట్లు." ఈ సంగతులన్నీ నమూనా ప్రకారంగా జరగడాన్ని మనము చూస్తున్నాము.

220 పిదప, మనము ఒక్క చివరి సూచనను పొందుకుంటాము. లూకా, 17వ అధ్యాయము, 28వ వచనములో, యేసు ఇట్లు చెప్పాడు, "సొదొమ దినములలో జరిగినట్లుగా, మనుష్యకుమారుని రాకడలో జరుగును." ఏలయనగా, సొదొమలో జరిగినట్లుగా, చూడండి. ఇప్పుడు, యేసు కూడా ఇదే బైబిలును, మనము చదివే ఇదే ఆదికాండమును చదివాడు. ఇప్పుడు, జాగ్రత్తగా వినండి, దీనిని తప్పిపోవద్దు. మనము చదివే ఇదే బైబిలును, యేసు చదివాడు. మరియు ఆయన తన సంఘముతో ఇట్లు చెప్పాడు, "వెనుకకు తిరిగి మరియు సొదొమ దినములు మరలా తిరిగి వచ్చినప్పుడు చూడండి," వక్రీకరించబడిన ప్రజలు, పురుషులు తమ సహజత్వాన్ని కోల్పోవడం.

221 పురుషసంయోగులను చూడండి, ఈనాడు ప్రపంచమంతటా అది ఎంతగా పెరుగుతుందో చూడండి, ఇటీవల ఒక వార్తాపత్రికలో కూడా దాని గురించి ప్రచురించారు. మీరు నా కార్యాలయానికి వచ్చి తల్లులు తమ కుమారుల గురించి రాసిన ఉత్తరాలను చదవవలసియున్నది. పురుష సంయోగము పెరిగిపోతుంది, ఎంతగా అంటే, గత సంవత్సరంలో, ఒక్క కాలిఫోర్నియా రాష్ట్రంలోనే అది—— అది ఇరవై లేదా ముప్పై శాతం పెరిగిందని నేను అనుకుంటున్నాను. ఒక పెద్ద గుంపు---చివరకు ప్రభుత్వ ఉద్యోగులు కూడా అనేకమంది స్వలింగ సంపర్కులని నిరూపించబడింది. ప్రభుత్వ ఉద్యోగులైన మీకు ఈ విషయం తెలుసు. మీ పత్రికను, నేను దానిని చదివాను, మరియు పలురకాలైన సంగతులు జరిగాయి. మీరు గనుక---

222 [ఒక సహోదరి వేరొక భాషలో మాట్లాడుతున్నది, మరియు పిదప ఆమె అనువాదమును ఇస్తున్నది. మరలా అదే సహోదరి వేరొక భాషలో మాట్లాడుతున్నది, మరియు పిదప మరలా ఆమె అనువాదమును ఇస్తున్నది. టేపులో ఖాళీ ఉన్నది——సంపా.]

223 ఇప్పుడు, నేను ఇక్కడ, లేఖనముయొక్క సరియైన అర్థాన్ని పొందుకున్నట్లైతే,

మరి దేవుడు జరుగుతుందని చెప్పినది ఖచ్చితంగా అదేయైయున్నది: “భాషతో మాటలాడువాడు అనువాదము చెప్పుట కొరకు కూడా ప్రార్థన చేయవలెను.”

224 అది సత్యమైయున్నది. నేను మీకు సత్యమునే చెప్పాను, పిదప దేవుడు ఇక్కడ ఉండి, దానిని నిర్ధారిస్తున్నాడు. అది సత్యమైయున్నది. అది నిజము.

225 ఇప్పుడు చూడండి. యేసు చెప్పిన ఆ చివరి వర్తమానము ఏమిటి? “సొదొమ దినములలో జరిగినట్లుగా,” ఇప్పుడు గమనించండి, సరిగ్గా అన్యజనుల ప్రపంచము, అగ్నిచేత దహించబడటానికి ముందైయున్నది. ఇప్పుడు అర్థం చేసుకోడానికి ప్రయత్నించండి. ఏమి జరిగినది? అక్కడ ఒక గుంపు ప్రజలు ఉన్నారు, నులివెచ్చని సంఘసభ్యులు, సొదొమలో లోతు మరియు అతని గుంపైయున్నారు. ఇదివరకే దానినుండి బయటకు వచ్చిన మరొక వ్యక్తి అక్కడ ఉన్నాడు. ఆరంభం నుండే, అతడు అసలు దానిలో లేడు. అతడు అబ్రాహామైయున్నాడు, రాబోవు కుమారుడి గురించి ఒక వాగ్దానమును కలిగియున్నవాడైయున్నాడు. మీకు అర్థమైందా? “ఆమేన్”, చెప్పండి, [సంఘము, “ఆమేన్” అని చెప్తుంది—సంపా.] మంచిది.

226 మరియు, ఇప్పుడు, సరిగ్గా నాశనమనే తుది ఘట్టానికిముందు, మరి దేవుడు అబ్రాహాముకు అనేక రూపములలో ప్రత్యక్షమయ్యాడు, కానీ ఈసారి ఆయన మానవునిగా ప్రత్యక్షమయ్యాడు. ఆయన ఒక మనిషిగా ఉన్నాడు. మరియు అతడు దేవుని యొద్దకు వచ్చాడు.

ఇప్పుడు, “అది ఒక మానవుడు కాదు,” అని మీరంటారు.

227 అది—అది—అది ఆ మనుష్యునిలోనున్న దేవుడు. అబ్రాహాము ఆయనను “ఎలోహిం,” అని పిలిచాడు. అది ఒక మానవుడు.

228 మరియు, చూడండి, ఆయన తన వీపును గుడారము వైపు త్రిప్పుకొని, కూర్చునియున్నాడు, మరియు ఆయన ఇట్లన్నాడు, “నీ భార్యయైన శారా ఎక్కడ?”

ఇట్లు చెప్పాడు, “ఆమె, నీ వెనుకనున్న గుడారములో ఉన్నది.”

229 ఇట్లన్నాడు, “నేను నీకు చేసిన వాగ్దానం ప్రకారంగా, జీవకాలమున నేను నిన్ను దర్శించబోవుచున్నాను.” మరియు శారా నవ్వినది. అప్పుడాయన ఇట్లన్నాడు, “శారా ఎందుకు నవ్వినది?” చూశారా?

230 ఇప్పుడు, ఆ దినమున జరుగుతున్నది అదేయైయున్నది. కేవలం అబ్రాహాము చూసిన ఆ చివరి సూచనను చూపించడానికైయున్నది, ఆ ఎన్నుకోబడిన గుంపు, సొదొమనుండి బయటకు లాగబడినది. ఇప్పుడు, మీరేమి చేసినా గానీ, ఈ ఉపమానాన్ని తప్పిపోకండి. బయటకు లాగబడిన ఆ గుంపు, అది అసలు ప్రారంభము నుండే, సొదొమలో లేదు.

231 అయితే ఇద్దరు దూతలు సొదొమలోనికి వెళ్ళారు. మరియు వారు అక్కడికి వెళ్ళినప్పుడు, మనము లోతును కనుగొంటాము. మరియు ఆయన అతణ్ణి పడిపోయిన స్థితిలో కనుగొన్నాడు, అక్కడంతా పురుషసంయోగులు ఉన్నారు మరియు వంకరతనములు ఉన్నాయి. ఆ కథ మీకు తెలుసు.

అయితే అబ్రాహాముతో ఒకరు నిలిచియున్నారు, ఆయన ఎలోహీం అయ్యున్నాడు.

232 ఆ దిగువున వారు వాక్యమును బోధించారు. వాక్యమును బోధించుటవలన వారికి గ్రుడ్డితనము కలిగినది, మరియు వారు ద్వారమును కనుగొనలేకపోయారు. ఈనాడు అది ఆ విధంగానే ఉన్నది.

233 అయితే బయటకు లాగబడిన గుంపుతో ఉన్న ఆయన, తాను ఎవరన్నది చూపించడానికి, అబ్రాహాము యెదుట ఒక అద్భుతమును చేశాడు, మరియు ఆయన అబ్రాహాముతో ఉన్నాడు.

234 ఈ బిడ్డ విషయంలో, "శారా ఎందుకని నవ్వినది?" అని ఆయన అడిగాడు. శారా బయటకు వచ్చి మరియు ఆమె నవ్వలేదని చెప్పినది. మరియు ఆయన ఇట్లన్నాడు, "కానీ నీవు నవ్వితివి." మరియు ఆమె గనుక అబ్రాహాములో భాగమైయ్యుండకపోతే సరిగ్గా అక్కడే ఆయన ఆమెను చంపియుండేవాడు.

235 అలాగే మనము కూడా క్రీస్తులో భాగము కానట్లైతే దేవుడు మనల్ని చంపేసేవాడు. వాక్యమును గూర్చి సందేహములను మరియు వంకర భావములను కలిగియున్న మనల్ని, క్రీస్తుయొక్క కనికరమే కాపాడుచున్నది.

236 అయితే, గమనించండి, ఏమి జరిగినదో గమనించండి. ఇప్పుడు యేసు తిరిగి, ఇట్లు చెప్తున్నాడు, "లోతు దినములలో జరిగినట్లుగా, అంత్యకాలమున మనుష్యకుమారుడు తననుతాను బయలుపరచుకొనుటను ఆరంభించినప్పుడు జరుగును." [టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.] చూశారా? "మనుష్యకుమారుడు," బైబిలు గ్రంథములో, ఎల్లప్పుడూ, ఒక ప్రవక్తయైయున్నాడు. చూశారా? ఆయన మూడు కుమారుల నామములలో వస్తాడు, మనుష్యకుమారుడు, దేవుని కుమారుడు, దావీదు కుమారుడు. చూశారా? మరియు ఆయన తన నామమును "మనుష్యకుమారునిగా," ప్రకటించుకున్నాడు, ఎందుకంటే ఆయన చేసిన పని అదేయైయున్నది, ఒక ప్రవక్తయొక్క, దీర్ఘదర్శి యొక్క పనియైయున్నది. ఆయన ఇట్లు చెప్పాడు, "నోవహు దినములలో జరిగినట్లే, మనుష్యకుమారుడు తనను తాను బయలుపరచుకొనుటను ఆరంభించినప్పుడు జరుగును, అది అంత్యకాల సమయమైయుంటుంది."

237 ఇప్పుడు మనం ఒక్క నిమిషం, ఆలోచించుదాము. ప్రపంచమంతటికీ పంపబడిన ఒక వర్తమానికుడిని లోకము ఇంతకుముందెన్నడూ కలిగియుండలేదు. మనము ఫిన్నీ, సాంకీ, మూడీ, ఫిన్నీ, నాక్స్, కాల్విన్, మొదలగువారిని కలిగియున్నాము, ఈ ప్రసవ నొప్పులలో, సంఘమునకు ఇట్టి వర్తమానికులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. అయితే h-a-m అనే అక్షరాలను తన పేరు చివరన కలిగియుండి, ఒక అంతర్జాతీయ వర్తమానముతో బయలువెళ్ళిన ఒక వ్యక్తిని, ఈ దినము వరకు కూడా మనము ఎన్నడూ కలిగిలేము. A-b-r-a-h-a-m, అది ఆరు అక్షరాలు---A-b-r-a-h-a-m ఏడు అక్షరాలైయున్నది.

238 ఈనాడు మనము G-r-a-h-a-m, అను పేరు గల ఒకరిని కలిగియున్నాము, ఆరు అక్షరాలు, మరియు ఆరు అనేది లోకపు సంఖ్యయైయున్నది, సృష్టించిన దినమైయున్నది. లోకములోనికి వెళ్ళి, ఆ కాస్మోస్ లో ప్రకటిస్తూ, దిగువున లోకములో, ఆ దిగువున, "పశ్చాత్తాప్పపడండి, పశ్చాత్తాప్పపడండి! దాని నుండి బయటకు రండి, లేదా నశించిపోతారు," అని ప్రజలను బయటకు పిలుస్తున్న

ఒక వ్యక్తిని ఈ కాలము వరకు, లోకము ఎన్నడైనా కలిగియున్నదా? G-r-a-h-a-m, అతడేమి చేస్తున్నాడో చూడండి, వాక్యమును ప్రకటిస్తున్నాడు, "బయటకు రండి," అని పిలుస్తూ, వెలుపలనున్న వారికి గ్రుడ్డితనము కలుగజేస్తున్నాడు, అతడు దేవునియొద్ద నుండి పంపబడిన ఒక వర్తమానికుడైయున్నాడు. సరిగ్గా మనుష్యకుమారుడు తననుతాను బయలుపరచుకున్నప్పుడు, అది జరుగుతుందని యేసు చెప్పాడు. ఇప్పుడు, అది, అది ఎక్కడున్నది? బయట అక్కడ సంఘ వ్యవస్థలలో, లోకములో అయ్యున్నది. మరియు దానినిబట్టి, వారు ఆ వ్యక్తిని ద్వేషించడం మొదలుపెట్టారు.

239 అయితే, గుర్తుంచుకోండి, మరొక గుంపు కూడా, ఉన్నది, అది ఒక ఆత్మసంబంధమైన గుంపైయున్నది, యాకోబు గుంపు, అది——అది ఏశావు గుంపు కాదు. కుమారుడి కొరకు ఎదురుచూస్తున్న ఒక యాకోబు గుంపు ఉన్నది, వారు ఆ బబులోనులో లేరు, మరియు వారు ఒక వర్తమానికుడిని స్వీకరించారు. అర్థమైనదా? [సంఘము "ఆమేన్," అని చెప్తున్నది.——సంపా.] అబ్రాహాము, A-b-r-a-h-a-m, వారు ఒక వర్తమానికుడిని స్వీకరించారు. మరియు ఆ వర్తమానికుడు, అది అంత్య కాలమని చూపించడానికి, ఆయన చేసినటువంటి ఆ గొప్ప, ప్రత్యేకమైన కార్యము ఏమిటి? ఆయన శారా మనస్సులో ఉన్న ఆలోచనలను వివేచించాడు.

240 మరియు శరీరధారియైన, దేవుని కుమారుడైన యేసు, అంత్యకాలమున దేవుని ఆత్మ తిరిగి దిగువున ఆ చిన్న ఎన్నుకోబడిన గుంపులోనికి వస్తాడని, మరియు తనుతాను అదే విధానములో బయలుపరచుకుంటాడని చూపించాడు. ప్రసవ నొప్పులు! ఓ, సహోదరుడా, దయచేసి గ్రహించడానికి ప్రయత్నించు. గట్టిగా ప్రయత్నించండి. కేవలం ఒక్క నిమిషం మీ హృదయాలను తెరువండి. క్రీస్తు వైపు చూడండి. అదే దేవుడు ఇప్పుడు ఇక్కడ ఉన్నాడు. ఆయనే ఉన్నాడు. ఆయనే ఈ సంగతులను వాగ్దానము చేశాడు. మరియు ఆయన వాటిని వాగ్దానం చేసినట్లైతే, ఆయన వాటిని చేయడానికి ఖచ్చితంగా సమర్థుడైయున్నాడు.

241 ఒక క్షణం మన తలలు వంచుకుందాం. భక్తిపూర్వకముగా ఉండి, మీరు ఆలోచించాలని నేను కోరుతున్నాను.

242 తండ్రీ, అది ఇప్పుడు నీ చేతులలో ఉన్నది. నేను చేయగలిగినదంతా నేను చేశాను. ప్రజలు గ్రహించడానికి నీవు సహాయము చేస్తావని నేను ప్రార్థిస్తున్నాను. విత్తనం నాటబడినది. ప్రభువా, దాని మీద నీటిని, ఆత్మను కుమ్మరించుము, మరియు నీ మహిమార్థమై దానికి నీరు పెట్టుము. నేను ఏదైనా పొరపాటు చేసినట్లైతే, ప్రభువా, నేను ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదు. దేవా, వారు చూసి మరియు గ్రహించునట్లు, నీవు దానిని వారి హృదయములకు సరిగ్గా అనువదించాలని, నేను ప్రార్థిస్తున్నాను. ప్రభువా, దానిని అనుగ్రహించుము. యేసు నామములో, నేను ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

243 ప్రభువు మిమ్మల్ని దీవించును గాక. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఈ వాక్యమును బోధించిన ఈ దేవుడు, ఈ వాక్యమునకు బాధ్యుడైయున్న ఈ దేవుడు...నేను కేవలం దానిని చెప్పేందుకు బాధ్యుడనైయున్నాను. అయితే దానిని పులిగొల్పవలసినది ఆయనే. అదే దేవుడు ఇక్కడ ఉన్నాడు.

244 ఇప్పుడు, అక్కడున్న ఎంత మందికి ఒక అవసరత ఉన్నది? మీ చేతిని పైకెత్తండి. అంత్య దినములలో ఆయన ఈ కార్యములను చేస్తానని వాగ్దానము చేశాడా? ఇప్పుడు మీరు నావైపు చూడండి. ఇప్పుడు అది పేతురు మరియు యోహాను, "మా వైపు చూడు" అని చెప్పినట్లుగా ఉన్నది. ఎలాగంటే...చూశారా? ఆయన అతనితో చెప్పాడు. ఇప్పుడు మీరు ఇటువైపు చూడండి. ఇప్పుడు, దయచేసి అటు ఇటు కదలవద్దు. ఇది చాలా...నాలో నా హృదయపూర్వకంగా, నేను—నేను ప్రయత్నిస్తున్నాను. చాలా గౌరవప్రదంగా ఉండండి. చూశారా? మీరు కదిలినప్పుడు, మరి మీలో ప్రతి ఒక్కరు, ఒక ఆత్మయైయున్నారు. అవును, మీరు ఒక ప్రత్యేక వ్యక్తిగా ఉన్నారు. మరియు నేను ప్రజల విశ్వాసమును పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నాను.

245 ఒక చిన్న స్త్రీ ఆ ప్రక్కగా వచ్చి మరియు ఆయన వస్త్రమును తాకినది, మరియు బయటకు వెళ్ళి కూర్చొన్నది. ఆమె సమస్య ఏమిటో యేసు ఆమెతో చెప్పాడు, మరియు ఆమె స్వస్థపరచబడినది.

246 మరియు ఇప్పుడు ఆయన దానిని మరలా చేస్తానని ఆయన వాగ్దానము చేశాడు, ఆయన సొదొమ వద్ద చేసినట్లే మనుష్యకుమారుడు తననుతాను ప్రత్యక్షపరచుకుంటాడు. లోకము ఆ స్థితిలోనే ఉన్నది. సంఘము ఆ స్థితిలోనే ఉన్నది. ఇప్పుడు దేవుడు తన మాటను నిలబెట్టుకున్నాడా? ఆయన నిలబెట్టుకున్నాడో, లేదో చూడండి. ఓ, మనము సూచనలను, గంతులు వేయుటను, భాషలలో మాట్లాడుటను, ప్రవచించుటను, మొదలగువాటిని కలిగియున్నాము. కానీ, ఆగండి, ఇంకొక సూచన ఉన్నది. ఓ, మనము ఎన్నో శరీరసంబంధమైన అనుకరణలను కలిగియున్నాము. అవి కేవలం నిజమైనదానిని ప్రకాశించేటట్లు చేస్తాయి. ఏ నకిలీ డాలరుయైనా నిజమైనదానిని ప్రకాశించేటట్లు చేస్తుంది.

247 ఇప్పుడు మీరు ప్రార్థించండి. మీరు నమ్మండి. కేవలం, మీరు దానిని చేయాలని నేను—నేను మీకు సవాలు చేస్తున్నాను. నేను మీకు చెప్పినదానిని మీరు చూసి, మరియు నమ్మండి. ఇది సత్యమని ఎంతమంది నమ్ముతున్నారు? మీరు ఎవరన్నది, ఎక్కడున్నారన్నది అనవసరం. నేను కేవలం...

248 నాకు తెలిసినంతవరకు, ఇక్కడున్న ప్రతి ఒక్కరూ, పూర్తిగా అపరిచితులైయున్నారు, నాకు తెలిసినంతవరకు, సరిగ్గా అక్కడ కూర్చొనియున్న బిల్ డాచ్ మరియు అతని భార్య తప్ప అందరూ అపరిచితులే. జర్మనీ నుండి వచ్చిన ఈ చిన్న బోధకుడు కూడా నాకు తెలుసని నేను అనుకుంటున్నాను, అక్కడ కూర్చొనియున్నాడు. మరియు సరిగ్గా అక్కడ కూర్చొనియున్న, సహోదరుడు, ఇద్దరు లేదా ముగ్గురు ప్రజలు తెలిసినవారు ఉన్నారు.

249 వెనుక జనసమూహములో కూర్చున్న ఎవరైనా, చూడండి, ఆ వెనుక కూర్చున్నవారు. నేను మీకు చెప్పినది సత్యమని మీరు నమ్మాలని నేను సవాలు చేస్తున్నాను.

250 ముప్పై-మూడు సంవత్సరాల క్రితము, అక్కడ ఆ నది వద్ద ప్రభువుయొక్క దూత దిగివచ్చి, మరియు ఈ విషయమును చెప్పిన సంగతేమిటి? నాకెలా తెలుసు?

251 మరియు నా స్వంత బ్యాప్టిస్టు బోధకుడు నన్ను సంఘము నుండి త్రోసివేశాడు, ఇట్లన్నాడు, "బిల్లీ, నీకు—నీకు ఒక పీడకల వచ్చింది."

252 నేను ఇట్లన్నాను, "డాక్టర్. డేవిస్, ఒక పీడకల కాదు, ఇంకేదో కాదు. అది నీవు చూపించే వైఖరియైయున్నది, నీవు నా సహవాసపు కార్డును కూడా తీసుకో."

253 దానిని నమ్మేవారు ఎక్కడో ఒక దగ్గర, ఎవరో ఒకరు ఉంటారని, నాకు తెలుసు. దానిని స్వీకరించడానికి ఎవరైనా ఉంటేనే తప్ప దేవుడు ఒక వర్తమానమును పంపడు.

254 ఓ, నిశ్చయంగా, నేను రోగుల కొరకు ప్రార్థిస్తూ వెళ్ళినంతకాలం, అది బాగానే ఉన్నది. కానీ నేను మీకు వాక్యమునొక్క సత్యమును చెప్పడం మొదలుపెట్టినప్పుడు మాత్రం, అది భిన్నంగా ఉన్నది. మీరు ఎరిగియుండవలసియున్నారు. ప్రతీ వర్తమానము ఆ విధంగానే ఉండినది.

255 యేసు సంఘములోకి వెళ్ళి ప్రజలను స్వస్థపరచి, మరియు అటువంటిదంతా చేసినప్పుడు ఆయన అద్భుతమైనవాడిగా ఉన్నాడు. కానీ ఒక రోజు ఆయన కూర్చొని, మరియు, "నేను నా తండ్రి ఒక్కటైయున్నాము," అని అన్నాడు, ఓ, అది, అది వ్యత్యాసమును కలుగజేసినది. "మీరు మనుష్యకుమారుని శరీరమును తిని, మరియు అతని రక్తమును త్రాగితే తప్ప, మీరు మీలో జీవమును కలిగిలేరు." ఆయన దానిని వివరించలేదు. ఆయన తన పక్షమున ఎవరు నిలబడతారో చూడాలనుకున్నాడు. అవును.

256 వైద్యులతో మరియు అటువంటివారితో ఉన్న ఒక—ఒక గుంపు, ఏమన్నారని మీరు అనుకుంటున్నారు, ఇట్లన్నారు, "ఈ వ్యక్తి ఒక...ఇంకేంటీ, అతడు ఒక నరమాంసభక్షకుడు. అతని శరీరమును తిని మరియు అతని రక్తము త్రాగాలా?" ఆయన దానిని ఎన్నడూ వివరించలేదు. ఆయన దానిని ఎన్నడూ వివరించలేదు.

257 కానీ, అయినను, ఆ వాక్యము, ఆ అపొస్తలులను పట్టుకొనియున్నది. వారు పట్టించుకోలేదు. వారికి అది అర్థం కాలేదు. ఎలాగైనా, వారు దానిని నమ్మినారు. చూశారా? వారు ఎరిగియున్నారు, ఎందుకంటే వారు దేవుని కార్యములను చూశారు, మరియు అది అదేనని వారు ఎరిగియున్నారు. "అవియే నన్ను గూర్చి సాక్ష్యమిస్తున్నాయి," అని ఆయన అన్నాడు.

258 ఇక్కడ ఒక పురుషుడు, స్త్రీ సరిగ్గా ఇక్కడ కూర్చొనియున్నారు, ఆమె తన చేతిని పైకెత్తినది. ఇప్పుడు, మీరు అలా పిలవాలనుకుంటే, మీరు నన్ను ఒక మూఢుడు అని పిలవవచ్చు; కానీ ఇశ్రాయేలు పిల్లలను, అరణ్యముగుండా నడిపించిన అదే అగ్నిస్తంభము, ఇప్పుడు సరిగ్గా ఆ స్త్రీకి పైగా ఉన్నది.

259 ఇప్పుడు, గుర్తుంచుకోండి, యేసు ఇట్లన్నాడు, "కొంతకాలమైన తర్వాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు, అయినను మీరు నన్ను చూస్తారు. నేను దేవుని యొద్దనుండి వచ్చాను. నేను దేవుని యొద్దకు వెళ్తున్నాను," దానిని ఆయనయొక్క మరణము, సమాధి తర్వాత చెప్పాడు. ఆయన ఆ యూదులతో చెప్పాడు. ఆయన ఇట్లన్నాడు, "నేను..."

260 అరణ్యములో ఉన్న బండ ఆయనేయైయున్నాడు. ఆయనే ఆ అగ్నిస్తంభమైయున్నాడు, "**నేను ఉన్నవాడను**." "**ఉన్నవాడను**" అనేది ఎవరు? ఆ

మండుచున్న పొదలో ఉన్న ఆ అగ్నిస్తంభమే. అది సరియేనా? మరియు ఆయన శరీరధారియై మన మధ్య నివసించాడు. ఇట్లున్నాడు, "నేను దేవుని యొద్దనుండి వచ్చాను, మరియు పరిశుద్ధాత్మ రూపములో తిరిగి వచ్చుటకు, దేవుని యొద్దకు తిరిగి వెళ్తున్నాను."

261 మరియు ఇదిగో ఆయన, ఈనాడు మనతో ఇక్కడ ఉన్నాడు, దానికి సంబంధించిన శాస్త్రీయమైన ఫోటోలు తీయబడినవి. ఏ శాస్త్రీయమైన ఫోటో కంటెను, మరి దేనికంటెను ఎక్కువగా నిరూపించడానికి, ఆయన ఇక్కడ ఉన్నాడు. దానిని ఋజువుచేయడానికి, ఆయన ఇక్కడ ఉన్నాడు, ఏలయనగా అది ఆయనేయైయున్నాడు. "మనుష్యకుమారుడనైన నేను ఈ దినమందు ప్రత్యక్షపరచబడెదను." ఇప్పుడు, ఆయన అక్కడ ఉన్నాడు. నేను నేరుగా దానివైపు చూస్తున్నాను.

262 "నీవు దానిని చూస్తున్నావా?" అని మీరంటారు. యోహాను కూడా, దానిని చూశాడు, కానీ ఆ మిగతావారు చూడలేదు.

263 చూడండి, ఇప్పుడు దానిని ఋజువుచేయడానికైయున్నది. ఆ స్త్రీ నాకు అపరిచితురాలైయున్నది. నేను ఆమెను—ఆమెను, నా జీవితంలో ఎన్నడూ చూడలేదు. అయితే ఆమె కాళ్ళలో ఒకదానికి ఏదో సమస్య ఉన్నది ఆమె దాని గురించి ప్రార్థిస్తున్నది. అది...అమ్మా, అది సరియేనా. దానికి మీరు శస్త్రచికిత్స చేపించారు. నీ ప్రక్కన కూర్చున్నది నీ భర్తయైయున్నాడు. మీరు ఇక్కడివారు కాదు. మీరు కాలిఫోర్నియా నుండి వచ్చారు. నీ పేరు రోలాండ్. అయ్యా, నీ కడుపు సమస్య కూడా, ముగిసిపోయినది. నీవు కడుపు సమస్యను కలిగియున్నావు. అవును కదా? సరి, అదంతా పోయినది. నీ కాలు స్వస్థపరచబడినది.

"మనుష్యకుమారుని దినమందు..."

264 ఇక్కడ, సరిగ్గా ఈ వెనుక, ఒక వ్యక్తి కూర్చొనియున్నాడు. అతడు ఒక నల్లజాతీయుడు, అతని కళ్ళలో ఏదో సమస్య ఉన్నది. అతడు ఒక...అవును. అతడు, అతడు చేసే పని ఏమిటంటే, అతడు కారుకు సంబంధించినది ఏదో చేస్తాడు, కారులను పాలిష్ చేస్తాడు, కారులకు వ్యాక్స్ చేసే వ్యక్తియైయున్నాడు. అవును. నీ కళ్ళు పాడవుతున్నాయి. నీవు ఇప్పుడే నమ్మినావు, కదా? చాలా వింతైన కార్యమేదో నీకు జరిగినది. నీ మొదటి పేరు ఫ్రెడ్. అది సరియే. నీ ఇంటి పేరు కాన్. అది సరియే. ఇప్పుడు నీవు నమ్ముతున్నావా? అలాగైతే ఇకమీదట నీ కన్నులు నిన్ను ఇబ్బంది పెట్టబోవడంలేదు. నేను ఆ వ్యక్తిని నా జీవితంలో ఎన్నడూ చూడలేదు.

265 సరిగ్గా ఆ వెనుక అక్కడ ఉన్న వ్యక్తి, అతడు కూడా, ఇక్కడివాడు కాదు. కాలిఫోర్నియా నుండి వచ్చాడు. మిస్టర్. ఓవెన్స్ మీ వీపు భాగం బాగుగా లేదు కదా. అది నీవే. ప్రభువైన యేసు నిన్ను బాగుచేశాడు. నేను ఆ వ్యక్తిని, నా జీవితంలో ఎన్నడూ చూడలేదు, అతని గురించి నాకేమియు తెలియదు. ఆ వెలుగు వెళ్తున్నా కొద్దీ నేను కేవలం దానిని వెంబడిస్తున్నాను.

266 "నమ్మిక నీవలనైతే, నమ్మువారికి సమస్తము సాధ్యమే."

267 ఇక్కడ కూర్చొనియున్న చిన్న వ్యక్తి, వరిబీజమును కలిగియున్నావు, కళ్ళజోడు పెట్టుకొని బూడిద రంగు సూటు ధరించియున్నావు. ఫ్రెడ్, నీవు దానిని నమ్మినట్లైతే

దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడు. నీవు దానిని అంగీకరిస్తావా? మంచిది. నేను అతణ్ణి, నా జీవితంలో ఎన్నడూ చూడలేదు.

268 శ్రీమతి. హోల్డెన్, అతడిని దాటి అక్కడ కూర్చొనియున్నావు, కంటి సమస్యతో బాధపడుతున్నావు. నాకు ఆ స్త్రీ తెలియదు, నా జీవితములో ఆమెను ఎన్నడూ చూడలేదు, కానీ అది సత్యము. చూశారా? "నమ్ముట నీవలనైతే."

269 సహోదరీ, నీవు దేనికొరకు ఏడుస్తున్నావు? మానసిక క్రుంగుబాటును, శ్వాసనాళ జబ్బును, గుండె సమస్యను కలిగియున్నావు. దేవుడు నిన్ను బాగుచేస్తాడని నీవు నమ్ముతున్నావా? అక్కడ ఆ కుర్చీ చివరన కూర్చొనియున్నావు. నీ హృదయమంతటితో, నీవు నమ్మినట్లైతే, యేసుక్రీస్తు నిన్ను బాగుచేస్తాడు. ఆ ఉద్రిక్తత అంతా నీ నుండి వెళ్ళిపోతుంది, నీవు తిరిగి నీ సరియైన స్థితిలో ఉన్నట్లు నీకు అనిపిస్తుంది. దయ్యము నీకు అబద్ధము చెప్తున్నాడు. నీవు దానిని అంగీకరిస్తావా? ఇప్పుడు నీ చెయ్యి పైకెత్తి, "అలాగైతే, నేను దానిని స్వీకరిస్తాను," అని చెప్పు. మంచిది. అదంతా ముగిసిపోయినది.

270 ఏమిటి? ఈ సంఘము ఒక ప్రసవ నొప్పిగుండా వెళ్తున్నది. ఇప్పుడు ఆయన సన్నిధిలో మీరు మీ ఎన్నికను చేసుకోరా? నేను మీకు ఖచ్చితంగా వాక్యమునే చూపించాను, ఆయన ఏమి చేస్తానని ఆయన చెప్పాడో చూపించాను.

271 ఈ భవనంలో జాగ్రత్తగా వెతికి, ఎవరైతే తాకబడ్డారో, లేదా ఎవరితోనైతే మాట్లాడటం జరిగిందో, లేదా అది ఇంకేమైనా గానీ, అటువంటివారిని అడగండి, మరియు నేను వారిని ఎన్నడైనా చూశానా అని, వారు నాకు తెలుసేమోనని, లేదా వారి గురించి నాకు అసలు ఏమైనా తెలుసా అని అడగండి. ఒక మానవుడు దానిని చేయగలడని మీరు అనుకుంటున్నారా? అది జరగడమనేది పూర్తిగా అసాధ్యము.

272 సరి, అది ఏమిటి? మనుష్యకుమారుడు. "దేవుని వాక్యము రెండంచులు-గల ఖడ్గము కంటెను వాడిగలదై, ఆత్మను, హృదయముయొక్క రహస్యములను వివేచించుచున్నది." సరిగ్గా అది ఇక్కడ భూమి మీద, దేవుని కుమారునిలో, శరీరధారియైనప్పుడు, ఏ విధంగా ఉన్నదో, అదే విధంగా ఆయన ఒక వధువును ఆ వ్యవస్థనుండి బయటకు పిలువడానికి వచ్చియుండగా దేవుని కుమారుడి ద్వారా అది ఇప్పుడు ఇక్కడ ప్రత్యక్షపరచబడుచున్నది. "దాని నుండి బయటకు రండి. వేరైయుండండి, అని దేవుడు సెలవిచ్చుచున్నాడు. వారి అపవిత్రమైనవాటిని ముట్టకండి, మరియు దేవుడు మిమ్మల్ని స్వీకరిస్తాడు."

273 మీ జీవితమంతటినీ దేవునికి సమర్పించుకోడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? మీరు సిద్ధంగా ఉన్నట్లైతే, లేచి నిలబడి, ఇట్లు చెప్పండి, "నేను, దేవుని కృప ద్వారా, నాలోని సమస్తముతో, సరిగ్గా ఇప్పుడే దానిని అంగీకరిస్తాను."

274 హల్లెలూయా! దేవునికి స్తుతి కలుగును గాక! మీరు ఆయనను నమ్ముతున్నారా? [సంఘము, "ఆమేన్" అని చెప్తున్నది.—సంపా.] అలాగైతే మీ చేతులను పైకెత్తి నాతో కలిసి ప్రార్థించండి.

275 మీ తప్పును ఒప్పుకోండి. ప్రసవ నొప్పులు! మరణించడం కష్టమే, అయితే సరిగ్గా ఇప్పుడే మరణించండి. చచ్చిపోండి, మీ స్వంత అవిశ్వాసము నుండి బయటకు రండి. దాని నుండి బయటకు రండి. సరిగ్గా యేసు భూమి మీదకు

వచ్చినప్పుడు ఉన్నట్లే, ఇది శరీరధారియైన దేవుని వాక్యమైయున్నది. ఇది యేసుక్రీస్తు ఋజువుచేయబడి, మరలా మీ మధ్య ఉండుటయైయున్నది.

276 అది జరిగిన తర్వాత, వెంటనే అబ్రాహాము ఒక కుమారుడిని, వాగ్దాన కుమారుడిని పొందుకున్నాడు.

277 మరియు యేసు మరలా వస్తున్నాడు. అది ఆయనయొక్క ఆత్మయైయున్నది. ఆయన భూమికి ఎంతో సమీపంగా ఉన్నాడు, రాకడకు ఎంత సమీపంగా ఉన్నాడంటే, మీరు ఆయనను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటే, ఆయన మిమ్మల్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాడు.

ఇప్పుడు మీ చేతులను పైకెత్తి నాతో కలిసి ప్రార్థించండి.

278 ప్రభువైన దేవా, యాజకులందరు బలిపీఠములకు వ్రేలాడుదురు గాక. ప్రజలు అంగలార్చెదరు గాక. ఈ రోజు అగ్నిస్తంభము మరియు మేఘస్తంభము ప్రజల మధ్యకు కదిలివెళ్ళి మరియు ప్రభువా, వారిని, సజీవుడును సర్వశక్తిమంతుడునైయున్న దేవుని సన్నిధిని గుర్తించునట్లు మేల్కొల్పును గాక. ప్రభువా, దానిని అనుగ్రహించుము. వారిని స్వీకరించుము. నేను వారిలో ప్రతీ ఒక్కరి కొరకు ఈ ప్రార్థనను, ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాను.

279 పరిశుద్ధాత్మను కలిగిలేని ప్రతీ ఒక్కరినీ, పరిశుద్ధాత్మతో నింపుము. ప్రభువా, ఈ సభయొక్క, ఈ కూడికయొక్క ఉజ్జీవము, సరిగ్గా ఇప్పుడే పరిశుద్ధాత్మయొక్క, ఒక గొప్ప శక్తివంతమైన కుమ్మరింపులోనికి బ్రద్దలవ్వును గాక. రోగులు స్వస్థపరచబడెదరు గాక, గ్రుడ్డివారు చూసెదరు గాక, కుంటివారు నడిచెదరు గాక. ఈ మధ్యాహ్నము జరిగినట్లుగా, సజీవ దేవునియొక్క కార్యరూపణ ప్రజల సమక్షమునకు తీసుకురాబడును గాక, మరియు ప్రజలు దానిని స్వీకరించెదరు గాక. యేసుక్రీస్తు నామములో, నేను దానిని అడుగుతున్నాను.

280 ఇప్పుడు మీ చేతులను పైకెత్తి ఆయనకు స్తుతులు చెల్లించండి, మరియు మీరు అడిగినవాటిని పొందుకోండి.

65-0124 ప్రసవ నొప్పులు
రమడా ఇన్
ఫీనిక్స్, ఆరిజోనా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org